- *Kinnear, Angus. Against the Tide. Eastbourne: Kingsway Publications (2005).*
- *Laurent, Bob. Watchman Nee: Man of Suffering. Uhrichsville: Barbour Publishing (1998).*
- *Lee, Witness. Watchman Nee: A Seer of the Divine Revelation in the Present Age. Anaheim: Living Stream Ministry (1991).*
- *Lyall, Leslie. Three of China's Mighty Men. London: Overseas Missionary Fellowship (1973).*
- *Nee, Watchman. Watchman Nee's Testimony. Hong Kong: Hong Kong Church Book Room (1974).*
- *Roberts, Dana. Understanding Watchman Nee. Plainfield, NJ: Logos International (1980).*
- *Roberts, Dana. Secrets of Watchman Nee. Orlando, FL: Bridge-Logos, 2005.*
- *Sze, Newman. The Martyrdom of Watchman Nee. Culver City: Testimony Publications (1997). Wu, Dongsheng John. Understanding Watchman Nee: Spirituality, Knowledge, and Formation. Eugene: Wipf & Stock Publishers (2012).*

తెలుగు విభాగము

ఈ సంపుటిలో...

1.	ప్రకాశకుల అభివాదం		124
2.	ఫ్రెడరిక్ విలియం నాసా అలెగ్జాండర్ (1832-1911)	డా. టి.ఎస్. సుధీర్	125
3.	భారత దేశంలో కెనేడియన్ బాప్టిస్ట్ మిషన్ చరిత్ర నిర్మాణకుడు	పాస్టర్ ప్రియనాధ్ రూఫస్	126
4.	ప్రపంచమునే మార్చిన మహానీయుడు	శ్రీమతి భవానీ ప్రభాకర్	134
5.	పరిశుద్ధ గ్రంథంలో స్త్రీల ప్రాధాన్యత	డా. ఇందిరాదేవి కాకర్లమూడి	136
6.	అండమాన్ - నికోబార్ దీవులలో క్రైస్తవ్యపు తొలి అడుగులు	డా. ఫ్రాన్సిస్ జేవియర్ నీలం.	150
7.	దానియేలు, మిత్రులు - ఒక సమీక్ష	డా. ఇందిరాదేవి కాకర్లమూడి	154
8.	సి.బి. మిషనరీ వైతాళికలు - వారి సేవాఫలితములు	కె.ఎ. రత్నయ్య	162
9.	తెలుగు వాఙ్మయ సాహిత్య క్రైస్తవ కవి సార్వభౌమ రెవ. పురుషోత్తమ చౌధరి	కె.ఎ. రత్నయ్య	168

ప్రకాశకుల అభివాదం

"నా పేరు పెట్టబడిన నా జనులు తమ్ముతాము తగ్గించుకొని ప్రార్థన చేసి నన్ను వెదకి తమ చెడుమార్గములను విడిచినయెడల, ఆకాశమునుండి నేను వారి ప్రార్థనను విని, వారి పాపమును క్షమించి, వారి దేశమును స్వస్థపరచుదును." 2 దినవృ : 7:14.

న్యూ జెర్సీ, మరియు అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో నివసిస్తున్న తెలుగు క్రైస్తవ పాఠక లోకమా, మన విమోచకుడు, రక్షకుడునై త్వరలో రాబోతున్న యేసుక్రీస్తు నామంలో టీసీయెఫ్ – న్యూ జెర్సీ తరపున మీకు మా శుభాలూ, అభినందనలూ, ఆశీస్సులూ తెలియ జేస్తున్నాము. సంవత్సరాలు గడచి పోతుండగా, దేవుని రాక సమీపిస్తూండగా చెరగని తరగని యేసుక్రీస్తు ప్రేమలో సుఖంగానూ, సంతోషంగానూ, సంతృప్తికరంగానూ జీవించగలుగుతూన్నాం గనుక ఇట్టి అపారమైన ప్రేమను మన యెడల కనుపరుస్తూన్న దేవునికి నిత్య కృతజ్ఞతతో బ్రతకడం మన విధి యని పరిశుద్ధాత్మ ప్రేరణతో గుర్తు చేయబడుతూన్నాం.

ముప్పైయ్యారు సంవత్సరాల మన ఐకమత్యంతో కూడిన కూడికలు మనందరికీ దీవెనకరంగానూ, దేవదేవునికి మహిమ కరంగానూ జరుగుతున్నాయని గుర్తించి ఈ కూడికలు జరుపుకోడానికి సహృదయతతో సహకరిస్తూన్న మిమ్మును టీసీయెఫ్ – న్యూ జెర్సీ పక్షంగానూ, సంయుక్త రాష్ట్రాలలోని తెలుగు క్రైస్తవులందరి పక్షంగానూ అభినందిస్తూన్నాము. దైవసన్నిధి మీకూ, మీ కుటుంబాలకూ సర్వదా చేరువగా వుండి నిత్య నూతన దీవెనలతో మిమ్మును సందర్శించాలని ప్రార్థిస్తూన్నాము.

గత సంవత్సరం జీటీసీయెంతో కలిసి మనం జరుపుకొన్న ఆత్మీయ సహవాస వేడుకలు (డబ్లూటీసీయెస్ – 2014) మరోమారు జ్ఞాపకం చేసుకొని అట్టి భాగ్యాన్ని మనకిచ్చిన దేవునికి వందనాలు చెల్లిస్తూన్నాము.

ఈ సంవత్సరం 2 దినవృత్తాంతములు 7:14 మన కాన్ఫరెన్స్ థీంగా ఏర్పాటు చేసుకొన్నాం. ఇది మరోమారు మనల్ని హెచ్చరిస్తూంది. ఇశ్రాయేలీయులు ఐశ్వర్య ఘనతలు పెరిగే కొలది దేవునికి దూరస్తులై విగ్రహారాధనకు చోటునిచ్చారు. అమెరికా దేశంలోని ఆశీర్వాదాలు అనుభవించడానికి ప్రభువు మనల్ని ప్రేమతో ఎన్నుకొన్నాడు. మిక్కిలి కృతజ్ఞతతో ఆయన సన్నిధిని మనం కాంక్షించాలి. అందుకే యీ వాక్యం మనం జ్ఞాపకం చేసుకొంటున్నాం.

ఈ సందర్భంగా మనం ప్రచురించుకొన్న సావనీర్కు తమ రచనలూ, వ్యాసాలు పంపిన వారికి కృతజ్ఞతలు తెలియజేసుకొంటున్నాము. మనవి చేసినపుడు సహృదయతతో స్పందించిన వారికీ వందనాలు. సావనీర్ కవర్ డిజైన్ మరియు తెలుగు డీటీపీ చేసి సకాలానికి అందించిన బ్రదర్ సేమ్యుల్ క్రిస్టఫర్ (హైదరాబాద్), ఈ సావనీర్ మొత్తం బాధ్యతను వహించిన బ్రదర్ జోనాథాన్ (యు.ఎస్.ఏ.) గార్లకు మా కృతజ్ఞతలు తెలియజేసుకొంటున్నాం. ఈ వ్యాసాలు మనకు దీవెన కరంగా ఉంటాయనీ, ఆత్మీయ జీవితంలో బలపరుస్తాయనీ ఆశిద్దాం.

ప్రభువు మీకు తోడైయుండి మిమ్మును దీవించును గాక!

ప్రేమశీస్సులతో

ప్రభువు సేవకులు

డా. దేవిడ్ చిగురుపాటి

రెవ.డా. జోసఫ్ పాతూరి

5 స్ట్రాబెరీ హిల్ రోడ్, బ్రాంచ్బర్గ్, ఎన్.జే., 08876

ఫ్రెడరిక్ విలియం నాసా అలెగ్జాండర్ (1832-1911)

- Dr. T.S . Sudhir

ఫ్రెడరిక్ విలియం నాసా అలెగ్జాండర్ గారు 1832 లో ఇర్లాండ్ దేశంలో జన్మించారు. డబ్లిన్ నగరంలో 1855 బి.ఏ., పూర్తిచేసి తరువాత 1869 లో ఎం.ఏ., పూర్తిచేశారు. ఆయన 1855లో ఆక్స్ ఫర్డ్ బిషప్ గారి ద్వారా డీకన్ గా అభిషేకించబడ్డారు. 1857 లో ఆర్చిబిషప్ ఆఫ్ కాంటర్బరీ ద్వారా ప్రీస్టు (గురువుగా) అభిషేకించబడ్డారు. ఆ పిదప ట్రినిటీ చర్చి క్యురేట్ గా నియమించబడ్డారు. 1856 వ సం.లో క్లిఫ్టన్ నగరంలో 1 సంవత్సరము తెలుగు నేర్చుకున్నారు.

25 సంవత్సరముల యవన ప్రాయములో ఓడ యెక్కి జూన్ 10 వ తారీఖున 1857 న దక్షిణ ఇండియాలోని మద్రాసు పట్టణమునకు బయలు దేరారు, సెప్టెంబర్ 13, 1857 కు మద్రాసు చేరి అక్కడనుండి మచిలిపట్టణము, ఏలూరు పట్టణములో పని చేయుటకు పంపబడ్డారు.

ఏలూరు పట్టణములో తెలుగు మిషనులో 1857 లో నియమించబడి నలభై సంవత్సరములు గొప్ప సేవచేసారు. ఆయన ప్రధానంగా షెడ్యూలు కులముల మధ్య ఎక్కువగా గోదావరి జిల్లాలలో సేవచేసారు. అప్పటికి షెడ్యూలు కులముల వారిని అంటరానివారిగా హిందూ సమాజము దూరముగా వుంచారు.

ఆయన 1857 లో ఏలూరు వచ్చినప్పుడు పశ్చిమ గోదావరి జిల్లా మొత్తానికి 6 గురు మాత్రమే క్రైస్తవులుండేవారు. క్రైస్తవ బడులుగాని, ఆరాధన స్థలములుగాని లేవు. కానీ 1911లో ఆయన మరణించేనాటికి - 6850 మంది క్రైస్తవులైయ్యారు, 4 పర్మనెంట్ చర్చి బిల్డింగులు, 80 సూల్స్ నిర్మించబడినవి. అప్పటికి బిషప్ పోస్టులు లేనందువల్లగాని లేకపోతే ఆయనే బిషప్ అయి వుండేవారు. ఆయన చర్చి కమిటీలో ప్రధానపాత్ర పోషిస్తూ, తెలుగులో ఆరాధన క్రమ పుస్తకమును సవరించి తయారు చేసారు. ఆయన మరణించిన తరువాత స్థానిక క్రైస్తవులు ఆయన స్మారక చిహ్నముగా అలెగ్జాండర్ హాల్ అనే పెద్ద హాలును చర్చి కాంపౌండ్‌లో నిర్మించారు. ఆయన చేసిన నమ్మకమైన సేవ తెలుపుతూ వారి మరణమునకు సంతాపము తెలుపుతూ ఏలూరు పెద్ద దేవాలయములో శిలఫలకమును వేసారు.

ఏలూరుకు 18 మైళ్ళలో వున్న పోలసానిపల్లి ఊరిలో 1866 లో ఎంతోమందిని క్రైస్తవ మతములోనికి తెచ్చి బాప్తీస్మము ఇచ్చారు. దుమ్ముగూడెము ప్రాంతములో కోయవారి మధ్య చాలా భారముతో ఆయన సేవచేసారు. 1881 బెజవాడ పట్టణములో మిషన్ స్కూళ్ళ నిర్మాణములో ఆయన ఎంతో శ్రమించారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్లు మరియు హైదరాబాద్ పట్టణములకు ఆయన బైబిల్ దండయాత్రలు నడిపారు. లూథరన్ మిషనరీ గారి కోరిక ప్రకారము కొన్నాళ్లు ఆయన రాజమండ్రి నుండి లూథరన్ మిషన్ పనిని సూపర్ వైజ్ చేసారు.

ఈయన గవర్నమెంట్‌కు వ్రాసిన ఉత్తరముల ద్వారా 1వ తేదీ 1880 వ సంవత్సరములో బ్రిటిష్ ప్రభుత్వము పశ్చిమ గోదావరి జిల్లాలో జంతు బలిని నిషేధించింది.

ఈయన సతీమణి పేరు శ్రీమతి హేరియిట్ హెన్రీట్టా జాన్సన్, వారి కుమార్తె ఎడిత్ అలెగ్జాండర్ ఆమె కూడా 32 సంవత్సరములు ఏలూరులో వుండి, ఆయనతో పాటు సేవ చేసారు.

రెవ. అలెగ్జాండర్ గారు 1911 లో దైవ సన్నిధికేగారు. ఎంతో త్యాగబుద్ధితో, అనేక ఆటుపోట్లు, వాతావరణ మార్పులు, వ్యాధులు, శ్రమలు తట్టుకుంటూ వారు చేసిన సేవ అత్యంతశాలఘనీయము.

> *యెహోవాను స్తుతించుట మంచిది. మహోన్నతుడా, నీ నామమును కీర్తించుట మంచిది. ఉదయమున నీ కృపను ప్రతి రాత్రి నీ విశ్వాస్యతను పది తంతుల స్వరమండలముతోను గంభీర ధ్వనిగల సితారతోను ప్రచురించుట మంచిది.*
>
> - కీర్తన 92

భారత దేశంలో కెనేడియన్ బాప్టిస్ట్ మిషన్ చరిత్ర నిర్మాణకుడు - రెవరెండ్ జాన్ మెక్లారిన్

....పాస్టర్ ప్రియనాధ్ రూఫస్, రాజమండ్రి

ప్రస్తుత దినాలలో గొప్ప మతపరమైన ఉజ్జీవం స్పష్టంగా అగుపడుతుంది. కొందరు వాస్తవంగాను మరికొందరు ఊహాజనితంగాను తాము ఏదో ఒక మతానికి చెందినవారిగా ప్రత్యేకమైన గుర్తింపును తమకు ఆపాదించుకోవాలనే తపనను అలవరచుకొంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో, ప్రజలను నిజమైన దేవుని తట్టు త్రిప్పి, స్థిరమైన పునాది వేసి, రక్షణ మార్గం లోనికి నడిపించి, వారు ఆధ్యాత్మికంగా ఎదగడానికి ప్రయాస పడిన దేవుని బలమైన సేవకులను స్మరించుకోవడం ఆవశ్యకం మరియు ఆశీర్వాదకరం.

గతకాలంలో భారత దేశంలో హైందవ మతాన్ని పునరుజ్జీవింపచేస్తున్న క్రమంలో, హైందవ తత్వవేత్త అయిన స్వామి వివేకానంద వంటివారు, హైందవ సంస్కృతిని భారత దేశం నుండి అనేక ఖండాలకు ప్రచురం చేసే ప్రయత్నాలు చేశారు. అదే సమయంలో పాశ్చాత్త దేశాల్లో ఎందరో పరిశుద్ధుల హృదయాలలో, క్రీస్తును గూర్చిన అవగాహనలేని సుదూర ప్రాంతాలవారికి, అవధులు లేని క్రీస్తు ప్రేమను పరిచయం చేయాలనే తపన, భారము రగిలింది.

ఆరంభం

బ్రిటీష్ దేశానికి విధేయులైన కొందరు, అంటారియా అనే ప్రాంతంనుండి దక్షిణం వైపుకు వలసిపోయి తమ గృహాలను, పట్టణాలను నిర్మించుకొని, బ్రిటీష్ నార్త్ అమెరికన్ ఏక్ట్ (లా అఫ్ కాన్ఫిడరేషన్) అనుగుణంగా వారి ప్రాంతాన్ని కెనడా దేశంగా స్థాపించారు. బర్మా దేశంలో బలీయమైన దేవుని పరిచర్య చేసిన ఎడోనిరామ్ జడ్సన్ మరియు భారత దేశములోని సిరంపూర్లో బలీయమైన పరిచర్య చేసిన సిరంపూర్ త్రయం, విలియమ్ కేరీ, వాడ్, మార్ష్మన్‌ల పరిచర్య కెనడా దేశంలోని బాప్టిస్ట్ సంఘానికి, క్రైస్తవ్యం లేని దేశాలలో దేవుని సువార్త ప్రకటించాలనే ప్రేరణనిచ్చింది.

అట్టి సమయ సంధర్భాలలో అన్‌టారియా సంఘ పాస్టరు రెవ. రాబర్ట్ ఫైఫ్ గారు బోస్టన్‌లోని అమెరికన్ బాప్టిస్ట్ యూనియన్ వారికి, మిషనరీ పని యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ, సువార్త పరిచర్యను ఆరంభించవలసిందిగా ప్రేరేపిస్తూ ఒక ఉత్తరం వ్రాయటం జరిగినది. ఈ ఉత్తరం సువార్త పని విస్తరణలో ఒక చెరగని ముద్ర వేసిందని చెప్పొచ్చు. ఆ ఉత్తరంలోని సందేశంకు ప్రతిస్పందనగానే కెనడా వారి అనుబంధంలో బాప్టిస్ట్ మిషనరీ యూనియన్ అఫ్ అమెరికా ఆవిర్భవించింది.

తూర్పుకు పోయే ఓడ

జాన్ మెక్లారిన్ గారు ఆగస్టు 9, 1839న కెనడా దేశంలోని ఆస్‌కోట్ అనే ప్రదేశంలో జన్మించారు. ఆయన తన 15వ ఏట, ఒక ఉజ్జీవ సభలో రక్షకుడైన యేసు ప్రభువు ఆయనను దర్శించగా, అప్పటి నుండి తాను ఒక మిషనరీగా దూర దేశాలలో పరిచర్య చేయాలనే బలమైన కోరిక ఆయనలో రగిలింది. అదే విషయాన్ని, తన తండ్రికి వెనువెంటనే తెలియజేసారు. తదనుగుణంగా వేదాంత విద్యను వుడ్‌స్టాక్‌లో 1861 నుండి 1868 వరకు అభ్యసించారు. విద్యను ముగించుకున్న తరువాత బాప్టిస్ట్ సంఘంలో విధులు నిర్వహించే బృంద సభ్యునిగా బాధ్యతలు నిర్వహించారు.

1869 అక్టోబరులో గొప్ప మిషనరీ అయిన జాన్ బేట్స్ గారి కుమార్తెను వివాహము చేసుకొన్నారు. రెవ. జాన్ బేట్స్‌గారు అంటారియాలోని క్విబెక్ బాప్టిస్ట్ మిషన్ బోర్డ్‌కు అధ్యక్షులుగా వుండేవారు. అనంతరం యవ్వనస్థుడైన మెక్లారిన్ తన భావి జీవితాన్ని మిషనరి పని కొరకు అంకితం చేసుకొన్నారు.

అదే సంవత్సరం (1869) అర్‌టారియో మరియు క్విబెక్ ప్రాంతాల వారు కెనేడియన్ బాప్టిస్ట్ మిషన్ సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో, సువార్త ప్రచురణ నిమిత్తం ఒక కీలక నిర్ణయం తీసుకొన్నారు. తమ సంస్థలను భవిష్యత్తులో ఒక మిషనరీ సంస్థగా మలచి, దూరదేశాలలో సువార్త కాంతిని అనేకులకు ప్రసరింపజేయాలని తీర్మానంను ఆమోదించారు. తదనుగుణంగా అంటారియాకి చెందిన పాస్టర్ అమెరికన్ వెస్‌పూషియస్ టింపెనీ ఆయన భార్యతో సహా అమెరికన్ బాప్టిస్ట్‌లలో చేరి, భారతదేశంలోని మద్రాసు ప్రావిన్స్‌లో ఉన్న ఒంగోలు ప్రాంతంలోని తెలుగు మాట్లాడే ప్రజల మధ్య పరిచర్య చేయడానికి నిర్ణయించుకొన్నారు. కొద్ది దినాల్లోనే, ఏ మాత్రము జాగు చేయక మెక్‌లారిన్ ఆయన భార్యతో కలసి కొలొరడొ అనే నౌకపై న్యూయార్క్ నుండి బయలుదేరి, భారతదేశంలోని తన సహచరులను చేరుకోడానికికు ఉపక్రమించారు. ఇంగ్లండ్ దేశములో కొద్ది దినాలు గడిపిన తరువాత సూయజ్ కెనాల్ మీదగా ప్రయాణం చేస్తూ 18 జనవరీ 1870న మద్రాసు చేరుకొన్నారు. క్రొత్తగా త్రవ్విన సూయజ్ కెనాల్ మీదగా ప్రయాణం చేసిన మొట్టమొదటి నౌక వీరు ప్రయాణించిందే! రామాయపట్నంలో టింపెనీ కుటుంబమువారు స్థాపించిన దేవుని మందిరానికి చేరుకోవటం తమ తదుపరి గమ్యంగా వారు చూచారు. దానికి కార్యరూపంగా మార్చ్ 2, 1870న ఒక ఎడ్ల బండిపై గంటకు 2 మైళ్ళ వేగముతో ప్రయాణం ప్రారంభించారు. తెలుగువాడైన సువార్తికుడు మరియు ఆలయ స్థాపకుడైన తాళ్ళూరి థామస్ గాబ్రియల్ (పూర్వపు పేరు మారయ్య) పలుమార్లు ఆహ్వానించుటాన్ని బట్టి అలానే ఓడ ప్రయాణంలో మరో దైవ సూవకుని సలహా మేరకు టింపెనీ మరియు మెక్లారిన్ కుటుంబములు కెనేడియన్ బాప్టిస్ట్ మిషన్ బోర్డు వారిని, మిషన్ పనిలో అమెరికాతో సంబంధము లేకుండా స్వతంత్రంగా ఒక సంస్థను రూపించవలసిందిగా కోరటం జరిగింది. వారి అభ్యర్ధనకు అనుగుణంగా అక్టోబరు 16, 1873న బ్రెంట్‌ఫోర్డ్‌లో సమావేశమైన అంటారియాలోని క్విబెక్ బాప్టిస్ట్ మిషన్‌వారు అతి ప్రాముఖ్యమైన సమావేశంలో ఒక తీర్మానం చేయుట జరిగింది. దానికి ఫలితంగా అక్టోబరు 28, 1873న కెనేడియన్ బాప్‌టిస్ట్ మిషన్‌కు చెందిన రెవ. ఫిలిప్‌గారు, మెక్లారిన్‌గారికి టెలిగ్రాము ద్వారా ఈ సందేశం పంపిరి – "మీ అభ్యర్ధన మేరకు కోకనడ వెళ్ళండి, రాజీనామా సమర్పించండి". మెక్లారిన్‌గారికి ఆ టెలిగ్రాము నవంబరు 3న సుమారు సాయంత్రం 6 గంటలకు చేరింది.

రెవ. జాన్ మెక్లారిన్ గారి చిన్న కుటుంబం నౌకలో 40 గంటల కఠోరమైన అలసటతో కూడిన ప్రయాణం చేసి మద్రాసు నుండి కాకినాడలో అడుగు పెట్టి, సువార్త కిరణాలను ఆ ప్రాంతమంతటికి ప్రసరింప చేయుటకు తొలి అడుగు వేసారు. కాకినాడ పట్టణంలో 20,000 మంది జనాభా ఉండేవారు. వారిలో 20 నుండి 30 వరకు ఐరోపా ప్రభుత్వ అధికారులు మరియు వ్యాపారవేత్తలు ఉండేవారు. ఆ పట్టణంలో పత్తి, పుగాకు, బియ్యం, నూనె గింజలు మరియు రకరకాల దినుసుల ఎగుమతి జరుగుతుండేది. ఆ పట్టణంలో మూడు సిగరెట్టు ఫ్యాక్టరీలు ఉండేవి. పురుషులు, స్త్రీలు, పిల్లలు సైతం సిగరెట్లు కాల్చేవారు. రామాయపట్నం మరియు ఒంగోలులో ఉన్న సహచరులకు వీడ్కోలు చెప్పి, బాప్టిస్ట్ మిషన్ సొసైటీ, అంటారియా మరియు క్విబెక్ వారి ఆధ్వర్యంలో స్వతంత్ర్యంగా సువార్తను కాకినాడ దాని పరిసర ప్రాంతాలలో చేయడానికి మెక్లారిన్‌గారు పూనుకొన్నారు. కాకినాడ పోర్టులో తమ కొరకు ఎవ్వరు రాకపోవటం వలన, అక్కడ ఎండలోనే తమ ఇద్దరు ఆడ బిడ్డలతో సహా మెక్లారిన్ దంపతులు నిలిచియుండగా, పోర్టులోని తెలుగువాడైన ఒక గుమస్తా వారిపై జాలిపడి వారందరిని తన కార్యాలయంలో ఉన్న చెక్క బల్లపై కూర్చుండమని ఆహ్వానించాడు. కొంత సమయం తరువాత తీవ్రమైన చెమటలు కార్చుకుంటూ రెవ. థామస్ గాబ్రియల్ గారు పరుగు పరుగున వారిని కలుసుకొనటానికి వచ్చారు. రెవ. థామస్ గాబ్రియల్ గారు వారందరిని మార్కెట్టు వీధిలోని ఒక చిన్ని యింటికి తీసుకొని వెళ్లారు. రెవ. జాన్ మెక్లారిన్ కుటుంబం బసచేయడానికి

ఏర్పాటు చేయబడిన గృహం చాలా దుర్గంధంతో నిండి ఉండి, దోమలతో నిండిన ఆసుపత్రిలోని ప్రసూతి గదిని పోలి ఉంది. ఆ గదులన్నింటిలో ఒక్క ఫ్యాన్ కూడా లేదు. ఆ ఇంటి ప్రధాన ద్వారము వద్ద ఒక తొట్టి వంటిది ఉండి, దానిలో జంతువుల చర్మాలు నానబెట్టబడి ఉన్నాయి. ఆ తోట్టిలోనుండి భరించలేని దుర్గంధము వస్తూంది. వారి గదిలో ఒక చిన్న దీపము ఉండి, నేలపై అస్తవ్యస్తంగా పడి ఉన్న వస్తువులను వారు త్రొక్కకుండా కొంచెము వెలుగునిచ్చింది. ఆ సమయంలో మెక్లారిన్ కుటుంబం ఎంతో ఆకలితో ఉండటంవలన వారికి పెట్టబడినది అతి సామాన్యమైన ఆహారమైనప్పటికి, అది రాజులు భుజించే ఉన్నతమైన ఆహారంగా వారికి అగుపించింది. కొన్ని దినములు గడిచిన తరువాత బౌడెన్ అనే ఆంగ్ల వ్యాపారి (తదనంతర దినాల్లో ఆయన జి.డి.ఎమ్ మిషనరీగా పని చేశారు) మెక్లారిన్ కుటుంబానికి ఒక సౌకర్యవంతమైన గృహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

మెక్లారిన్ కుటుంబం కాకినాడలో అడుగు పెట్టిన సమయానికి అప్పటికే ఆ పట్టణంలో రోమన్ క్యాతలిక్కులు మరియు ఆంగ్లికన్స్ స్థిరమైన పునాది వేసికొనియున్నారు. ప్రభుత్వం వారిచే నియమింపబడిన ఆంగ్లికన్ పాస్టరుగారు ఆ పట్టణంలో మెక్లార్న్‌గారు ఎదుర్కొన్న మొదటి శత్రువు. ఆ పాస్టరు గారు అక్కడి ప్రజలను హెచ్చరిస్తూ, అన్నాబాప్టిస్ట్ మిషనరీలతో జాగ్రత్తగా వ్యవహరించాలని, వారు గొఱ్ఱె బొచ్చు కప్పుకొని ఉన్న తోడేళ్ళని, గొఱ్ఱెలను దొంగిలించటానికే వారు వచ్చారని ఒక తప్పుడు ప్రచారం కల్పించారు. ఐతే యవ్వనస్థులైన మెక్లారిన్ దంపతులు ఇటువంటి అవమానములన్నింటిని భరించి నిలువగలిగారు. కొందరు ఆంగ్ల మరియు యురేషియన్ల పక్షపాత ధోరణి వలన నష్టము వాటిల్లినా, కాకినాడ వాస్తవ్యులకు సత్యాన్వేషణపై గురి ఉన్నదని మెక్లార్న్ దంపతులు గ్రహించగలిగారు.

విద్య - భారత దేశములోని మూఢాచారాలను రూపుమాపగలిగే గొప్ప ఔషధం

భారత దేశంలో పేరుకుపోయిన మూఢనమ్మకాలు మరియు చాంధసతత్వాలనుండి ప్రజలను విముక్తులుగా చేయటానికి విద్యాబోధన ఒక బలమైన సాధనమని మెక్లారిన్‌గారు గ్రహించారు. విద్యను అభ్యసించాలన్న ఆత్రుత తారాస్థాయిలో ఉన్న అనేకులైన యవ్వనస్థులలో తాము హృదయపూర్వకంగా సువార్తను ప్రకటించాలనే తపనను కూడా అలవర్చుకుంటారనే విషయాన్ని మెక్లారిన్‌గారు ముందుగానే గ్రహించగలిగారు. కావున 1875లో ఒక పాఠశాలను ప్రారంభించాలనే అభిలాషతో కాకినాడలోని జగన్నాయక్‌పూర్ అనే ప్రాంతంలో తాను అద్దెకు ఉంటున్న గృహంలోనే వరండాలో చిన్న స్థాయిలో ప్రారంభించి, అనంతరం మరుసటి సంవత్సరంలోనే దానిని ఒక క్రమమైన పాఠశాలగా పూర్తిస్థాయిలో నిర్వహించటం ప్రారంభించారు. శ్రీమతి మెక్లారిన్‌గారు ఆత్మయందును, హృదయమందును తన భర్తతో ఏక మనస్సు కలిగి ఉండి, భారత దేశంలో ఇల్లు అనే నాలుగు గోడల పంజరంలో ఉండిపోయి, విద్యను అభ్యసించే అవకాశాన్ని కోల్పోతున్న అనేకమైన ఆడపిల్లలకు విద్య అనే కాంతిని అందించాలని ధృఢ సంకల్పం కలిగి ఉండెడిది. ఐతే స్థానికుల అభిప్రాయం అందుకు భిన్నంగా ఉండేది. ఆడపిల్లలకు చదువు చెప్పటం కంటే గాడిదలకు విద్య నేర్పించటం మంచిదనే అభిప్రాయాన్ని వారు కలిగి ఉండేవారు.

ఒకవేళ స్త్రీలు విద్యను అభ్యసిస్తే, వారు తమ భర్తల ఉత్తరాలు చదివి, అందలి విషయాలను గ్రహించి, కుటుంబంలో అశాంతిని కలుగజేస్తారేమోనని కొందరు భయాన్ని కలిగియుండేవారు. ఐనప్పటికీ శ్రీమతి మెక్లారిన్‌గారు తన ప్రయత్నంలో వెనకడుగు వేయక సమాధానంతోను, ధృఢ సంకల్పంతోను, తన భర్త అడుగుజాడలలో నడుస్తూ, అన్ని వయస్సులకు చెందిన కొందరు స్త్రీలను సమకూర్చి, విద్యను అందించుట ప్రారంభించారు. అనతి కాలంలోనే 80 మంది ఆడపిల్లలు బోర్డింగులో తమ పేరును నమోదు చేసుకొన్నారు. ఆనాడు కాకినాడలో ఆరంభించబడిన బోర్డింగు విద్యాలయాలు నేడు సైతం మనుగడ సాగిస్తున్నాయి. ఫిబ్రవరి 9, 1876న మెక్లారిన్‌గారు, ఒక బంగ్లా ఉన్న 15 ఎకరాల స్థలమును 9 వేల రూపాయలకు కొనుగోలుచేసి బోర్డింగ్ విద్యాలయాన్ని సొంత భవనంలో నిర్వహించుకొనే సదుపాయములు కలుగజేసుకున్నారు. తద్వారా అద్దె భవనంలో ఉండే ఇబ్బందులకు

కూడ వారు స్వస్తి పలికారు. ఈ స్థలం భారత దేశంలోని సి.బి.ఎమ్ వారికి గొప్ప స్థిరాస్తిగా నిలిచింది. 1884లో కొల్లేరు ప్రాంతంలోని గున్ననపూడి గ్రామంలో ఆంగ్ల మాధ్యమంలో ఒక పాఠశాలను ప్రారంభించారు. ఈ పాఠశాల స్థాపించటిన్ని బట్టి, విశ్వాసుల యొక్క పిల్లలకు మరియు ఇతరులకు సైతం మంచి విద్యను తమ ప్రాంతంలోనే అభ్యసించే సౌలభ్యం కలిగింది. మంచి ప్రమాణాలతో కూడిన విద్య కొరకు దూర ప్రాంతాలకు వెళ్లి చదుకునే అవస్థ, వ్యయ ప్రయాసలు ఈ పాఠశాలను ప్రారంభించడాన్ని బట్టి తొలగిపోయాయి.

పరిచర్య పరిధి విస్తరణ

1874లో రెవ. థామస్ గాబ్రియేల్ మరియు మెక్లారిన్‌గార్లు కొల్లేరు ప్రాంతంలోని బహిరంగ ప్రదేశాలలో సువార్తను ప్రచురించటం ప్రారంభించారు. వరదల కారణంగా వారు గోదావరి నదిని దాటలేకపోయారు. వారు రాజమండ్రిలో 3 దినాలు నిలిచి, తిరిగి తమ ప్రయాణంను కొనసాగించారు. తీవ్రమైన వేడిలో ఎండాకాలంలో అవిశ్రాంతంగా పనిచేయటం వలన మెక్లారిన్‌గారు అనారోగ్యానికి గురయ్యారు.

మెక్లారిన్‌గారు ఆత్మల సంపాదనపై గొప్ప ఆసక్తి కలిగి ఉండేవారు. వీరి అవిశ్రాంత పరిచర్య ఫలితముగా ఒంగోలులో ఒక్క రోజులోనే 1,200 మంది బాప్తీస్మము పొందారు. 1872-74 కాలంలో ఆయన సధరన్ సర్కారు జిల్లాలో కొన్ని వందల సంఖ్యలో స్త్రీ, పురుషులకు బాప్తీస్మాలు ఇచ్చారు.

తదనంతర సంవత్సరాలలో సేవలో మెక్లారిన్ గారికి సహకారులుగా కొందరు ఉండటం వలన, ఆయన వారి చేత కూడ బాప్తీస్మాలు ఇప్పించేవారు. ఈ విధంగా చేయుటాన్ని బట్టి ఆయనలోని నిస్వార్థ గుణంను, నాయకత్వపు లక్షణాలను మనం కనుగొనగలం. నేటి దినాలలో జరుగుతునట్లు, సేవలోని అన్ని సానుకూల ఫలితాలను మరియు బాప్తీస్మాల సంఖ్యను తమ గొప్పతనంగా చెప్పుకునే కోవలో మెక్లారిన్‌గారు ఉండేవారు కాదు. ఆయన మలేరియా జ్వరంతో బాధపడుతున్న సమయంలో, కొల్లేరు ప్రాంతంలో కొమ్మలమూడి గ్రామంలో 12 మందికి బాప్తీస్మాలు ఇచ్చారు. మలేరియా జ్వరానికి తోడు ఆయన విరోచనాలతో కూడా బాధ అనుభవించారు. నూతనంగా రక్షణ పొందిన కర్రే పేతురు అనే విశ్వాసి ఆయనకు ఆ అనారోగ్య స్థితిలో సపర్యలు చేసాడు. ఒక అర్ధరాత్రి సమయంలో మెక్లారిన్‌గారికి మెలుకువ వచ్చి చూస్తే, కర్రే పేతురుగారు మోకాళ్లని మెక్లారిన్‌గారి ఆరోగ్యం కొరకు కన్నీటి ప్రార్ధనతో దేవునికి మొఱ్ఱ పెట్టుతున్నాడు. ఆ సంఘటన మెక్లారిన్‌గారిని ఎంతగానో కదిలించింది. మొట్టమొదటి విశ్వాసులు ఎంతో యదార్ధమైన భక్తి కలిగి, నిస్వార్ధమైన క్రీస్తు ప్రేమను తమ గుణగణములలో కనుపరచారు. మెక్లారిన్‌గారిని తిరిగి కాకినాడ తీసుకొని రావటం జరిగింది.

ఆ దినాలలో కోరమండల్ తీరంలో (తూర్పున ఉన్న సముద్ర తీర ప్రాంతం - కేప్ కాలిమరీ నుండి కృష్ణా నది మొదలు వరకు) పనిచేస్తున్న మిషనరీలకు మూడు ప్రధాన ప్రతికూల పరిస్థితులు ఎదురయ్యేవి. అవి - వరదలు, జ్వరాలు, పేదరికం. తమ పరిచర్య ద్వారా అనేకులు మేలు పొందుకోవటం బట్టి, ఇటువంటి సమస్త ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని, తమ ప్రాణములు సైతం మిషనరీలు లెక్క చేసేవారు కాదు.

1875వ సంవత్సరము ఒక విషాద సంఘటనతో ప్రారంభమైంది. రెవ. థామస్ గాబ్రియేల్‌గారు జానువరీ 1న మరణించారు. మెక్లారిన్ కుటుంబం ఎంతో దు:ఖంలోను, విచారంలోను మునిగిపోయింది. ఉత్తర సర్కారు జిల్లాలలో సి.బి.ఎమ్‌కు పునాది వేసి దేవుని పరిచ్యలో ఒక గొప్ప సాధనంగా ఉన్న వ్యక్తిని వారు కోల్పోయారు.

రెవ. థామస్ గాబ్రియేల్ గారి స్థానంలో జోషియా బర్డర్‌గారిని కాకినాడ దేవాలయానికి పాదిరిగా నియమించారు. 1875లో మెక్లారిన్ కుటుంబం కఠినమైన పేదరికాన్ని అనుభవించింది. చేతిలో అణా పైసలు కూడా లేని ఎన్నో సంధర్భాలు మరియు అనేక పర్యాయాలు పస్తులు ఉండవలసిన దుర్భర పరిస్థితులు ఆ సంవత్సరంలో వారు ఎదుర్కొన్నారు. ఇన్ని జటిలమైన సమస్యల వలయంలో చిక్కుబడి ఉన్నా, మెక్లారిన్ గారు పరిచర్యను ఎంతో నిబద్ధతతో కొనసాగించారు. వారు అనుభమిస్తున్న శ్రమలను బట్టి,

వారు నిజముగా పరిచర్య నిమిత్తము దేవునిచేత ఏర్పాటు చేయబడ్డారో లేదో అని నూతనంగా రక్షణ పొందుకున్న అనేకులు అనుమానపడ్డారు.

మెక్లారిన్ గారు పరిచర్యలో ఎన్నో అవాంతరాలు మరియు కఠినమైన పరిస్థితులు నిత్యం ఎదుర్కుంటూ ముందుకు సాగారు. మిషన్ పరిచర్య చేయుట ఆయనకు అంత సులభంగా ఏమాత్రము ఉండేది కాదు. ఐనను ప్రభువు 1 కొరింథి 16:9 లో ఇచ్చిన వాగ్దానంను బట్టి మెక్లారిన్‌గారు ధైర్యముగా ముందుకు కొనసాగేవారు – "కార్యానుకూలమైన మంచి సమయము నాకు ప్రాప్తించియున్నది, మరియు ఎదిరించువారు అనేకులున్నారు....". తరచుగా ఆయన మలేరియా జ్వరం చేత అనారోగ్యానికి గురి అయ్యేవారు. దానికి తోడుగా ఆయన సన్నిహితులనుండి ఒక ఎదురుదెబ్బను ఎదుర్కోవలసి వచ్చింది. రెవ. థామస్ గాబ్రియల్ గారి సహోదరుడైన నతానియేల్ గాబ్రియేల్‌గారు కాకినాడలో పాఠశాలలో పని చేసేవారు. మెక్లారిన్‌గారు ఇవ్వగలిగిన జీతం కంటే ఎక్కువ కావాలని గాబ్రియేల్‌గారు అత్యాశతో కోరటం ప్రారంభించారు. గాబ్రియేల్‌గారు కొందరు విశ్వాసులను తప్పుత్రోవ పట్టించి, మెక్లారిన్ గారితో సన్నిహిత్యాన్ని వదలి, తనను తమ నాయకునిగా చేసుకోవాలని ప్రలోభ పెట్టటం ప్రారంభించారు. విధవరాండ్రు కొరకును దాతృత్వపు పనుల నిమిత్తమును ఉన్న నిధులను మెక్లారిన్ గారు దుర్వినియోగ పరుస్తున్నారని గాబ్రియేల్‌గారు అభియోగించటం ప్రారంభించారు. విశ్వాసులలో కొందరు మెక్లారిన్ గారి పక్షంగా మరికొందరు గాబ్రియేల్‌గారి పక్షంగా వ్యవహరించటం ప్రారంభించారు. ఈ రకమైన పరిణామము నూతన విశ్వాసులలో గందరగోళాన్ని, గలిబిలిని సృష్టించింది. దీని పర్యవసానంగా మిషన్ పరిచర్య కొంతమట్టుకు మందగించింది.

శ్రీమతి టెంపనీ మరియు శ్రీమతి మెక్లారిన్ గారి తండ్రియైన రెవ. జాన్ బేట్స్ గారు 1875లో మరణించారన్న వార్త చేరింది. ఆ విచారకరమైన సమయంలో వారిని ఓదార్చువారు బహు కొద్దిమంది మాత్రమే ఉన్నారు. అదే సంవత్సరంలో కెనడా దేశంకు చెందిన మారిటైమ్ మిషనరీలు బాగ్స్, చర్చిల్, సాన్‌ఫోర్డ్ మరియు ఆర్మ్‌స్ట్రాంగ్‌లు, మెక్లారిన్ గారి ఆహ్వానము మేరకు పరిచర్యలో భాగస్తులుగా ఉండటానికి బర్మా దేశము నుండి కాకినాడకు వచ్చారు. బర్మా దేశములో వీరు ఎంచుకున్న ప్రదేశం యొక్క జనాభా చాలా తక్కువగా ఉండటం వలన వారి పరిచర్య ఆశించిన రీతిలో కొనసాగలేదు.

12 ఆగస్టు, 1875న మెక్లారిన్ గారు బాగ్స్, చర్చిల్, జోషియా బర్డర్ మరియు సాహిత్యంను వివిధ ప్రాంతాలలో తిరిగి అమ్ముకునే ఒక చిరు వ్యాపారిని, ఒక వంట వానిని, ఒక సువార్తికుని మరియు బోర్డింగ్ పాఠశాలకు చెందిన ముగ్గురు యవ్వనస్థులతో కలిసి, మిషన్ పరిచర్యను క్రొత్త ప్రాంతాలకు విస్తరించటానికి బయలుదేరారు. వారి బహు దూర ప్రయాణంను ఒక ఎడ్లబండిపై ప్రారంభించారు. గంటకు 2 మైళ్ళ వేగంతో వారు సామర్లకోట, పిఠాపురము, తుని, యలమంచలి, విశాఖపట్నము, భీమిలి మీదగా విజయనగరము చేరుకొన్నారు. అక్కడతోనే వారి యాత్ర ముగియలేదు. మెక్లారిన్‌గారు విజయనగరంలో రెవ. బాగ్స్‌గారి ద్వారా ఆరుగురు ఐరోపా వారితో సహా మొత్తం ఎనిమిది మందికి బాప్తీస్మంలు ఇప్పించారు. మెక్లారిన్‌గారి బృందమంత తమ ప్రయాణంను బొబ్బిలి మరియు పాలకొండ వరకు కొనసాగించి తిరిగి విజయనగరము చేరుకొన్నారు.

ఈ పర్యాయం మరియొక వ్యక్తి నీటి బాప్తీస్మం ద్వారా తన విశ్వాసంను బాహాటముగా ఒప్పుకొనటానికి ముందుకు వచ్చాడు. ఆ వ్యక్తికి రెవ. చర్చిల్‌గారు బాప్తీస్మం ఇచ్చారు. అదే దినంలో 11 మంది విశ్వాసులతో విజయనగరంలో ఒక బాప్టిస్ట్ సంఘం ప్రారంభించబడింది.

మిషనరీ బృందం భీమిలి వెళుటానికి గాను విజయనగరం మహారాజుగారు తన గుఱ్ఱపు బగ్గీని ఏర్పాటు చేసారు. భీమిలి నుండి ఒక స్టీమ్ పడవపై ప్రయాణం చేసి వారు కాకినాడకు చేరుకొన్నారు. ఈ యాత్రలో వీరు భీమిలి, విజయనగరం, బొబ్బిలి మరియు పర్లాకిముండి (పర్లాకిమిడి) ప్రాంతాలలో మిషన్ కేంద్రాల కొరకు స్థలాలను కొనుగోలు చేసారు. ఈ యాత్ర మొత్తం నాలుగు వారాలు కొనసాగింది.

పార్వతీపురము ప్రాంతంలో ఈ బృందం ఉధృతంగా ప్రవహిస్తున్న నదిలో సుమారు 100 గజాలు ప్రయాణం చేయవలసి వచ్చింది. ఈ ప్రయాణం సుమారు 5 గంటలు కొనసాగింది. అది ఎంతో ప్రయాసతోను, ప్రమాదకరంగాను కొనసాగింది. ఇంత కఠినమైన పరిస్థితులలో సైతం మన ప్రభువు ఎంతో నమ్మకంగా ఆయన బిడ్డలను తన వాగ్దానం ప్రకారం రక్షించుకొన్నారు – "నీవు జలములలో బడి దాటునప్పుడు నేను నీకు తోడైయుందును. నదులలో బడి వెళ్ళునప్పుడు అవి నీమీద పొర్లిపారవు" యెషయా 43:2.

1878లో నవంబరు 5, 6వ తేదీలలో కాకినాడ దాని పరిసర ప్రాంతాలలో రెండు అతి తీవ్రమైన తుఫానులు వచ్చి, అక్కడి ప్రజల జీవన వ్యవస్థను అతలాకుతలం చేసాయి. మిషనరీ పరిచర్యకు కూడా నష్టము వాటిల్లింది. రెండవ తుఫాను ప్రభావాన్ని తుని ప్రాంతంలో కేంద్రీకరించింది. ఆ తుఫాను వచ్చిన సమయంలోనే మెక్లారిన్‌గారు తుని వెళ్ళుట జరిగింది. తన సహ మిషనరీ శ్రీ కర్రీ గారు తీవ్రమైన అస్వస్థతకు గురి అయ్యారని తెలుసుకొని మెక్లారిన్‌గారి హృదయం పెను దు:ఖంలో మునిగిపోయింది. ఆ రోజుల్లో తుని ఏజెన్సీ ప్రాంతంగా ప్రత్యేక పరచబడింది (ప్రత్యేకమైన రాయితీలు కలిగిన అటవీ ప్రాంతం). శ్రీ కర్రీగారి కుటుంబం నివశిస్తున్న తాటాకు పాక యొక్క పైకప్పు తుఫాను తాకిడికి పూర్తిగా ధ్వంసమైపోయింది. ఇంటిలోని నేలపై మూడు అంగుళాల మేర నీరు చేరింది. అత్యధికమైన వర్షపాతంలో, కటిక చీకటిలో మెక్లారిన్‌గారు కర్రీగారిని భుజముపై మోసుకొని సురక్షితమైన ప్రాంతానికి తీసుకొని వెళ్ళవలసి వచ్చింది.

మెక్లారిన్‌గారు తన ప్రయాణాలలో అనేకమైన ప్రమాదాలను ఎదుర్కొన్నారు. ఆయన గుఱ్ఱాలపై, కాలినడకన, ఎడ్ల బండ్లు, నాటు పడవలు మరియు స్టీమ్ పడవలలో ప్రయాణాలు చేసేవారు. అనేక ప్రమాదకరమైన పరిస్థితులు ఎదురైనప్పటికి ప్రభువే ఆయనకు కేడెము డాలునైయుండి రక్షించుకొన్నారు. అందువలనే మెక్లారిన్‌గారు ప్రమాదాలనుండి క్లిష్టతరమైన పరిస్థితులనుండి క్షేమముగా బయటపడగలిగేవారు. అన్నవరం ప్రాంతంలో 9.312 అడుగుల పెద్దపులి ఒకటి సమీప అరణ్యం నుండి వచ్చి జనావాసాల మధ్య తిరుగుతూ, అక్కడి ప్రజలను ఎంతో భయభ్రాంతులకు గురి చేసింది. ఆ పులి కొందరు పురుషుల్ని మరియు పశువుల్ని సంహరించింది. ఒకానొక సందర్భంలో ఒక మిషనరీ ఎడ్ల బండిపై ప్రయాణం చేస్తున్న సమయంలో, వారి బండికి కేవలం 7 గజాల దూరంలోనే ఆ పులి ఉన్నా, వారికి ఏ హానీ చేయకుండా వారిని దాటి వెళ్లిపోయింది. అదే రోజు రాత్రి మెక్లారిన్‌గారు ఆ పులిని తుపాకీతో కాల్చి చంపి, అక్కడ ప్రజలకు పులి భయం నుండి ఉపశమనం కలిగించారు.

నిరంతర అవిశ్రాంత శ్రమ వలన మెక్లారిన్‌గారి ఆరోగ్యం మరల క్షీణించింది. ఐతే టింపెనీ కుటుంబం 1878 సంవత్సరాంతానికి కాకినాడ వస్తున్నారన్న వార్త మెక్లారిన్ దంపతులకు ఎంతో ఊరటనిచ్చింది. మెక్లారిన్ కుటుంబం చేయుచున్న పరిచర్య అంతటిలో సగభాగం తమ భుజాలపై వేసుకోవటానికి టింపెనీ కుటుంబం అంగీకరించటం బట్టి, నూతన సంవత్సరం ఆరంభంలోనే మెక్లారిన్‌గారు చేస్తున్న విస్తారమైన పని భారం కొంచం సులభతరమైంది.

1879లో మెక్లారిన్ దంపతులు తాత్కాలిక శెలవుపై కెనడా దేశానికి వెళ్ళారు. మెక్లారిన్‌గారు ఆ కాలంలో తాను విధ్యను అభ్యసించిన వుడ్‌స్టాక్ కళాశాలలోనే తత్వ శాస్త్రం భోదించారు. మరియు కెనడా దేశంలో విస్తృతంగా పయనించి అనేక సంఘాలు దర్శిస్తూ, భారత దేశంలోని తెలుగు మాట్లాడే ప్రజల మధ్య సువార్త పరిచర్య యొక్క ఆవశ్యకతను గూర్చి అనేకమందిని మేల్కొల్పారు. అదే సమయంలో టెంపెనీ దంపతులు మిషన్ పరిచర్యలో ఎంతో సంతోషిస్తూ విస్తృతంగా పాల్గొన్నారు.

సెలవునుండి తిరిగి వచ్చి మెక్లారిన్ దంపతులు 1882లో సామర్లకోట మిషన్‌ను స్థాపించారు. అదే సంవత్సరంలో ఆయన పదిహేడుగురు పురుషులు, ఇద్దరు స్త్రీలతో బాప్టిస్ట్ సెమినరీను ప్రారంభించారు. (అనంతరం బాప్టిస్ట్ సెమినరీను కాకినాడకు తరలించారు) భారతదేశంలోని సి.బి మిషన్‌కు 1882వ సంవత్సరం అత్యంత ప్రాముఖ్యత కల సంవత్సరంగా నిలిచిపోయింది. కొల్లేరు ప్రాంతంలోని ఆకివీడులో గోదావరి సంఘాల సమావేశములు

ప్రప్రథమముగా నిర్వహించారు. 1882 మొదలు 11 సంవత్సరాలు కృష్ణా మరియు గోదావరి జిల్లాలు సంయుక్తంగా ఒకే సంఘంగా ఉండేవి. అంటారియా క్విబెక్ బాప్టిస్ట్ బోర్డ్ వారు 1884లో మిస్ ఫ్రీత్‌ను మిషన్ ఉద్యోగిగా నియమించారు. మిషన్ పరిచర్యలో క్రొత్తవారు తోడవటంవలన పని కొంచెం సులభంగా నిర్వహించబడేది. ఐతే కర్రీ దంపతులు అనారోగ్య కారణంగా కెనడాకు వెళ్ళవలసి వచ్చింది. కావున తుని ఫీల్డ్ యొక్క బాధ్యత కూడా మెక్లారిన్ గారి మీదనే పడింది.

మరియొక వైపు మలేరియా జ్వరం మెక్లారిన్ గారిని విడిచి పెట్టలేదు. మరియొక పర్యాయం ఆయన బహుగా నీరసించిపోయారు. 1855లో వైద్యుల సలహా మేరకు సముద్రంపై ప్రయాణము చేసి బర్మా (మయన్మార్) దేశంలోని రంగూన్ అనే ప్రాంతానికి విశ్రాంతి కొరకు వెళ్ళారు. కాని అక్కడ ఎక్కువ కాలం గడపడానికి వీలు లేకపోయింది. రెవ. ఎ.వి. టింపెనీ గారి ఆకస్మిక మరణం వలన మెక్లారిన్ గారు రంగూన్ నుండి మూడు వారాలలోనే తిరిగి కాకినాడ రావలసి వచ్చింది. మేరీ గారు సెమినరీ యొక్క బోధన మరియు నిర్వహణ బాధ్యతను తీసుకోగా, మెక్లారిన్ గారు కాకినాడ మరియు ఆకివీడు మిషన్ ఫీల్డుల యొక్క నిర్వహణా బాధ్యతను చేపట్టారు. ఐతే ఆయనకు ఆరోగ్యము సహకరించలేదు. కావున రెవ.కర్రీ గారు తన భార్య, పిల్లలను కెనడాలోనే ఉంచి, తానొక్కడే భారత దేశంకు వచ్చారు. విపరీతమైన పని వత్తిడి యొక్క ప్రభావం రెవ. కర్రీ గారి ఆరోగ్యాన్ని క్షీణింపచేసింది. 31 జూలై, 1886న ఆయన తన పనిని, తన సహచరులకు విడిచి తన యజమాని చెంతకు చేరుకొన్నారు. ఆయన మరణం గుండె పనిచేయటం మానివేయటం వలన సంభవించింది. తన సహచరుల మరణాల కారణంగా కలిగిన నష్టంను బట్టి మెక్లారిన్ గారు ఎంతగానో వ్యధ అనుభవించారు. ఆయన ఆరోగ్యం దినదినం మరింత క్షీణించింది. అట్టి పరిస్థితులలో కూడ తన బాధ్యతలన్నింటిని యథావిధిగా కొనసాగిస్తూనే 1886-87 సంవత్సరంనకు గాను సెమినరీను పున:ప్రారంభించారు. రెండున్నర నెలలు గడిచిన తరువాత ఆయన తన పనిని ఇక ముందుకు కొనసాగించ లేకపోయారు. ఆయన ఆరోగ్య పరిస్థితుల ప్రభావాన్ని బట్టి తప్పనిసరి పరిస్థితులలో విశ్రాంతి కొరకు, వాతావరణం చల్లగా ఉండే బెంగళూరు వెళ్ళవలసి వచ్చింది. ఐతే బెంగళూరు సైతం ఆయనకు ఏ మాత్రము ఉపయుక్తంగా ఉండలేదు. చివరకు తన బాధ్యతలన్ని స్టిల్ వెల్ గారికి అప్పగించి కెనడా దేశంకు తిరిగి వెళ్ళవలసి వచ్చింది. ఆయన కెనడా దేశం తిరిగి వెళ్ళే సమయానికి మిషన్ పరిచర్య 13 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. తనకు వారసులుగా మెక్లారిన్ గారికి 2000 మంది బాప్తీస్మం తీసుకున్న వారు సంఘాలలో ఉన్నారు. క్రమశిక్షణకు ఆయన మారుపేరుగా ఉండేవారు. ఆయన విద్యార్థులు మరియు సహచరులు సైతం ఆయన పట్ల భయం కలిగి మెలిగేవారు. అదే సమయంలో వారు ఆయన యొక్క అవధులులేని ప్రేమను పొందుకుంటున్నందుకు ఎంతో అతిశయించేవారు. ఆయన అత్యంత బలహీనునిగా ఉన్నందున సముద్ర ప్రయాణంలోనే చనిపోవుదురేమో అని ప్రతి ఒక్కరు భయపడ్డారు. కాని ఎల్లవేళలలో కృపామయుడైన ప్రభువు ఆయనకు క్షేమకరమైన ప్రయాణాలు అనుగ్రహించి తిరిగి తన స్వస్థలమైన కెనడా దేశం చేరుకొవటానికి సహాయం చేసారు. కాకినాడలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభ నార్తరన్ సర్కారు మిషన్ ఫీల్డులో సి.బి మిషనరీగా ఆయనకు చివరి వీడ్కోలు సభ.

స్వస్థలములో ఉండుటం బట్టి మరియు తన ఆప్తులు ఆయనపై చూపించిన ప్రేమానురాగాలను బట్టి ఆయన ఆరోగ్యము చాల నిలకడగా అభివృద్ధి చెందింది. 1988-1891 మధ్య కాలంలో కెనేడియన్ బాప్టిస్ట్ ఫారిన్ మిషన్ బోర్డ్ జనరల్ సెక్రటరీగా వ్యవహరిస్తూ అంటారియో క్విబెక్ బాప్టిస్ట్ మిషన్ వారికి ఆయన తన బృహత్తరమైన సేవలను అందించారు. ఆయన జనరల్ సెక్రటరీగా ఉంటూ ఐదుగురు మిషనరీ కుటుంబాలను మరియు నలుగురు స్త్రీ మిషనరీలను నార్తరన్ సర్కార్స్ మిషన్ ఫీల్డ్‌కు పంపించారు. ఆయన వ్యక్తిగతంగా అనేక బాప్టిస్ట్ సంఘాలను దర్శించి ఫారిన్ మిషన్ బోర్డ్ పరిచర్య కొరకు 80% అధికమైన నిధులను సమకూర్చారు.

మెక్లారిన్‌గారికి కాకినాడ తిరిగి వెళ్ళి పరిచర్య చేయాలనే ఆశ ఉన్నప్పటికీ, ఆయన ఆరోగ్యం అందుకు సహకరించలేదు. అయితే, ఆయనకు తెలుగు భాషయందు ఉన్న నైపుణ్యత మరియు

పట్టును బట్టి అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ బోర్డు వారు ఆయనను లిటరేచర్ సెక్రటరీగా ఉండుటకు భారత దేశానికి ఆహ్వానించారు. మెక్లారిన్‌గారు బెంగళూరు వచ్చి తర్జుమా పనులలోను మరియు రచనలలోను తన ఉన్నతమైన సేవలను 1891 నుండి 1907 వరకు అందించారు. తెలుగు ప్రజల కొరకు తన సేవలను అందించుటకు ఆయన హృదయం ఎల్లప్పుడు ఎంతో విధేయతతో కూడిన సిద్ధపాటు కలిగి ఉండేది.

శీతాకాలంలో మెక్లారిన్‌గారు మిషన్ ఫీల్డులను దర్శిస్తూ తనకున్న విశేష అనుభవ జ్ఞానముతో లోతైన వాక్య బోధన చేతను అక్కడ పరిచర్య చేస్తున్న యవ్వన మిషనరీలను మరియు పాస్టర్లను ఎంతగానో ప్రోత్సహించేవారు. నార్తరన్ సర్కారు యొక్క సి.బి. మిషనరీ కాన్ఫరెన్స్ వారు మెక్లారిన్‌గారిని తమ ముఖ్య ప్రసంగీకునిగా ఆహ్వానించి, ఆయన చేసిన స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలను బట్టి ఎంతో లబ్ధి పొందారు.

మరియొక మారు అరోగ్యం సహకరించని కారణంగా మెక్లారిన్‌గారు కెనడా దేశంకు శాశ్వతంగా తిరిగి వెళ్లిపోవలసి వచ్చింది. తెలుగు ప్రజల మధ్య ఆయన చేసిన పరిచర్య ఫలితంగా దేవుని పనికొరకు అనేకులైన వారసులు తీర్చిదిద్దబడ్డారు. ఆరోగ్యం సహకరించనప్పటికీ, తల్లి సంఘంలో జరిగే ప్రతి ఆరాధనకు క్రమం తప్పకుండా వెళ్ళేవారు. తుదకు, మంచి వృద్ధాప్యంలో తన 73వ సంవత్సరంలో 28 మార్చ్, 1912న తుది శ్వాసను విడిచి, తన తల్లి సంఘంను, కుటుంబ సభ్యులను, మిషన్ పరిచర్యలోని మధుర అనుభవాలను విడిచి, తన పిలుపుకు నమ్మకంగా నిలిచినవానిగా చేసిన నిస్వార్ధ సేవకై తనను అభినందించటానికి వేచియున్న పరలోకపు దూతలచే మన్ననలను స్వీకరిస్తూ, తన సృష్టికర్త చెంతకు చేరారు. పరలోకపు వీధులలో సంచరిస్తూ ఆయన పెదవుల నుండి ఈ వాక్యం నిస్సంకోచముగా బయలు వెడలియుంటుంది – 'మంచి పోరాటము పోరాడితిని, నా పరుగును కడ ముట్టించితిని, విశ్వాసమును కాపాడుకొంటిని'

మెక్లారిన్‌గారు చనిపోయిన తరువాత, ఆయన సి.బి. మిషన్ అభివృధికి అందించిన మరువలేని సేవల జ్ఞాపక గౌరవార్ధం, ఆయనచే కాకినాడలో స్థాపింపబడిన పాఠశాలకు మెక్లారిన్ ఉన్నత పాఠశాలగా నామకరణం చేసారు.

మెక్లారిన్ దంపతుల ముగ్గురు పిల్లలు మిషన్ ఫీల్డులలో వివిధ స్థాయిలలో పరిచర్య చేయుచూ దేవునిని సేవించారు. వారి కుమార్తె 1893 నుండి 1936 వరకు 43 సంవత్సరాలు మిషనరీగా భారతదేశంలో పరిచర్య చేసారు. వారి కుమారుడు డా॥ జాన్ మెక్లారిన్‌గారు 1909లో మిషన్ పరిచర్యను ప్రారంభించి, నిరాటంకంగా 30 సంవత్సరాలు ఖచ్చితమైన, నిస్వార్ధమైన పరిచర్య చేసి కెనడియన్ ఫారిన్ మిషన్ బోర్డ్‌కు జెనరల్ సెక్రటరీగా పగ్గాలు చేపట్టుటకు కెనడా వెళ్ళారు. వారి రెండవ కుమార్తె డా॥ జూరి గారిని వివాహం చేసుకొన్నారు. ఆయన రంగూన్‌లోని జడ్‌సన్ కళాశాల యందు ప్రధానోపాన్యాసునిగా విధులు నిర్వహించుట ద్వారా మిషన్ పరిచర్య చేసారు. శ్రీమతి మేరి మెక్లారిన్‌గారు మద్రాసులోని నీలగిరి హిల్స్‌లో నివసిస్తూ, 1939 మే 9వ తేదీన తన 93వ ఏట ప్రభువు పిలుపును అందుకొన్నారు. మెక్లారిన్ గారి కుటుంబం యావత్తు తమ జీవితాలను ప్రభుని సేవకు సమర్పించుకొని, భావి తరాలకు మరియు మిషనరీ పరిచర్యచేయాలని ఆశ కలిగి ఉన్న వారందరికి ఆదర్శంగా నిలిచారు.

భారత దేశానికి పరిచర్య నిమిత్తం వచ్చిన వివిధ మిషన్ బోర్డులకు చెందిన మిషనరీలతో కలసి మెలసి పని చేయుటం సి.బి. మిషనరీలు ఎల్లప్పుడు హృదయపూర్వకంగా సిద్ధపడి యుండేవారు. బాప్టిస్ట్ సంఘానికి ఉన్న ఈ విశాల దృక్పదం వలననే విభిన్న సిద్ధాంతాలను కలిగిఉన్న వివిధ సంఘాలన్ని తమ సిద్ధాంతాలను ప్రక్కకు పెట్టి సంయుక్తంగా సువార్త భారం కలిగి, క్రీస్తు రాజ్య వ్యాప్తి కొరకును, దేవుని సంఘాలన్నిటి నడుమ ఐక్యత కొరకును పాటుపడుతూ, సంతోషంగా ముందుకు సాగాయి.

చరిత్రలో అనేకులు మమేకమైనా, చరితార్ధులు కొందరేనని మెక్లారిన్ గారిలాంటి వ్యక్తులు రుజువు చేస్తూవున్నారు. రెవ. మెక్లారిన్ గార్కి సి.బి. మిషన్ నిరంతరం కృతజ్ఞత కలిగి ఉంటుంది.

తెలుంగీయం: రవ్వ పాల్ జీవన్

ప్రపంచమునే మార్చిన మహనీయుడు

జాన్ బన్యన్ 1628 - 1688

జాన్ బన్యను ఇంగ్లండు దేశములో బెడ్ ఫోర్డుషైర్‌లోని ఎల్‌స్టోవ్ గ్రామంలో జన్మించాడు. ఇతని జనన సంవత్సరము 1628, మాసము నవంబరు. తండ్రి వృత్తి ఊరూరు తిరిగి పాత్రలను బాగు చేసి కళాయివేయడం, కుమారుడైన బన్యన్ తండ్రి వృత్తినే అనుసరించాడు. పేదరికము వలన విద్యాభ్యాసాన్ని కొనసాగించలేక పోయాడు. తల్లిదండ్రులకు ఆర్థికంగ చేదోడు వాదోడుగా ఉండుటకై పాఠశాలకు కూడ క్రమముగ వెళ్ళ లేకపోయాడు. బాల్యం నుండి భక్తి హీనుడని పేరు మోసి, చెడ్డగుణాలైన దుర్భాషలు, అవిధేయత, అబద్దాలాడడము మొదలైనవి అలవరచుకొన్నాడు. అశాంతితో ఎల్లవేళల బాధ పడేవాడు. 16 సం॥ల ప్రాయములో సైన్యములో చేరాడు. తల్లి చెల్లి మరణము వలన సైన్యంలో కొనసాగ లేకపోయాడు. వీరి మరణముతో బన్యన్ జీవితము యింకా దుర్భరమైనది. ఆ సమయంలో యుద్ధానికి సైనికులను ఎన్నుకొని పంపసాగారు. యుద్ద రంగానికి వెళ్ళడానికి సిద్ధమయ్యే తరుణంలో బన్యన్ స్థానంలో యింకొక వ్యక్తిని ఎన్నుకోడము, పంపడము కూడ జరిగి పోయింది. ఇది యితనిని నిరాశకు గురిచేసింది. దేవుని కార్యాలు ఊహకు అందనివి బన్యన్ స్థానాన పంపబడిన వ్యక్తి శత్రువులచే మొదటి దినాన్నే యుద్ధరంగంలో హతమయ్యాడు. ఈ సంఘటన బన్యన్ హృదయాన్ని ఎంతో కలచివేసింది. దేవుడు తనను ఎందుకు మరణము నుండి తప్పించాడు? దుర్మార్గుడైన తనపై దేవునికి ఎందుకంత ప్రేమ? తాను మరణపు అంచుల వరకు వెళ్ళి వచ్చినట్లే. ఇక నుండి మంచివానిగా బ్రతకాలను కొన్నాడు. బన్యన్ తన స్వశక్తితో అది సాధించలేనను కొన్నాడు. ఇతనికి 19 సం॥ల వయస్సప్పుడు వివాహము జరిగింది. భార్య మంచి క్రైస్తవ విశ్వాసి ఆమెప్రోద్భలముతో అప్పుడప్పుడు గుడికి వెళ్ళేవాడు. జాన్ బన్యన్‌కు సంగీతమంటే ఎంతో ఆసక్తి. కాని సంగీత వాయిద్యాలు కొనుక్కొనే స్తోమత లేదు. మొదటి భార్య అతి పేదకుటుంబము నుండి వచ్చిన స్త్రీ. వీరువురికి నల్గురు సంతానము. ఈ నల్గురిలో ఒక కుమార్తెయైన మేరీ అంధురాలు. మొదటి భార్య మరణించిన తరువాత రెండవ భార్య ఎలీసబెతును వివాహము చేసికొన్నాడు. ఈమె యితనికి సువార్త పరిచర్యలో చేదోడువాదోడుగ ఉండేది. వీరువురికి యిద్దరు సంతానము. ఒకనాడు తనవృత్తి పరంగ పాత్రలు బాగు చేయడానికి రోడ్లపై తిరుగుతున్నప్పుడు ఒక దృశ్యము యితని కంట పడింది. ముగ్గురు స్త్రీలు క్రీస్తు సువార్తను ప్రకటించడము బన్యన్ చూసాడు. అక్కడనే కాసేపాగి విన్నాడు. ఇదే అతని జీవితాన్ని మార్చి వేసింది. ఇంటికి వెళ్ళిన జాన్ బన్యన్ బైబిలు గ్రంధాన్ని చదవడము ప్రారంభించాడు. చదివే కొలది ఎన్నో ఆత్మీయ సత్యాలను నేర్చుకొన్నాడు. తన పాప జీవితము కండ్లముందు కదలాడ సాగింది. అదే దినము యేసు ప్రభువుని తన స్వంత రక్షకునిగ అంగీకరించాడు. మార్టిన్ లూథర్ వ్రాసిన గ్రంధాలు చదవడము ద్వారా యితడు ఆత్మలో బలపడ్డాడు. ఇట్టి పరిస్థితులలో ఇతని భార్య మరణించడము తటస్థించింది. ఈ ఎడబాటు బన్యన్‌ను ఎంతో క్రుంగ తీసింది. ప్రభువే తనకు చివరి వరకు తోడని నిర్ణయించుకొని యింకను క్రీస్తుకు సమీపస్థుడయ్యాడు. బన్యన్ వ్యాపారము కూడ అభివృద్ధి చెందింది. ఆ సమయములో ఇంగ్లండులో సంఘ కాపరులు తప్ప యింకెవ్వరు సువార్తను బోధించరాదనే ఆజ్ఞను ప్రభుత్వము జారీ చేసింది. ఏ విధముగానైనా మన యేసు క్రీస్తు ప్రభువు మార్కు 16 ; 15 లో చెప్పిన మాట "సర్వ లోకమునకు వెళ్ళి సర్వసృష్టికి నా సువార్తను ప్రకటించుడి" ఈ ఆజ్ఞకు విధేయత చూపాలను కొన్నాడు. ఒక

దినము జాన్ బన్యన్ ఈ ఆజ్ఞను ఉల్లంఘించినందున అతనిని పట్టుకొని చెరసాలలో వేసిరి. మేజిస్ట్రేట్ తాను సువార్తను ప్రకటించనని చెప్పితే బన్యన్‌ను విడుదల చేస్తానన్నాడు. బన్యన్ దానికంగీకరించలేదు.

దీనిని బట్టి యితనికి 12 సం॥ల కారాగార శిక్ష విధింపబడినది. తానున్న కారాగారములో ఎంతో భయంకరమైన నేరాలు చేసిన నేరస్తులున్నారు. అట్టివారికి రక్షణ సువార్తను అందించి ప్రభువు ప్రేమను వారికి అర్ధమయేటట్లు చేసాడు. ప్రార్థనా గుంపులుగా ఏర్పరచి క్రమము తప్పకుండా వారితో ప్రార్థంచేవాడు. క్రీస్తు కొరకు నిందలు భరింపడముమేలను కొని సంతోషముతో చెరసాలలో గడిపేవాడు తన సమయాన్ని. కాని తన బిడ్డలు తల్లి లేనివారుగా పెరుగుతున్నారన్నది జ్ఞాపకము వచ్చి నప్పుడల్లా ఎంతో దుఖించేవాడు. జాన్ బన్యన్ చెరసాల నుండి ఎన్నో గొప్పగ్రంధాలు రచించెను. ఆయన రచించిన గ్రంధాలు ఈ దిగువన పేర్కొన బడినవి. ఇతడు విద్యావిహీనుడైనప్పటికి దర్శనములు ఆధారముగ, దైవశక్తితో యీ గ్రంధములను రచించెను.

1) యాత్రికుని ప్రయాణము 2) పరిశుద్ధ పోరాటము 3) క్రైస్తవనడత 4) దుష్టుని జీవమరణములు 5) తిన్నని వీధి 6) పరలోకపు పరిచారకుడు 7) ఫలించని అంజూరము 8) యెరూషలేము పాపికి రక్షణ 9) ఏబాలుగెరీజీము 10) త్రిత్వము – క్రైస్తవుడు 11) అవసరమైనదొక్కటే 12) చెఱలోని ధ్యానములు 13) దైవిక చిహ్నములు 14) నా విశ్వాసపు టొప్పుకోలు.

మొదట రెండు గ్రంధాలైన Pilgrims Progress, the Holy war అత్యంత ప్రసిద్ధి చెందినవి. ప్రతీ క్రైస్తవుడు చదవ తగిన గ్రంధాలు. చెఱసాల నుండి విడుదల పొందినపుడు అతని వయస్సు 45 సం॥లు. బెడ్ ఫోర్డులోని బాప్టిస్టు సంఘానికి పాస్టరుగా ఉండడానికి ఆయనకు ఆహ్వాన మొచ్చెను. ఆ సంఘానికి కాపరిగ 16 దీర్ఘ సంవత్సరాలు పని చేసెను. సంఘ కాపరిగా బాధ్యతలు నిర్వర్తించు కొంటూ బయట ప్రదేశాలకు వెళ్ళి సువార్త పరిచర్యను కొనసాగించేవాడు. యవ్వనులైన విద్యార్ధుల మధ్య కూడ సేవ చేసెను. తన సంఘస్థుల గృహాలను దర్శించి వారిని విశ్వాసములో బలపరిచేవాడు. అలుపెరుగ కుండా తన సంఘము కొరకు సంఘస్థుల కొరకు నిత్యము శ్రమించేవాడు. ఈ సేవా పరి చర్యలో తన ఆరోగ్యాన్ని కూడ లెక్క చేయలేదు. ఆగష్టు 31, 1688 వ సం॥ న లండనులో తన స్నేహితుడైన జాన్ స్టడ్‌విక్ గృహములో మరణించెను. బన్‌హిల్ ఫీల్డ్ అను స్థలమున లండను నగరము నందు యీయన భౌతికకాయము ఉంచబడెను. ఈ క్రమములోనే ఇహలోక యాత్ర చాలించి తాను అమితంగా ప్రేమించిన ప్రభువు సన్నిధికి చేరు కొన్నాడు.

జాన్ బన్యన్ భౌతికంగ లేకపోయినప్పటికి ఆయన రచించిన "యాత్రికుని ప్రయాణము" ఎంతో మంది క్రైస్తవులను ప్రభువు యొద్దకు నడిపించింది. బైబిలు తరువాత అత్యధిక భాషలలో (దాదాపు 130 భాషలలో) అనువాదము చేయబడిన గ్రంధమిదే. మొదటి ముద్రణ లోనే ఇంగ్లాండ్‌లో లక్ష పత్రులు అమ్ముడు పోయాయి. దేవుడు శక్తి సామర్ధ్యములు గల వ్యక్తుల కొరకు ఎదురు చూడడము లేదుకాని సంపూర్ణ సమర్పణ కల్గిన వ్యక్తుల కొరకు ఎదురు చూస్తున్నాడు. మన ప్రభువు సామన్య వ్యక్తుల ద్వారా అసమాన కార్యాలను చేయించ గలడు. అట్టి వ్యక్తులమగుటకు మనలను మనము సిద్ధ పరచుకోవాలి.

– శ్రీమతి భవానీ ప్రభాకర్

యెహోవాను స్తుతించుడి. నా ప్రాణమా, యెహోవాను స్తుతింపుము.

నా జీవతకాలమంతయు నేను యెహోవాను స్తుతించెదను.

నేను బ్రతుకుకాలమంతయు నా దేవుని కీర్తించెదను.

– కీర్తన 146

పరిశుద్ధ గ్రంధంలో స్త్రీల ప్రాధాన్యత

పరిశుద్ధ గ్రంధాన్ని బట్టి దేవుడీ ప్రపంచాన్ని విమోచించే ప్రక్రియలో స్త్రీల పాత్ర చరిత్రాత్మకంగా నిలిచింది. ఈ నేపధ్యంలో స్త్రీలు భగవంతుని సాధనాలయ్యారు. మంచయినా చెడయినా దేవుని ప్రనాళికలో స్త్రీలు కాలానుగుణంగా పయనించారు. ఇప్పుడు మనకు విపరీతంగా కనిపించే ఆనాటి సంస్కృతి, నాగరితలో వారెలా జీవించి ఉంటారో ఆలోచిస్తుంటే ఈనాటి పరిస్థితులకు పూర్తి విరుద్ధంగా ఉంటుంది. అందువల్ల వారి చరిత్ర, గుణశీలాలు నేటి ఆధునిక రీతుల కనుగుణంగా పరిశీలించడం ఎంత మాత్రం తగదు. ఆనాటి సాంప్రదాయాలకు కట్టుబడి దేవుని వాక్యం చొప్పున నడిచినప్పుడు, ఆయనను సేవించినప్పుడు సాంప్రదాయ పరిధిని కూడా దాటి ఊహించని విధంగా తమను తాము మలచుకున్నారు. దేశాల సంప్రదాయాలు వేరైనప్పటికి, వాటికతీతంగా మన మానవతా విలువల్ని, పరిస్థితుల్ని వారు పంచుకున్నారు. అందుచేత వారితో మన సంబంధాలు, మనోభావ పరంపరలు చాలా సహజంగా పెనవేసుకున్నాయి. వారి ఆలోచనలు, తలంపులు ఎంత లోతైనవో, ఎలాంటివో ఖచ్చితమైనవో మనకు తెలియక పోయినా మన ప్రతిస్పందనలతో నిశితమైన వీక్షణంతో ఊహించుకోవచ్చు. మరి ముఖ్యంగా వారి జీవతానుభవాలతో ప్రేరణను, దిశామార్గాన్ని పొందవచ్చు. వారి గురించి తెలిసుకోవాలంటే లేదా వివరాల్లోకి వెళ్లి మన సాహిత్య వాఙ్మయాల సరసన చేర్చాలంటే చాలా జాగ్రత్త తీసుకోవడం అవసరం.

పురుషాధిక్య సమాజంలో స్త్రీల ప్రభావం చాలా ఉందని పరిశు ద్ధ గ్రంథంలో చాలామంది స్త్రీలు ఉదాహరణగా నిలిచారు. ఇశ్రాయేలును రూపొందించిన పురుషుల్ని స్త్రీలే తీర్చి దిద్దడం మనకు తెలుస్తుంది. భార్యలుగా, తల్లులుగా, వారి పాత్ర ఎంతో సహాయకరంగా ఉంది. ఆదాముపై అవ్వ ప్రభావం చూపింది. అబ్రహాము పై శారా ప్రభావమెంతటిదో జగద్వితం. ఇస్సాకు జీవితాన్ని ఆమె తీర్చి దిద్దింది. ఇస్సాకుకు రెబ్కా సలహాలు సూచనలు

ఇచ్చింది. యాకోబును ప్రభావితం చేసింది. యాకోబు మనసునిండా రాహేలు ఆలోచన కలుగ జేసింది. యేసేపును ప్రభావితం చేసింది. ఇలా స్త్రీలు వ్యక్తిత్వాలు, ప్రాధాన్యతలు, ఆవేశాల వంటి గుణాలన్నీ ఇశ్రాయేలు D.N.A. లోనే పొందుపరచ బడ్డాయి. గృహజీవిత సంబంధంగా ఆమె నిర్వహించచన పాత్ర దేవుని నిబంధనలో పాలుపంచుకుంది. వ్యక్తిగతమైన అనుబంధంలో, ఆయన ప్రణళికలో కీలకమైన పాత్ర నిర్వహించింది. ఆయన చేసిన అద్భుతకార్యాలకు సాక్ష్యంగా నిలిచింది.

పరిశుద్ధ గ్రంధమంతటా వారి ముద్రలు, చేతలు కనిపిస్తూనే ఉంటాయి. వీరు సాధారణంగా కనిపిస్తూనే ఆసాధారణ పరిస్థితుల్ని కల్పించారు. వారి సందేహాలు, భయాలు, ఆనందహేలలు, ఆశానిరాశలు అన్ని ఆశ్చర్యకరంగా మనల్ని వెంటాడుతాయి. ప్రతి ఒక్క స్త్రీ ద్వారా ఏదో ఒక అసాధారణ కార్యం దేవుడు జరిపించాడు. అవ్వ అమాయకత్వం, బలహీనత ఊహించని పరిణామాన్ని, ఫలితాన్ని కలిగించింది. శారా సందేహం. అసహనం దేవుని అద్భుత కార్యాలకు నెలవయ్యాయి. ప్రత్యక్ష అనుభవం చవిచూసిన హాగరు బాధాకరమైన పరిస్థితుల్లో దేవుని దయను, కాపుదలను పొందింది. యోబు భార్య వేదన పడినా, భర్తను (ఒకవిధంగా కష్టాలకు కారణమయ్యాడని) పరుషంగా మాట్లాడినా దేవుడామెకు మళ్లీ చక్కటి జీవితాన్న అనుగ్రహించాడు.లేయా, భర్త ప్రేమను పొందలేక పోయినా కుటుంబలో కేంద్రంగా నిలిచి ఇశ్రాయేలు నిర్యాణానికి దోహదపడింది. యాకోబు ప్రియమైన భార్య రాహేలు పోటీతత్త్వం వంశం మొత్తాన్ని ప్రభావితం చేసింది. ఎస్తేరు చాతుర్యం, వివేకం, మరణానికైనా సిద్ధపడిన ధైర్యం, స్వజనులైన యూదారక్షణ గావించి మెస్సీయ అవతరణకున్న అవరోధాన్ని తొలగించింది.

అన్యదేశీయురాలైన రూతుకున్న ప్రేమ, నిజాయితీ, నిబద్ధత, ప్రభువైన క్రీస్తు వంశానికి కారణంగా నిలిచింది. నయోమి గౌరవం సమాజానికి ఆదర్శంగా మారింది. రాహాబు గణిక స్త్రీ. ప్రాణాలకు తెగించి వేగుల్ని, దాచిన సాహసం, నిజదేవుని నమ్మిన ఆమె అపారమైన విశ్వాసం కుటుంబ సభ్యులందరినీ జీవింప జేసింది.

మోషే తల్లి దేవుని పట్ల గల విశ్వాసాన్ననుసరించి రాజాజ్ఞకు భయపడకుండా మూడు నెలలు కుమారుడ్ని దాచింది. శిశువు దశలో అతడి తల్లి యోకెబెదు, అక్క, మోషేను దాచి రక్షించిన విధానంతో ఆ స్త్రీల సమయస్ఫూర్తి, వివేక చాతుర్యాలు వెల్లడయ్యాయి.

మిర్యాము అహరోను, మోషేల సోదరి. ప్రవక్త్రి. గీతరచయిత్రి. ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి నిర్గమించే సమయంలో సోదరులతో పాటు మిర్యాము కూడ వారిని నడిపిన నాయకురాలు (మికా 6:4)

దెబోరా న్యాయాధిపతి, యోధురాలు. వీర వనిత. ప్రవక్త్రి. యుద్ధ సమయంలో తాబోరు కొండ వద్దకు వెళ్లమని బారాకాను ఆమె ఆదేశించనపుడు "నీతోడు లేనిదే నేను వెళ్లనని" నిర్ద్వంద్వంగా చెప్పడం బట్టి ఆమె యుద్ధనైపుణ్యం రాజనీతి తెలియ జేయబడింది. (న్యాయా 4:4)

భార్యల సలహా: గొడ్రాలైన మానోహ భార్య కున్న విశ్వాసాన్ననుసరించి కుమారుని కన్నది. దేవుని కృపా కటాక్షాల విషయమై భర్తకామె చక్కని సలహా ఇచ్చింది. అంటే గృహ జీవితంలో స్త్రీలు తమ భర్తలకు తెలివైన సలహాదారులుగా ఉంటారని మానోహ భార్య ఉదాహరణగా ఉంది. (న్యాయా 13:2) షూనేము పట్టణ స్త్రీ ఎలీషాకోసం గదిని, భోజనాన్ని ఏర్పాటు చేసే విషయంలో భర్తకెంతో మంచి సలహ ఇచ్చింది. (2 రాజులు 4:8-10)

తల్లికిచ్చిన గౌరవం: సొలోమోను రాజైనపుడు తన తల్లి బత్షెబను అందరూ చూస్తు ఉండగా మహోన్నతంగా గౌరవించి ఘన పరిచాడు. ఆమె ఆయన వద్దకు వచ్చినపుడు అతడు లేచి నిల్చొని ఎదురుగా వచ్చి వంగి నమస్కరించాడు. ఆమె కోసం ఉన్నతాసనాన్ని ఏర్పరచి తన కుడి పార్శ్వంలో కూర్చుండ బెట్టాడు. ఆమె కూర్చున్న తరువాతే అతడు కూర్చున్నాడు. (1 రాజులు 2:19)

విశ్వాసంలో స్త్రీల సమానత్వం: శారా రాహాబులు పూర్తిగా విభిన్నమైన స్త్రీలు. ఇశ్రాయేలీయుల పితరుడైన అబ్రహాము భార్య శారా, సాధ్వీమణి, సతీమతల్లి. రాహాబు ఒక వేశ్యాంగన. కాని వీరిరువురు దేవునియందున్న విశ్వాసాన్ని బట్టి విశ్వాసులైన పురుషులతో పాటు పేర్కొనబడి స్మరింప బడ్డారు. (హెబ్రీ 11:11;31) అబ్రహాము, ఇస్సాకు, యాకోబుల వలె శారా, రెబ్కా, రాహేలు ప్రముఖంగా దర్శింప బడ్డారు.

అసాధారణ స్థితి: ఆదిమాత అవ్వ జీవితం అసాధారణంగా మొదలయింది. ఈమె పురాతన పడతి. పవిత్రమైన వనిత. స్త్రీ జాతికి ఒక మూర్తి మత్వం. కాని అమాయకత్వం, అవిధేయత, సాతానుకుయుక్తిలో పొందిన అపజయం వల్ల ఆమె పతన మైనా పరమతండ్రి వాటి నుండి విడుదల పొందించి అపారమైన కనికరాన్ని కురిపంచాడు. అమాయకత్వంలో పవిత్రంగా జీవించిన శాశ్వత స్థితికంటె పాపపు ప్రపంచంలో మనగడ సాగించిన ఆమె అశాశ్వత స్థితి మరింత ఆశీర్వాదం పొందింది.

పరిశుద్ధ గ్రంధ వివరణను బట్టి, ముఖ్యంగా పాత నిబంధనలోని స్త్రీలు ప్రముఖ పాత్రవహించారు. సాధారణ స్థితి నుండి ఆసాధారణ స్థితి కెదిగారు. వీరి యీ ఆసామాన్య స్థితి వారి సొంత గుణాల వల్ల సహజసిద్ధమైన అర్హతల వల్ల వచ్చిన దానికంటె వారు నమ్మి ఆరాధించిన బలవంతుడు, మహిమాన్వితుడు, శక్తిసంపన్నుడు, అద్భుతకరుడూ అయిన దేవుని వల్లనే వచ్చింది. శుద్ధి చేయబడిన వెండివలె వారు ప్రకాశించారు. దేవుని ధ్యేయాన్ని, ఆయన కార్యాలను నిర్వహించడం ద్వారా అసాధారణ స్త్రీలయ్యారు.

స్త్రీ సమానత: "దేవుని స్వరూపమందు పురుషుని గాను, స్త్రీని గాను వారిని సృజించెను" (ఆది 1:27) ఈ పరిశుద్ధ వాక్యాన్ని బట్టి పురుషుల వలె స్త్రీలు దేవుని ప్రతిబింబాలుగా సృజింప బడ్డారు. అవ్వ "ఆదామునకు సాటియైన సహాయము." స్త్రీ పురుషునికి సహాయకరంగా సృష్టించబడిందె కాని బానిసగనో,

ఆస్తిగనో, లేదా ఇంట్లో ఉండే ఒక పరికరంగానో సృష్టించబడలేదు. (ఆది 2: 20, 21).

ఆదిమ కాలంలోనే ప్రభువిచ్చిన పది ఆజ్ఞలలో తండ్రితో పాటు తల్లిని సన్మానించమని ఆదేశించారు. నాగరికతల్ని పురుషులేలుతున్న శతాబ్దాల్లో, ఆనాగరికమైన సంస్కృతిలో ఇనుప దండంతో స్త్రీలను గృహకార్యాలు చేయిస్తున్న దశలో, వారిని అతి హీనంగా చూస్తున్న కాలంలో దేవుడిచ్చిన ఆదేశం విప్లవాత్మకమైన తర్కంగా నిలిచింది.

స్త్రీ వలన కలిగే లాభం: "యెక్కువ బలహీనమైన ఘటమని భార్యను సన్మానించమన్నాడు." ప్రసంగి 9:9,10 వచనంలో భార్యగా స్త్రీ స్థానం గొప్పగా వర్ణించ బడింది. దేవుడిచ్చిన యీవ్యర్ధమైన ఆయుష్కాలం స్వల్పమే కాబట్టి ఆకాలమంతా భార్యతో సుఖంగా జీవించాలని చెబుతూ "ఈ బ్రదుకు నందు నీవు కష్టపడి చేసికొనిన దానియంతటికి అదే నీకు కలుగ లాభము" అని పురుషుని కష్టానికి, శ్రమకు దీనికంటె మించిన లాభం, ఓదార్పు, ప్రశాంతత ఏది లేదని, తెలివి, విజ్ఞానం, ఉపాయం మరేదీ ఉండదని ప్రకటించ బడింది.

శాస్త్రగ్రంధ విజ్ఞానం: పాత నిబంధన గ్రంథంలో స్త్రీ జ్ఞానానికి, వివేకానికి చిహ్నంగా చూవ బడింది. ఇశ్రాయేలీయులైన పురుషులతో పాటు స్త్రీలు కూడ బహిరంగ సమావేశాల్లో, ఆరాధనల్లో, విందుల్లో పాలుపంచుకున్నారు. (ద్వీతి 16:14; 8:2,3) పర్ణశాల పండుగల్లో కుమారులు, కుమార్తెలు, దాసులు, దాసీలు, తల్లిదండ్రులు, లేనివారు, విధవరాండ్రు అందరూ పాల్గొని సంతోషించాలని తెలియ జేయబడింది. స్త్రీ, పురుషులు కలిసిన సమాజమంతటి యెదుట ధర్మశాస్త్ర గ్రంధాన్ని చదివి వినిపించుచు వచ్చారని చెప్పడం వల్ల శాస్త్రగ్రంధ విజ్ఞానం ఆనాడే స్త్రీలకున్నట్లు విశదమయింది.

స్త్రీల పనితనం: భూమి యాజమాన్యం – వ్యాపార నిర్వహణ: స్త్రీలు భూమి యజమానులుగా ఉండేవారు (సంఖ్యా 27:8, సామెతలు 31:16) కుమారులు లేకుంటే తండ్రి మృతిచెందినపుడు అతడి ఆస్తిని భూస్వాస్థ్యాన్ని కుమార్తెలకు చెందేది. స్త్రీ తన పనికత్తెలకు బత్తెం ఏర్పరిచేది. ఇంటివారందరికీ భోజనం సిద్ధ పరిచేది. పొలాన్ని తీసికొని పాడి పంటలు చూచుకుంటు ఉండేది. తాను కూడబెట్టిన ద్రవ్యంలో ద్రాక్షతోటల్ని నాటించేది. నడికట్టు కట్టి నడుమును బలపర్చుకొనేది. చేతులతో బలంగా పనిచేసేది. వ్యాపార లాభాన్ని అనుభవంతో తెలిసికొనేది. నార బట్టలు నేయించి వర్తకుల కమ్మేది. ఇలా ఎన్నో కార్యలు సమర్ధవంతంగా నిర్వహించేది.

తల్లి ఉపదేశం: కేవలం తండ్రులే కాకుండా తల్లులు కూడ తమ బిడ్డలకు ఉపదేశించడం, బోధించడం ఉండేది. (సామెతలు 1:8; 6:20) కృపగల ఉపదేశాలు, విజ్ఞానం కలిగిన వాక్కులతో చేసేవారు. యోతాము తల్లి యెరూషా, యోతాము యెహోవా దృష్టికి నీతిగా ప్రవర్తించడానికి; తన తండ్రి ఉజ్జీయా నీతి మార్గాన్ని పూర్తిగా అనుసరించడానికి అతడి తల్లి ఉపదేశం కారణం.

మాతృ ప్రేమ: తండ్రి దృష్టికి కుమారుడు కేవలం కుమారుడు. కాని తల్లి దృష్టికి మాత్రం అతడు సుకుమారుడు. తల్లికి ఎంత మంది బిడ్డలున్నప్పటికి ప్రతిబిడ్డను తన ఏకైక సంతానంగా చూస్తుంది. ఎంత పెద్దవాడయినా, వృద్ధుడైనా తల్లికి వాడు పసివాడే. అందుకే "నాతల్లి దృష్టికి నేను సుకుమారుడనై, యేక కుమారుడనై యుంటినని" సొలొమోను తల్లి ప్రేమను తలంచాడు. (సామె 4:3).

సొలొమోను తల్లి బత్షెబ. ఆమె జీవితం ప్రారంభ దశలో విషాదమయం. రాజైన దావీదు ఆజ్ఞను తలవంచక, లొంగిపోక తప్పలేదు. ఆమెకు గత్యంతరం వేరే లేదు. తనను చెరచిన వాని బిడ్డను కడుపున మోసింది. అతడి వల్ల తాను గర్భవతినయ్యానని చెప్పడానికామె ఎంతగా భీతిల్లిందో తెలియదు. యుద్ధరంగంలో భర్త చనిపోతే కుళ్లి కుళ్లి ఏడ్చింది. అంగలార్చింది. దావీదే తన భర్తను చంపించాడని ఆమెకు తెలియదు. దావీదు వ్యభిచారంతో, పుట్టిన బిడ్డను కూడ పోగొట్టుకుంది. తన తప్పు, ప్రమేయం

ఏదీ లేకుండానే విధి వంచితురాలైన బత్షెబ ఓ అమాయకురాలిగా జీవితం ప్రారంభించి పరిస్థితుల మూలంగా బలాన్ని శక్తిని పొందింది. తన కుమారుడైన సొలొమోనుకు దావీదు సింహాసనం, వారసత్వం లభింప జేయడానికి తగిన చాతుర్యం ప్రదర్శించే నేర్పరిగా రూపాంతరం చెందింది. రాజ్య వారసత్వంలో ఎదురైన అడ్డంకులన్నీ తొలగించిన రాజకీయ చతురమతిగా మారింది. కుమారుని ప్రేమను, మన్ననను అమితంగా అందుకుంది. దేవుని ఆదరణను, ఆశీర్వాదాన్ని పొందింది.

ఇలా ఎందరో స్త్రీలు వారి వివేచన,యుక్తి, జీవిత నేపధ్యం సాధారణమే అయినా దేవుడు వారి నెన్నుకొని అసాధారణంగా తీర్చి దిద్దాడు. ఆయన విశ్వాసంలో వారు జీవించారు. క్రీస్తు ప్రభువు శిష్యులు కూడ అతి సామాన్యులు. దేవుని సువార్త బోధలో తమ జీవిత కాలం గడిపినందువల్ల ఆయన మహిమాతిశయం వల్ల గుర్తించతగిన శక్తి ప్రభావాలు కలిగిన వారయ్యారు. దేవుడు వారి నెన్నుకొన్న సాధారణ స్థితినుండి అసామాన్య స్థితి కెదిగారు.

క్రొత్త నిబంధనలో స్త్రీలకెంతో ప్రాధాన్యాన్ని ప్రభువైన క్రీస్తు, ఆయన శిష్యులు కలిగించారు.

స్త్రీ పురుషనికి మహిమ, కిరీటం: స్త్రీకి పురుషుడు శిరస్సు వంటి వాడని, స్త్రీ తన పెనిమిటికి కిరీటం వంటిదని బోధింప బడింది. "స్త్రీ పురుషునికి మహిమయై యున్నది." "ప్రభువునందు స్త్రీకి వేరుగా పురుషుడు లేడు. పురుషునికి వేరుగా స్త్రీ లేదు." (1 కొరంథీ 11:7-11). చర్చి సంఘం ప్రభువుకు వధువుగా చెప్పబడింది. స్త్రీలు గృహానికి యజమానులుగా పురుషుడు చర్చికి నాయకుడుగా ఉండాలని బోధించ బడింది. "బలహీన మైన ఘటం" కాబట్టి భార్యను సన్మానించాలని ప్రభువు పలికాడు.

"స్వస్థ బుద్ధి కలిగి విశ్వాస ప్రేమ పరిశుద్ధతలయందు నిలకడగా ఉండిన యెడల శిశు ప్రసూతి ద్వారా ఆమె రక్షింపబడునని" పరిశుద్ధ వాక్యం (అవ్వ అలాగే రక్షింప బడింది). స్త్రీలు రెండో తరగతికి చెందరు. పురుషుల వలె పురుషులతో సమానంగా మొదటి తరగతికి చెందిన వారని తెలియజేయబడింది. "యూదుడని లేదు గ్రీసుదేశస్తుడని లేదు. దాసుడని లేదు, స్వతంత్రుడని లేదు. పురుషుడని, స్త్రీ అని లేదు. యేసు క్రీస్తునందు మీరందరు ఏకముగా ఉన్నారని" పలికిన వచనాల్లో స్త్రీ పురుషుల సమానత ఉంది (గలతీ 3:28).

పరిశుద్ధ గ్రంథం స్త్రీని స్త్రీగా గౌరవించింది. స్త్రీకున్న శక్తి యుక్తుల్ని బట్టి, స్త్రీగా ఆమె సాధించ వలసిన దానిని బట్టి స్త్రీ పరంగా కొనియాడింది. స్త్రీల కుండే తెలివి, జ్ఞానం, ప్రతిభ, ధీశక్తి, ప్రజ్ఞ, సామర్థ్యం వంటి విలువల్ని పరిశుద్ధ గ్రంధమేమాత్రం తగ్గించ లేదు. ఆమె భక్తి విశ్వాసాల ఘనతను ఏ మాత్రం నిరుత్సాహ పరచలేదు.

ఔన్నత్యం:- కెరీర్‌ని బట్టి ఉండదు. క్యారెక్టరును బట్టి ఉంటుంది.

స్త్రీల ఔన్నత్యం చెప్పేటపుడు వారి స్త్రీత్వం లోని వాస్తవికత చెప్పడం తప్పదు. స్త్రీ ఔన్నత్యం వారి కెరీర్‌ని బట్టి కాక క్యారెక్టర్‌ని బట్టి గ్రంథం విడమరచింది. అనగా వారి ఉపాధి. సంపాదన బట్టి కాక వారి గుణసంపదను బట్టి, దేవుని యందున్న విశ్వాసాన్ని బట్టి వివరించింది. పరిశుద్ధ గ్రంథంలో స్త్రీలందరి కిచ్చిన సందేశం స్త్రీ పురుష సమానత్వం కంటె నిజమైన స్త్రీత్వ ఔన్నత్యాన్ని, ఆధిక్యాన్ని గూర్చి ఇవ్వబడింది.

స్త్రీ సౌందర్యం బాహ్యమైన అలంకరణలతో ఉండదని (కేశాల అమరిక, నగల ధారణ, వస్త్రాలంకరణ, పట్టు పీతాంబరాల ధగధగలు) అసలైన అందం హృదయంలో, అంతర్గతంగా దాగి ఉంటుందని తెలియజేయ బడింది. (1 పేతురు 3:3) దైవత్వం, మంచితనం అనేవి స్త్రీ సౌందర్యానికి అసలైన కొలబద్దలని నుడివింది. బయటకు కనుపించే కృత్రిమ అలంకారాలు కావని బోధించింది. (1 తిమోతి 2: 9-10).

అన్య మతస్తులు, అనాగరిక సమాజం నుండి వచ్చిన

స్త్రీలు ధరించే ఆభరణాలు, జడల అల్లిక, కృత్రిమ సౌందర్య సాధనాలు అన్నీ కేవలం వారి సహజ సౌందర్యాన్ని, పాడుచేసి కనపడకుండా చేయడానికే నాటి పురుష సమాజం బలవంతంగా వాటిని ధరింపజేశారన్న భావం ఉంది.

క్రొత్త నిబంధనలో ప్రభువు స్త్రీలకిచ్చిన ప్రాధాన్యత, గౌరవం చాలా ఉంది. ప్రభువైన క్రీస్తుకు శిష్యులతో పాటు అనేక మంది స్త్రీలు శిష్యురాండ్రుగా ఉన్నారు. (లూకా 8:1-3) క్రొత్త నిబంధనలో మనకు కనిపించే స్త్రీలు అతి సామాన్యులు. ఒకరకంగా తక్కువ జాతి స్త్రీలు. సమరయ స్త్రీకి అసలు పేరు లేదు. అంటరాని స్త్రీ అయిన ఆమెను తనకు దాహంగా ఉందని నీళ్లిమ్మని ప్రభువడిగారు. ఆ రొజుల్లో అస్పృశ్యుల్ని ఇలా అడగడం విప్లవాత్మకమైన విషయం. నాటి సమాజానికి నిషిద్ధం. అలాంటి సమరయ స్త్రీకి మొట్టమొదటగా “తానే మెస్సీయ” నని ప్రభువు స్వయంగా చెప్పారు. జీవ జలాన్ని గురించి, ఆత్మతోను, సత్యంతోను ఆత్మరూపుడైన దేవుని ఆరాధన గురించి ఆమెకు బోధించాడు. (యెహాను 4:7-23).

ఎవ్వరూ ఆదరించని, అంటరాని స్త్రీ పన్నెండు సంవత్సరాల నుండి రక్తస్రావ రోగిగా ఉంది. ఆయన యందుగల విశ్వాస ఆమెకు స్వస్థత కలిగించింది. (మత్తయి 9:20) విశ్వాసంతో ఆయన వస్త్రాన్ని తాకి బాగుపడింది.

ఒక పాపాత్మురాలైన స్త్రీ (యేసు పరిసయ్యుని ఇంట భోజనానికి కూర్చున్నపుడు) ఆయన వద్దకు వచ్చి మితిలేని భయభక్తులతో అపారమైన విశ్వాసంతో ఆయన పాదాల వద్ద నిలబడి తన కేశాలతో పాదాలు తుడిచి, పాదాలకు అత్తరు పూసి ఆ దివ్యమైన పాదాలు ముద్దుపెట్టుకున్నపుడు ఆ పరిసయ్యుడు ఈమె ఎవతెయో, ఎటువంటిదో ఎరిగి యుండి కూడ ఆమెను ఆదిరించెనని మనస్సులో ఈసడించుకున్నాడు. ప్రభువు పరిసయ్యుడైన సీమోనుతో పాపాత్మురాలైన స్త్రీ హృదయం ఎంత ప్రేమ పూరితమో, పవిత్రమో తెలిసివచ్చే విధంగా బోధించాడు. “నీ విశ్వాసం నిన్ను రక్షించెను. అమ్మా! సమాధానం కలదానివై వెళ్లుమని చెప్పాడు. (లూకా 7:36-50).

ఒక్కగానొక్క కుమారుడు చనిపోగా రోదిస్తున్న ఒక పేద విధవరాలుపై ప్రభువు కనికరపడి, ఏడ్వవద్దని చెప్పి, శవాన్ని మోసికొని పోయే పాడెను ముట్టి “లెమ్మని” తట్టిలేపగా ఆ కుమారుడు బ్రతికి లేచి కూర్చుండి మాట్లాడాడు. ఆయన అతనిని అతని తల్లికి అప్పగించాడు (లూకా 7:12-16).

ప్రజలు, వ్యభిచారి అయిన స్త్రీని రాళ్లు రువ్వి చంపే ప్రయత్నం చేస్తున్నపుడు వారితో మీలో పాపం లేని వాడు మొదటగా ఆమె మీద రాయి వేయవచ్చునని ప్రభువు చెప్పగా, వారది విని ఒకని వెంట ఒకడు బయటకు వెళ్లారు. ఆమెనా రకంగా రక్షించిన ప్రభువు అమ్మా! “నేను కూడ నీకు శిక్ష విధింపను. ఇక మీదట పాపం చేయవద్దని” బోధించాడు. (యోహాను 8:2-11).

ఈ విధంగా అస్పృశ్యులూ, పాపాత్ములూ అయిన స్త్రీలందరికి ప్రభువెంతో గౌరవ మిచ్చారు. వారి బిడ్డల్ని ఆశీర్వదించారు. వారి చనిపోయిన బిడ్డల్ని బ్రతికించారు. వార పాపాలకు క్షమించాడు. వారి గౌరవ ప్రతిష్టల్ని పునర్ధరించాడు.

హన్న ఒక విధవరాలు. వృద్ధురాలు. అస్పష్టంగా చూడబడిన స్త్రీ. అలంకార ప్రాయంగా ఈమె పరిచయం ఉంది. ఈ కొద్ది పరిచయంలోనే ఆమె ఔన్నత్యం నిండుగా విరబూసింది. ఈమె ఒక ప్రవక్త్రి. ఆమె భర్తతో ఏడేండ్లు కాపురం చేసింది. భర్త మరణించడంతో 84 సంవత్సరాల పాటు విధవరాలిగా ఉంది. దేవాలయాన్ని విడువక నిరంతరం ఉపవాస ప్రార్థనలతో రేయింబగళ్లు సేవ చేసింది. ప్రభువును ఆలయంలో చూసి కొనియాడింది. యెరూషలేములో విమోచన కొరకు కనిపెట్టుకొని ఉన్నవారిలో ఆమె కూడ ఉంది. (లూకా 2:37-38). ఇలా విశ్వాస జీవితంలో వికసించిన పద్మం ప్రవక్త్రి హన్న.

దొర్కా (తబితా):- ఈమె చేసిన సత్క్రియలు,

ధర్మకార్యాల వల్ల బ్రతికింప బడింది. చనిపోయిన ఆమెను మరల బ్రతికించడం ఆమె జీవించిన విశ్వాస జీవితం వల్ల. ఆమె చేసిన సత్క్రియలు, ధర్మకార్యాలు, దయా బాహుళ్యం వల్లనే పేతురు దొర్కాను బ్రతికించాడు. దొర్కా పరిశుద్ధురాలిగా జీవించినందువల్ల ఆమెను సజీవురాలిని చేసి, లేవనెత్తి, పరిశుద్ధురాండ్రయిన విధవ రాండ్రను పిలచి, వారికామెను దయతో అప్పగించాడు. (అపొస్త 9:36-41).

తిమోతి అవ్వ లోయి:- (Lois) "ఒక తరము వారు మరియొక తరము వారి యెదుట నీ క్రియలను కొనియాడుదురు. నీ పరాక్రమ క్రియలను తెలియ జేయుదురు." (కీర్తన 145:4). దేవునియందలి విశ్వాసం మొదట అతడి అవ్వ లోయిని, ఆమె ద్వారా ఆమె కుమార్తె యునేకేకు సంక్రమించింది. పాత తరం అవ్వలు క్రొత్త తరం యువకులకు దైవ భక్తి, దేవుని యందు విశ్వాసం కలిగించడంలో, వెలుగు మార్గం చూపించడంలో టూర్చ్‌బైట్‌గా ఉంటారని తిమోతి అవ్వ, లోయి మనకొక్క ఉదాహరణ. నిరంతరం అమ్మమ్మ లోయి, యెహోవా దేవుని మహిమను, కార్యాలను కొనియాడుతూ తిమోతికి బోధించినందు వల్ల, అతడి పసితనం నుండి దేవుని ఘనతను, ఆయన నామాన్ని జోలపాటల్లో స్తుతించినందు వల్ల తిమోతికి దేవుని యందు విశ్వాసం హెచ్చింప బడింది. ఇదే విశ్వాసం కుమార్తె యునీకేలోను గాఢంగా నాటింది.

తిమోతి తల్లి యునీకే:- ఆ రోజుల్లో చాలమందికి అర్థంకాని ప్రభువునందలి విశ్వాసాన్ని తల్లి యునీకే కుమారునిలో పాదుకొల్పింది. క్రీస్తు గురించిన నూతన నిబంధన సారాంశాన్ని కుమారునితో పాటు తాను కూడ హృదయంలో పంచుకుంది. ఆమె అలా కుమారునికి నేర్పడానికి కారణం ఆమె తల్లి లోయి. తిమోతి తండ్రి ఎవరో తెలియజేయబడలేదు కాని తల్లిని గురించిన ప్రశంస చాలా గొప్పగా ఉంది. తిమోతి తండ్రి అన్యదేశీయుడు. అవిశ్వాసి. కుమారుని బాధ్యతను అతడి భార్య (యూదురాలు) యునీకేకు, ఆమె తల్లి లోయికి వదిలేశాడు. యునీకే తిమోతిని లుస్త్రలో పెంచింది. (2 తిమోతి 1:5) వచనాల ప్రకారం చూస్తే యునీకే అవిశ్వాసియైన భర్తతో జీవితం కొనసాగిస్తూనే తన కుమారుని క్రైస్తవ విశ్వాస మార్గంలో నడవడం నేర్పింది. భర్త చేత బహిష్కరింప బడకుండానే కుమారునిలో భక్తి విశ్వాసాలు నిడించింది.

ఒక క్రైస్తవ విశ్వాసురాలు అవిశ్వాసియైన భర్తను వివాహమాడి జీవితాన్ని సమతూకంలో నడిపిన ఆదర్శం స్త్రీ జాతికొక ప్రేరణ. అవిశ్వాసియైన భర్తను గౌరవిస్తూనే, జీవత భాగస్వామిగా ఉంటూనే భక్తురాలైన తల్లిగా దేవుని వాక్యాన్ని కుమారునిలో నాటడం ఎంతో ప్రశంసనీయం.

మార్త మరియలు:- అనేకమైన పనులను గూర్చి విచారిస్తూ తొందర పడడం కంటె దేవుని బోధలు వినడం మేలైన భాగ్యమని మార్త మరియల ద్వారా ఉపదేశింప బడింది. మార్త ప్రభువును ఇంట చేర్చుకొని ఆయనకు, ఆయన పరివారానికి భోజనం సిద్ధపరచడం గొప్పకార్యం అయినా అక్కకు సాయం చేయకుండా మరియ ప్రభువు పాదాల వద్ద కూర్చుని ఆయన బోధలు వినడం అంతకంటె ఉత్తమమైనదని, అదే అవసరమైనదని, తొలగించలేని ఆశీర్వాదమని ప్రభువు తెలిపారు. భోజన వసతులు, మిగితా పనులు వాయిదా వేసుకోవచ్చు కాని దేవుని వాక్కులు, ఆశీర్వాదాలు తొలగించేవి, వాయిదా వేసేవి కావని బోధింప బడింది. ఈ ఇద్దరు స్త్రీల ద్వారా ఏది ముందు? ఏది వెనుక? అనే నీతి వెలువడింది. ఏది ప్రధానం, ఏది అప్రధానం అనేది తెలిసి వచ్చింది.

తొలి చర్చి సంఘాల మినిస్ట్రీలో స్త్రీలకు అధిక ప్రాధాన్యత కనిపిస్తుంది. (అపొ 12:12-15) "ప్రభువు నందు స్త్రీకి వేరుగా పురుషుడు లేడు. పురుషునికి వేరుగా స్త్రీ లేదు. స్త్రీ పురుషుని నుండి ఏలాగు కలిగెనో అలాగే పురుషుడు స్త్రీ మూలముగా కలిగెను" ఈ పరిశుద్ధ వచనాలను బట్టి స్త్రీ స్థానం పురుషునికంటె ఏ మాత్రం తక్కువ కాదని అపొస్తలుడైన పౌలు పలికాడు (1 కొరంథి 11:12).

ఈ సందర్భంలో స్త్రీల తలమీద మనుకును గురించిన ఒక సందేహం కూడ ఉంది. పౌలు మహాశయుడు పలికినట్లు తల మీద ముసుకు తప్పని సరిగా ఉండాలా!! ఎందుకని? అనే మిమాంస చాలా మందికి ఉండొచ్చు.

మధ్యతూర్పు దేశాల్లో నేటికీ ఉన్న ముసుగు విధానం, ఆడవాళ్లు మౌనంగా ఉంగాలన్న ఆంక్ష ఆనాడు లేదని తెలునన్తాంది. అబ్రహాము ఐగుప్తులో చేరినప్పుడు ఐగుప్తీయులందరు శారాను చూచి గొప్ప సౌందర్యవతిగా పొగిడారు. ఫరో ఆమెను, ఆమె సౌందర్యాన్ని బట్టి అబ్రహాముకు మేలు చేశాడు. (ఆది 12:14) రిబ్కా బావినీళ్ల కోసం వచ్చినపుడు అబ్రహాము దాసుడామెను చూడడం, ఆమె అతనికి, అతడి ఒంటెలకు సమృద్ధిగా నీళ్లివ్వడం, అతడామెను తేరి చూడడం జరిగింది. రిబ్కా, అబ్రాహాము కుమారుడైన ఇస్సాకు కు తగిన వధువుగా తలంచి తన యజమాని దేవుడైన యెహోవాను స్తుతించాడు. పురాతన కాలంలో ముసుగు విధానం లేనట్లు ఈ రెండు సందర్భాలు తెతియజేయడమే కాక చాలా సందర్భాల్లో రుజువయింది.

కాని నాటి సమాజంలోని పరిస్థితులను బట్టి పౌలు (1 కొరంథి 11:11-15; 1 తిమోతి 2:9-13) వచనాలలో స్త్రీల గురించి కొంత వ్యతిరేకంగా మాట్లాడి ఉండడానికి కారణాలు కొన్ని దోహదం చేసి ఉంటాయి. ఆ వ్యతిరేకత నాటి ఆచార సంప్రదాయాలను బట్టి, కొందరి ప్రవర్తనను బట్టి వచ్చిందని భావించాలి. ఇలా తలంచని కొందరు విమర్శకులు పరిశుద్ధుడైన పౌలును పురుషాహంకారిగా చిత్రించారు. కాని ఆయన స్త్రీలనెంతో గౌరవించినట్లుగా ఎన్నో ఉదాహరణలు చూపవచ్చు. స్త్రీలు సువార్త పనిలో ప్రయాసపడి పని చేశారని వారికి సహాయం చేయాలని యుకొదియను, సుంటకేనును పౌలు బతిమాలు కున్నాడు. క్రొత్త నిబంధన చర్చి ప్రారంభమైనపుడు, ముఖ్యులైన శిష్యులతో స్త్రీలు కూడ ఉండి ప్రార్థించారు.

"కొందరు త్రోవనుండి తొలిగి పోయి సాతానును వెంబడించి, ఇంటింట తిరుగులాడుతూ, ఆడరాని మాటలాడుతూ, వదరు బోతు జోలికి పోవువారై నందున" వారి గురించి చెప్పిన యీ విరుద్ధ వచనాలు కొందరు స్త్రీలకే పరిమితమైనవి కాని అందరికీ కాదు.

నిజానికి పౌలు స్త్రీల నెంతో గౌరవించినట్లు చాలా రుజువులున్నాయి. రోమా 16:1-6; 2 తిమోతి 1:5 వచనాల ప్రకారం స్త్రీలకున్న విశ్వాసాన్ని, దానగుణాన్ని ఆయన బహుగా ప్రశంసించారు. కేంక్రేయలో సంఘ పరిచారకురాలైన ఫీబేను తలంచి ఆమెకు సహాయం చేయాలని కోరాడు. తనకే కాక అనేకులకు ఆమె సహాయురాలై ఉందని పౌలు కృతజ్ఞతతో పలికాడు.

తనకు జతపనివారుగా ఉన్న అకులకు అతని భార్య ప్రిస్కిల్లకు కూడ అనేక వందనాలర్పించాడు. తిమోతి అవ్వను, తల్లి యునీకేను తలంచి వారిద్దరు తిమోతిని దేవుని విశ్వాసంలో పెంచినందుకు స్తుతించాడు. అనాథలైన స్త్రీలకు, అక్కచెల్లెండ్రను పూర్ణ పవిత్రతతో చూడమన్నాడు. "యౌవన స్త్రీలు వివాహం చేసికొని పిల్లలను కని గృహావరిపాలన చేయాలని, విరోధులు నిందించే అవకాశమీయకుంగా చరించాలని" నీతి బోధ చేశాడు.

ఏదైనా విమర్శించేటపుడు నాటి పరిస్థితుల్ని, ఆచార వ్యవహారాలను, ప్రవర్తించే తీరు తెన్నుల్ని క్షుణ్ణంగా పరిశీలించ వలసి ఉంటుంది. సాంప్రదాయాన్ని దాటిన కొరింథీయుల్ని స్త్రీ పురుష భేదం లేకుండా ఆయన ఖండించాడు. నీతిని బోధించాడు. దేవునిలో విశ్వాసంగా జీవించమని పదేపదే బ్రతిమాలాడు. ఆత్మమూల మైన బుద్ధి వాక్యాలను ప్రకటించాడు.

క్రొత్త నిబంధనలో ఒక గ్రంథం (పత్రిక) స్త్రీని ఉద్దేశించి వ్రాయ బడింది. యోహాను వ్రాసిన రెండవ పత్రిక "ఏర్పరచ బడినదైన అమ్మగారికి, ఆమె బిడ్డలకు శుభమని చెప్పి" వ్రాయ బడింది. ఈమెగారు యోహాను వలెనే "సత్యప్రేమలు" కలిగియుండి తన బిడ్డల్ని కూడ సత్యమును అనుసరించి నడిపి నందుకు" అనందించి ఆమెను గొప్పగా ప్రశంసించాడు.

66 గ్రంధాలున్న పరిశుద్ధ గ్రంథంలో రెండు గ్రంధాలు స్త్రీల పేరున ప్రధాన శీర్షికలుగా వ్రాయబడడం బట్టి, స్త్రీల కిచ్చిన ప్రాధాన్యత విశదమయింది. అవి రూతు, ఎస్తేరు గ్రంధాలు. నిషేధింపబడిన మోయాబు సమాజం నుండి వచ్చిన రూతు ఇశ్రాయేలీయుని వివాహమాడి క్రీస్తు వంశాబివృద్ధికి కారణమయితే, యూదా వంశాంకురమైన ఎస్తేరు అన్యదేవతారాధకుడైన అహష్వేరోషును వివాహమాడి ప్రభువైన క్రీస్తు జన్మకు కలిగిన అడ్డంకులన్నీ తొలగించింది. ఈ ఇద్దరు స్త్రీలు, మంచితనం, ప్రేమాభిమానాలు, నిజాయితీ, నిబద్ధత, వివేకం, తెగువ, సాహసం వంటి గుణాలతో స్త్రీల వ్యక్తిత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు.

ఇశ్రాయేలు జనమని, అన్యజనులని భేదంలేక అన్ని సమాజాల వారికి ఆయన ప్రభువు. ప్రభువు అందరివాడు. నమ్మకం, విశ్వాసం కలిగి ఉండే ఏ సమాజంనుండి వచ్చినా ప్రభువు దీవించి అభివృద్ధి పరిచేవాడని 'రూతు' మూలంగా; విశదమయింది. చెరపట్టబడి అన్యదేశానికి వచ్చినా, తల్లిదండ్రులు లేని అనాధ, నిరుపేద స్త్రీని మహారాణిని చేసి గొప్ప స్థానంలో నిలబెట్ట గలడని 'ఏస్తేరు' ద్వారా తెలియ జేయ బడింది.

ఇలా ఎందరో స్త్రీలు పరిశుద్ధ గ్రంథంలో దేవుని లక్ష్యానికి, ప్రయోజనానికి సాధానాలయ్యారు. ఆయన ధ్యేయాన్ని నెరవేర్చారు. పరిశుద్ధ గ్రంధాన్ని ప్రకాశమానం చేసిన ముఖ్యస్త్రీలందరిలో మనందరికి తల్లిగా ఆదిదేవుడు సృష్టించిన అవ్వను, ఆదేవదేవునికే జన్మనిచ్చిన తల్లి మరియను ఇంచుక వివరించడం సమంజసం.

ఆదిమాత అవ్వ

అవ్వ అంటే అర్థం అమ్మ. భారతీయుల ఇతిహాసం మహాభారతం, ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదం, అనే నాలుగు వేదాలతో పాటు మహాభారతం పంచమ వేదంగ ప్రసిద్ధి చెందింది. ఇందులో కురువృద్ధుడైన భీష్ముడు ద్రౌపదిని (మనుమరాలిని) అమ్మా అని సంబోధించడానికి బదులు అవ్వా అని పిలవడం బట్టి అవ్వ అమ్మగా సంభావింప బడింది. ఆరకంగా అవ్వ ఆది మాతగా, లోకమాతగా భక్తుల నీరాజనమందు కుంటున్నది. (సంస్కృతంలో తాతా అంటే తండ్రీ అని అర్థం).

ఆంగ్ల భాషలో అవ్వ పేరు Eve.

Eve **అంటే అర్థం** Smooth **(మృదువైన)**; Calm **(నెమ్మదిఐన)**; Tranquil **(ప్రశాంత పూరితమైన). ఇన్ని మంచి గుణాలతో భాసిల్లడం బట్టి అవ్వ సార్థక నామధేయురాలయ్యింది.**

Eve **అనే పదం ఒకటీ రెండక్షరాల కలయికతో మరిన్ని శ్రేష్ఠమైన గుణాలతో అలరారుతుంది.**

Even	=	not varying **(మార్పులేని)**; constant **(స్థిరమైన)**;
	=	indeed **(నిజమైన)**; exact **(ఖచ్చితమైన)**
	=	just **(న్యాయమైన)**; pure **(పరిశుద్ధమైన)**
Event	=	celebration, **(మహోత్సవం, ప్రఖ్యాతం, శుభప్రదం)**
Ever	=	**శాశ్వతమైన**
Every	=	**ప్రతియొక్క**
Evening	=	**ప్రశాంతతకూ, విశ్రాంతికీ, ఉపశమనానికీ** (relief) **నెలవైన సాయం సమయం.**

నిశితంగా పరిశీలించ గలిగితే పైన పేర్కొన్న విశిష్టార్థాలన్నీ అవ్వ గుణశీలాలు గానే రూపుదిద్దుకున్నట్టుగా ఉంటాయి. ఈ తల్లి పరిశుద్ధత, దేవుని ఆత్మ ఆమెలో నిండించడం ద్వారా రుజువయింది. ఆమె మృదుత్వం, నెమ్మదితనం, అమాయకత్వం సర్పం ఉచ్చులో సులభంగా పడడం బట్టి విశదమయింది. ప్రతి ఒక్కరి తల్లిగా,

లోకమాతగా ఆమె శాశ్వతత్వం పొందింది. సాతాను మూలంగా కలిగిన అవిధేయతకు శిక్షగా దేవునిచేత శపించ బడినప్పటికి శాపం నుండి పునురుద్ధరింప బడి శిశు ప్రసూతి ద్వారా సంరక్షింప బడింది. న్యాయపరంగా ధర్మబద్ధంగా జీవించింది. ఆదాముతో స్థిరమైన జీవితాన్ని (మార్పు లేని) కొనసాగించింది. నేలను సేద్యం చేసి, పంటలు పండించి ఇంటికి వచ్చిన భర్త శ్రమకు, కష్టానికి సాంత్వనం, ఉపశమనం కలిగించింది. ఆదాము బిడ్డలకు తల్లిగా ప్రేముడితో పెంచింది. బిడ్డను కన్న ప్రతిసారి "యెహోవా దయవలన నేనొక మనుష్యుని సంపాదించు కొన్నానని" (ఆది 4:1) "హేబెలునకు ప్రతిగా దేవుడు నాకు మరియొక సంతానమును నియమించెనని" యెహోవా దేవుని కొనియాడింది. ఆదాము దేవుని స్తుతించి నట్లు గ్రంథంలో కనుపించదు కాని అవ్వ స్తుతి స్పష్టంగా ఉంది. దేవుని నామం జపించడం ద్వారా, ఆయన దయ చేసిన కృపను, ఈవిని, గుర్తించడం ద్వారా యెహోవా పేరున ప్రార్థన ప్రారంభమయింది. అవ్వ చేసిన దైవస్తుతి తరతరాల ప్రార్థనకు, ఆరాధానకు మూల కారణమయింది.

ఆదాము మట్టినుంది సృష్టించబడితే అవ్వ సజీవమైన మానవుని శరీరం నుండి, గట్టి ఎముకతో సృష్టింప బడింది. అద్భుతమైన దేవుని చేతి పనితనం నుండి ఆదాము రాగా అవ్వ ఆయన రూపొందించిన సజీవ శిల్ప కళాఖండం. ముస్లిం సమాజంలో అవ్వ గురించిన కథనం ఒకటుంది. సృష్టిలో భగవంతుడేర్పరచిన సమస్త సౌందర్యాన్ని మూడు భాగాలు చేసి రెండు భాగాలు అవ్వకు, మిగిలిన ఒక్క భాగాన్ని స్త్రీలందరికి పంచాడట. ఊహలు, కథనాలు ఏవైనా నిజానికి అవ్వ సౌందర్యం అసమానమైనది. ఆదాము గాఢ నిద్ర నుండి మేల్కొన్నాడు. కళ్ళు తెరిచి అంతటి అందాన్ని చూడగానే ప్రేమలో పడ్డాడు. తొలిచూపులోనే పరవశం చెంది "నాయెముకలలో ఒక ఎముక, నా మాంసములో మాంసం" అని గట్టిగా అరిచాడు. ఆమె శరీరాత్మలతో తాదాత్మ్యం చెంది నేను నరుడ్ని, నాలో నుండి తీయబడిన 'నారి' అనుకున్నాడు.

సర్పం వంచన: సృష్టి ప్రారంభంలో, ఏమీతెలియని స్థితిలో ఎవరేమి చెప్పినా నమ్మే స్థితి ఆనాటిది. అంతటి అమాయక జీవియైనందు వల్ల అవ్వ చాలా సులభంగా సర్పం ఉచ్చులో చిక్కుకుంది. సర్పం ఆమె వద్దకు వచ్చి "అవ్వా! ఇది నిజమా! నిజంగా యీ తోట చెట్లులో దేని ఫలాలైనా మీరు తినకూడదని దేవుడు చెప్పెనా", అని అడిగింది. "ఔను. అన్ని చెట్ల ఫలాలు తినవచ్చుగాని తోట మధ్యలో నున్న చెట్టు ఫలాలు ముట్టకూడదని, మేము చావకుండా వాటిని తినకూడదని చెప్పాడ(ట)ని అవ్వ బదులిచ్చింది.

అయితే ఈ విషయం దేవుడామెకు నేరుగా (direct గా) చెప్పలేదు. దేవుని నుండి, ఆయన నోటనుండి ఆమె వినలేదు. ఈ నిషేధిత ఫలాలను గూర్చి దేవుడాజ్ఞాపించింది ఆదామునే గాని అవ్వను కాదు. ఈ ఆజ్ఞను విధించినపుడింకా అవ్వ సృష్టించ బడలేదు. అవ్వ సృష్టికి కొంతకాలానికి ముందు ఆదాముకు దేవుడాజ్ఞాపించడం జరిగింది. ఆదాము నుండి మాత్రమే అవ్వకీ విషయం తెలిసింది. ఒకరు పలికిన పలుకులు మరొకరి నోటి నుండి విన్నపుడు కొంత మార్పు, తేడా ఉంటుంది. ఈ మార్పు వల్ల కొంత సందిగ్ధత, అనుమానం కలగవచ్చు. ఈ సందిగ్ధతనే సర్పం తెలివిగా వాడుకుంది. ''అన్ని చెట్ల ఫలాలు తినవచ్చుగాని తోటమధ్యనున్న చెట్టు ఫలాలు తినకూడదు. అవి తింటే మీరు మరణించడం ఖాయం" అని పలికిన దేవుని వాక్కును వక్రీకరించి (Twist) అన్ని చెట్ల ఫలాలు తినకపోయినా, ముట్టకపోయినా పరవాలేదు, కాని తోట మధ్యనున్న చెట్టు ఫలాలను మాత్రం తినాలని మార్పుచేసి చెప్పి ఉంటుంది, అవి తింటే చావనే చావరు. మీరు తిన్న వెంటనే ఆ దినమే మీ కన్నులు తెరవ బడుతాయి. మంచి చెడ్డలు తెలిపే వృక్ష ఫలాలు తిన్నందు వల్ల మీకేది మంచిదో, ఏది చడ్డదో తెలిసివస్తుంది." అని సాతాను చెప్పిన పలుకులు పాక్షికంగా నిజమే అయినా అతడొక ఘోరమైన అబద్ధం కూడా ఒకటి చెప్పాడు. ''అవి తిన్నవుడు మీరు దేవతల వలె నుందురన్నాడు." దేవతల వలె కాదు. సాక్షాత్తు దేవుని

పోలి ఉంటారని చెప్పాడు. (ఆంగ్ల గ్రంథంలో You will be like a God **అని ఉంది).** అవ్వ దేవుని మహిమ స్వరూపాన్ని, తలచి తామూ దేవునిలా ఉంటామని పిచ్చిగా అనుకుంది. పైగా ఆ వృక్ష ఫలాలు ఆహారానికి కమ్మగా, కన్నులకు రమ్యంగా ఉండడం, అమాయకత్వంలలో ఏది చెప్పినా, ఎలా చెప్పినా నమ్మే స్థితి కావడం మూలంగా అవ్వ నిషేధింపబడిన చెట్టు ఫలాలు తీసుకొని తిన్నది. రుచికరమైన ఫలాలు తానొక్కతే తినకుండా భర్తకు కొన్ని ప్రేమతో దాచిపెట్టి తినిపించింది. ఆదాము కూడ అవేమిటని, ఎక్కడి వని అడుగకుండా వాటిని భుజించాడు.

ఇలా అవిధేయత మూలంగా పాపం రూపు దాల్చడానికి సర్పం (సాతాను) కారణం. అవ్వ సాతానుకు సాధనం మాత్రమే. దేవుని కుమారుడూ, లోకరక్షకుడూ అయిన క్రీస్తు ప్రభువును శోధించ గలిగిన సాతానుకు ఒక స్త్రీని శోధించి పడగొట్టడం లెక్క కాదుకాదా!

దేవుడైన యెహోవా స్త్రీతో - నీవు చేసినది యేమిటని అడిగినప్పుడు అవ్వ "సర్పము నన్ను మోసపుచ్చి నందున తింటిని'' అన్నది. చేసిన తప్పును ఒప్పుకోవడంకంటే మించిన నిజాయితీ లేదు. తన అవిధేయతను అంగీకరించడంతో వంకలు చెప్పకుండా, కప్పదాటు వేయకుండా నిబద్ధత ప్రదర్శించింది.

దేవునిచే ప్రథమంగా సృష్టించ బడిన నరులు ఆదాము, అవ్వలేనా!!

సమస్త ప్రకృతిని, అనంతమైన జీవజాలాన్ని సృష్టించిన దేవుడు ఆదాము అవ్వలకు ముందే నరుల్ని సృష్టించాడు. ఆయా జాతుల ప్రకారం నేలకు ప్రాకు ప్రతి పురుగును చేసిన తరువాత ఆరవ దినాన దేవుడు "మన స్వరూప మందు మన పోలిక చొప్పున నరులను చేయుదమని" తలంచాడు. "స్త్రీని గాను పురుషుని గాను వారిని సృజించెను వారిని ఫలించి వృద్ధి పొందమని దీవించి సమస్త ప్రకృతిపై వారికి అధికారమిచ్చాడు. (ఆది 1:26-28)

దేవుడు తన స్వరూపంలో, తన పోలిక చొప్పున నరులను (స్త్రీ పురుషులను) సృజించినందు వల్ల వారు దేవుని ఆత్మ స్వరూపు లయ్యారు. వీరే "దేవుని కుమారులు".

దేవుడైన యెహోవా నేల మంటితో ప్రత్యేకంగా design చేసి (రూపుదిద్ది) ఆదామును నిర్మించాడు. నేలను సేద్య పరచడానికై యీ ఆదామనే నరుడు సృష్టించ బడ్డాడు. అతని నాసికా రంధ్రాల్లో జీవమనే ప్రాణవాయువును ఊదాడు, అతడు జీవాత్మ కాగా ఇంతకు ముందు సృష్టించిన నరులు దైవాత్మలు (దేవుని కుమారులు). ఆదాము ఎముక నుండి అవ్వ సృష్టించ బడింది. వీరిరువురికి ఏదెను తోట ఇవ్వబడింది. తోటలో నున్న చెట్ల ఫలాలు భుజించే అధికారం వారి కివ్వబడింది కాని మంచి చెడ్డలు తెలిపే వృక్ష ఫలాలు మాత్రం నిషేధింప బడ్డాయి. ముందు సృష్టించ బడిన నరులకు "భూమి మీద నున్న విత్తనము లిచ్చు ప్రతి చెట్టు, వృక్ష ఫలములు గల ప్రతి వృక్షం "ఆయన దయ చేశాడు (ఆది 1:29)". దేవుని కుమారులైన నరులు భూమి మీద విస్తరించిన తరువాత ఆదాముకు కలిగిన కయీను, షేతులు వివాహమాడి సంతతి పొందారని భావించ వచ్చు. ఆదాము కంటె పూర్వ సృజింప బడిన నరులు (దేవుని కుమారులు) ఆదాము అవ్వల నుండి దిగిన నరుల కుమార్తెలను వివాహం చేసుకొన్నారని గ్రంథంలో స్పష్టంగా వ్రాయబడింది. ఇలాంటి వివాహమే లేకుంటే, ఆదాము అవ్వలే సృష్టిలో ప్రథమ దంపతులయితే వారికి కలిగిన సంతానం కయీను, షేతులకు వివాహమాడేందుకు కన్యలే ఉండరు. స్త్రీగా ఉన్నది వారి తల్లి అవ్వ మాత్రమే తన సొంత తమ్ముడైన హేబెలును కయీను చంపినప్పుడు మిగిలింది కయీను. ఇతడు చేసిన హత్యానేరానికి శిక్షగా దేవుడు ''దేశద్రిమ్మరివై తిరుగుదువని" శపించనప్పుడు "నా దోషశిక్ష నేను భరింప లేనంత గొప్పది. నేడు ఈ ప్రదేశము నుండి వెళ్ల గొట్టితివి. నీ సన్నిధికి రాకుండ వెలివేయ బడి దిగులు పడుచు భూమి మీద దేశ దిమ్మరినై యుందును. నన్ను కనుగొను వాడెవడో వాడు నన్ను చంపునని" కయీను యెహోవాకు మొర

పెట్టాడు. అందుకు యెహోవా అతనితో "కాబట్టి ఎవడైనను కయీనును చంపిన యెడల వానికి ప్రతి దండన యేడంతలు కలుగునని, మరియు ఎవడైనను కయీనును కనుగొని అతనిని చంపక యుండునట్లు యెహోవా అతనికి ఒక గురుతు వేసెను".

ఈ పరిశుద్ధ వాక్యాల మూలంగా కయీను పుట్టక ముందే ఇతరులైన నరులు సృష్టించ బడి విస్తరింప నారంభించి నట్లు, వారి మూలంగా తాను మరణించే ఆస్కార ముందని కయీను భయపడి నట్లు; అలా ఎవని చేత చంపబడకుండా దేవుడతనికి గుర్తు వేసినట్లు రుజువయింది.

పై సారాంశాన్ని బట్టి ఆదాము అవ్వలు సృష్టిలో ప్రథమ దంపతులుగా ప్రసిద్ధి పొందినప్పటికి వారు మొదటగా సృష్టించబడిన నరులు కారు. ఆదాము కంటె ముందుగా సృజింప బడిన స్త్రీ పురుషులైన నరుల దేవుని సంతతిగా, భూమి మీద విస్తరించిన నరులు నరులు సంతతిగా ప్రసిద్ధమై ఉండవచ్చు. "నరులు భూమి మీద విస్తరింప నారంభించిన తరువాత కుమార్తెలు వారికి పుట్టినపుడు దేవుని కుమారులు నరుల కుమార్తెలు చక్కని వారిని చూచి వారందరిలో తమ మనస్సుకు నచ్చిన స్త్రీలను వివాహము చేసికొనిరి." అనీ పరిశుద్ధ వాక్యం దీనికి బలమైన ఉదాహరణ. ఆ విధంగా దేవుని సంతతి, నరుల సంతతి ఒకరి నొకరు వివాహం చేసి కిన్నందున ఆదాము, అవ్వల పుత్రులైన కయీను, షేతు కూడ ఇలాంటి వివాహమే చేసికొని ఉండవచ్చు. కయీను భార్య హనోకును కన్నదని తెలియ జేయ బడింది. (ఈమె పేరు తెలయదు). కయీను భార్య ఆదాము అవ్వలకంటె ముందుగా సృష్టించ బడిన స్త్రీ పురుషులో ఒకరై ఉ ండవచ్చు. లేదా ఆ నరుల విస్తరించిన తరువాత వారికి కలిగిన సంతానంలో ఒక వనితగా పేర్కొన వచ్చు. కయీను భార్య పేరు మాత్రము కాక అతడు నాలుగు తరాల వరకూ, పురుషుల భార్యల పేర్లు మనకు తెలియవు. ఐదో తరం వాడైన లెమెకు భార్యల పేర్లు (ఆదా, సిల్లా) మాత్రమే తెలియ జేయ బడ్డాయి.

అలాగే, షేతు నుండి నోవహు తరం వరకు ఎవరి భార్యల పేర్లు వ్రాయబడి లేవు. ఆదాము తన భార్యకు అవ్వ (హవ్వ) అని నామకరణం చేశాడు కాని తర్వాతి తరం పురుషులు తమ భార్యలకే పేర్లు పెట్టారో తెలియదు. ఏ తరం వారికైనా సంతానం విషయంలో తండ్రి వంశం ప్రధానం కాని తల్లి వంశం కాదు. తండ్రి పేరు ప్రధానం కాని తల్లి పేరు కాదు. అందుచేత ఆతరంలో పురుషుల పేర్లు, వంశాలు తెలియ జేయ బడినవి కాని వారి స్త్రీల పేర్లు అంతగా తెలియ జేయ బడలేదు.

సాతాను చరిత్ర: అవ్వకు జరిగిన మోసం.

సాతానుకు గొప్ప చరిత్ర ఉంది. ఘట సర్పమే సాతానని ప్రకటన గ్రంధం చదివే వరకూ మనకా సంగతి తెలియదు (ప్రకటన 12:7-17) "దాని తోక ఆకాశ నక్షత్రములలో మూడవ భాగము నీడ్చి వాటిని భూమి మీద పడవేసెను" (ప్రకటన 12:4) ప్రకటన గ్రంధంలోని యీ వచనాల ఆధారంగా జాన్ మిల్టన్ మహాకవి "Paradie Lost" అనే పద్య కావ్యాన్ని 12 భాగాలుగా రచించాడు. మొదటి భాగం అనగా Book I "Paradise Lost" (పరలోకాన్ని కోల్పోవడం).

ప్రకటన గ్రంథంలోని ఆకాశ నక్షత్రాలు పరలోకంలో ఉండే దేవదూతల సైన్యం. దేవుని దూతల్లో మూడోవంతును (one third of the angels) ఘటసర్పమైన సాతాను లొంగదీసుకుని తనతో పాటు ఈడ్చుకొని వెళ్లింది. ఈ మడో వంతు దేవతలే fallen angels గా మిల్టన్ మరోశయుడభివర్ణించాడు. అష్టారోతు అమ్మోను, దాగోను, మోలెకు, మిల్కోము, కెమోషు ఆదిగా గలవారని, విగ్రహాల దేవతలుగా ఆయన వారి సంఖ్యను (List) చూపాడు. మిఖాయేలు, గబ్రియులు వంటి ప్రధానులైన దేవదూతల్లో లూసీఫర్ ఒకడు. ఇతడే దేవుని పై ఆగ్రహించి ఎదురు తిరిగిన ఘటసర్పం. ఇతడే సాతాను. ఇతనికి తోడైన వాడు బయల్జె బూబు. వీరిద్దరూ దేవుని నెదిరించి ఆయనపై

యుద్ధం చేసిన వారు. వీరికి తోడైన వారి తదితర దేవతలు. వీరంతా కూడి దేవునిపై యుద్ధమాడారు కాని గెలువ లేకపోయారు. అందువల్ల వీరికి పర లోకంలో స్థలం లేకపోయింది. వారు భూమి మీద పడద్రోయ బడ్డారు. ఇక దేవునిపై యుద్ధంమాడి గెలువలేక దేవుని ప్రజలపై యుద్ధం చేయడానికి సర్పం పూనుకుంది. తన్మూలంగా దేవునిపై విజయం సాధించాలనుకుంది.

సర్వ శక్తి మంతుడూ, సర్వలోక రక్షకుడూ అయిన దేవుని జయించ లేనను కున్న ఘట సర్పం ఆయన లోకానికి దయచేసే పవిత్రకార్యానికి మారుగా వినాశకరమైన పాపాన్ని, మంచికి మారుగా చెడును లోక వ్యాప్తంగా ప్రచలితం చేయాలని పూనుకుంది. "ఆ ఘట సర్పం ఆగ్రహం తెచ్చుకొని దేవుని ఆజ్ఞలు గైకొనుచు యేసును గూర్చి సాక్ష్య మిచ్చుచు ఉన్న వారైన ఆమె సంతానములో (అవ్వ సంతానంలో) శేషించిన వారితో యుద్ధం చేయుటకై బయలు వెడలింది." అనగా దేవుని పై యుద్ధమాడ లేక దేవుని ప్రజలపై యుద్ధం చేయడానకి సమ కట్టింది. (ప్రకటన 12:17). "సర్వ లోకమును మోస పుచ్చుచు తిరగాలని" అనుకుంది.

"నీకును, స్త్రీకిని, నీసంతానమునకును, ఆమె సంతానమునకును వైరము కలుగ జేసెదనని" యెహోవా పామును శపించిన విధంగానే అది పగబట్టి మానవ జాతిని పాపంలో ముంచాలని, దేవుని ఆశయాన్ని అంతం చేయాలని పూనుకుంది. సర్వ లోకాన్ని వంచించాలని "తనకు సమయం కొంచమే అని తెలిసికొని బహుక్రోధము కలవాడైన" అపవాది మొదటగా ఘటసర్పం రూపంలో అవ్వ వద్దకు వచ్చాడు. ఆయన చేసిన పవిత్రుల్ని అపవిత్రం చేసి పతనం గావించాడు. భూమిపైన, పాతాళంలో మండే గంధకాగ్ని గుండంలో ఘటసర్పం పడద్రోయబడి నందువల్ల తనలాంటి పతనమే దేవుడు సృష్టించిన ప్రతి చర్యకూ కలగాలని ఆశించింది. దివ్యమైన పరలోకం నుండి పాతాళానికి (from Paradise to Pande monium) ద్రోయబడిన ఘట సర్పం దేవుని పై కసి, క్రోధం, దుష్టమైన ఆలోచనతో భుగ భుగ మండే అగ్ని గుండంలో బుసలు కొట్టింది.

"పరలోకంలో దేవుని వద్ద సేవకునిగా ఉండడం కంటె పాపకూపమైన నరకంలో రారాజుగా ఆధిపత్యం చేయడం మేలని" తలంచి ఆరకంగా దేవుని ధ్యేయాన్ని, ప్రణాళికల్ని తల్లక్రిందులు చేసి యీ లోకంపై, తన్మూలంగా దేవునిపై విజయం సాధించాలని సాతాను బయులు దేరింది. మొదటగా, మొదటి కార్యంగా దేవుని పవిత్ర సృష్టి అయిన అవ్వను అవిధేయత అనే పాపంలో పడద్రోసింది. అలా యీ అపవాది లోకం లోని పాపాలకు మూల కారణమయ్యాడు. అవ్వ సాతానుకు సాధన మయ్యింది. సాతాను లోకాన్ని జయింగలడేమో కాని సర్వోన్నతుడైన దేవుని మాత్రం జయించలేక పోయాడు. ప్రపంచాన్ని కూడ పాక్షికంగా జయించగలడేమో కాని శావ్వతంగా జయించలేడు. వాని ప్రాభవం కొద్ది కాలమే. "వానికి చావు దెబ్బ తగిలినా పరిశుద్ధులతో యుద్ధం చేయడానికి" వారిని జయించ డానికి కొంత కాలమే దానికధికారం ఇవ్వబడింది. అందుకే సర్పం అంతలా రగిలి పోయింది. కుళ్లు కుతంత్రాల కుబుసాన్ని తోక నుండి కక్కుతూ పడగ విప్పింది. విషం నిండిన కోరలతో రెండు నాల్కలూ చాచింది. అవ్వను సమీపించింది.

కాని దేవుడు సర్వాధికారి. సర్వశక్తి మంతుడు అగ్నిజ్వాల వంటి కన్నులు, అపరంజిని పోలిన పాదములు గల దేవుని సాతాను సమీపించలేడు. ఆయన నోటి నుండి రెండంచులు గల వాడియైన ఖడ్గము బయలు వెగలినపుడు సాతాను కోరలు తుత్తునియాలు కాక మానవు." పాతాళ లోకము యొక్క తాళపు చెవులు నా స్వాధీనములో ఉన్నవి" అని సెలవిచ్చిన ప్రభువు (ప్రకటన 1:18) కు తెలియకుండా పాతాళం నుండి సాతాను బయటకు రాలేడు. ప్రభువు దినమైన అంత్యదినాన అది తప్పించుకొనజాలదు. దానికి శిక్షరాక తప్పదు. తల చితికి పొక మానదు.

రక్షణ, శక్తి, రాజ్యం దేవునిదైనందువల్ల అపవాది యైన సర్పంతో అవ్వ మోసగింప బడినప్పటికి, ఆమె పరిశుద్ధత, ఓర్పు, వాశ్వాసాన్ని బట్టి ఆయన ఆశీర్వాదం పొందింది. ఆది మాతగా మన్నన లందుకుంది. అనేక తరాలకు, అంత్య దినం వరకు తల్లిగా ప్రసిద్ధి పొందింది. ఇల్లాలిగా, తల్లిగా యీ లోకంలో విశిష్ఠస్థానమాక్రమించింది.

"ఆమె జీవముగల ప్రతి వానికి తల్లి" అని పరిశుద్ధ గ్రంథం తెలిపింది మానవ జాతి వికాసం ఆమె వల్లే జరిగింది. ఆమె "ఆదాముకు సాటియైన సహాయం" గా నిర్మించ బడింది. మానవ జాతి వికాసానికీ, విమోచనానికీ ఆమే కారణమయింది.

అవ్వ మూలంగా స్త్రీ స్థానాన్ని ఈ క్రింది విధంగా విప్పులీకరించ వచ్చు.

1. ఆదాముతో అవ్వకున్న సమాన ప్రతిపత్తి.
2. వివాహ బంధం, కుటుంబ నీతి.
3. భార్యా భర్తల ఏక రూపత, శరీరాత్మల ఐక్యం.
4. ఇల్లాలిగా తల్లిగా సాంత్వనాన్ని, సహాయాన్ని అందిస్తుంది. ఇది స్త్రీ నిర్వహించే దివ్యమైన పాత్ర.

ఆదాముతో పాటు అవ్వకుడా మొదట సిగ్గు తెలియని దిగంబరులు. అనగా ఏమి తెలియని అమాయకులు. ఈ అమాయకత్వంలోనే సాతాను శోధన మొదలయింది. అవిధేయతా పాపం వల్ల పడిపోయినా శిశుప్రసూతి ద్వారా రక్షించ బడి లోక మాతగా మన్నించ బడింది.

అవ్వ సాతాను చేవంచింప బడింది. కాని ఆదాము అవ్వ చేత మోసగించబడలేదు. "ఆమె దాని ఫలములలో కొన్న తీసికొని తిని తనతో పాటు తన భర్తకును ఇచ్చింది. అతడు కూడ తిన్నాడు. ఇది మోసంతో తినిపించింది కాడు. భర్త మీద గల ప్రేమతో తినిపించింది. అందుకే ఏ విచారణ లేకుండా ఆదాము తిన్నందున పాపానికి, అవిధేయతకు, అపరాధానికి మూల పురుషుడు ఆదాము అని పవిత్ర గ్రంథం అనేక చోట్ల విశదం చేసింది. (రోమా 5:12-16).

మరియ:

ఒక బరువైన బాధ్యతను, నమ్మలేని వాస్తవాన్ని ఎంతో అణకువ, వినమ్రతతో, ఇష్ట పూర్వకంగా, ఆనందంగా అంగీకరించిన స్త్రీ కన్య మరియ. దేవునిచే విమోచింపబడిన ఇశ్రాయేలీయుల వంశాంకురానికి, ప్రబువైన క్రీస్తుకు తల్లిగా ఈమె ఎన్నుకోబడింది. యూదా ఇశ్రాయేలీయుల ప్రధమ శతాబ్దంలోని స్త్రీలలో ఉన్నతమైన వనితగా ప్రసిద్ధి పొందింది.

ఒక పేదరాలికి, సామాజికంగా గుర్తింపులేని స్త్రీకి, వివాహితకాని కన్యకు ఇంతటి గౌరవం ఎందుకు కలిగింది? దీని మర్మం గబ్రియేలు దూత ద్వారా తెలుస్తుంది. దేవ దూత మానవుల్ని దర్శించడం, వారికి ప్రత్యక్ష మవ్వడం పరిశుద్ధ గ్రంథం కాలంలో చాలా అపురూపమైన సంఘటన. క్రొత్త నిబంధన కాలంలో మరింత అసాధారణం.

రక్షకుని తల్లిగా మరియను దేవదూత ప్రకటించడం, అలా నియమించడం అపూర్వమైన చర్య. ఇలాంటి ప్రకటనకు లేదా ప్రోటోకాల్‌కు మన:పూర్వకంగా ప్రతిస్పందించడం, దేవదూతను సందర్శించడం నిర్ణీత ప్రమాణం కాదు. అయినప్పటికీ ఆమె స్పందన దేవదేవుని అమితంగా ఆనందింపజేసింది.

''నీవు నిజంగా ఆశీర్వదింవబడిన దానవు. (దయాప్రాప్తురాలా నీకు శుభము'') ప్రభువు నీకు తోడైయున్నాడ'' ని గబ్రియేలు దూత మరియకిచ్చిన గౌరవం. అభివందనం ఆమెను మొదట్లో కలవరానికి గురిచేసింది. (లూకా 1:28) ఇంతటి మహాకార్యానికి తననెందుకు దేవుడెన్నుకున్నాడో ఆమెకు అర్థం కాలేదు. కాని దీనినంతటిని చూడాలని, భరించాలని నిర్ణయించుకుంది.

దేవుని ప్రణాళికలో ఏది జరగాలో దూత ఆమెకు వివరించినప్పుడు "ఇదిగో ప్రభువు దాసురాలను, నీమాట చొప్పున నాకు జరుగుగాక'' అని వినయపూర్వకంగా జవాబిచ్చింది. (లూకా 1:38) దేవుని ఆజ్ఞ వ్యక్తిగతంగా

తన బ్రతుకుపై ఎలాంటి దారుణ ప్రభావం చూపినా అదేమీ సరకు చేయకుండా ఆయన ఆదేశాన్ని శిరసావహించింది. అంతటి కష్టాన్ని చిరునవ్వుతో ఆహ్వానించింది. ఆయన ప్రయోజనం నెరవేర్చడానికి సిద్ధపడింది. ప్రభువేది ఆదేశించినా తలదాల్చి మెలుగుతానని పలికింది. గానివ్వులు, రూమర్ల వంటి ప్రతికూల ప్రభావాలెన్ని ఎదురైనా వాటిని లెక్కంచకుండా ఆయన ఆజ్ఞకు విధేయురాలయింది. ప్రకాశమానము, భీకరమూ అయిన దేవుని విధి విధానాన్ని, ఆయన నిబంధనకు ఆమె వినమ్రత క్షణమాత్రం కూడ ఆలోచించుకొనివ్వలేదు. అంతే కాకుండా ఆమెకు కలిగిన ఆనందాన్ని, ఉద్వేగాన్ని, కృతజ్ఞతను నిరోధించుకోలేక

"నా ప్రాణము ప్రభువును ఘన పరచుచున్నది.

ఆయన తనదాసురాలి దీనస్థితిని కటాక్షించెను.

నా ఆత్మ నారక్షకుడైన దేవునియందు ఆనందించెను.

సర్వశక్తిమంతుడు నాకు గొప్ప కార్యము చేసెను"

అని దేవుని స్తుతించింది.

దేవుని పరిశుద్ధనామాన్ని, ఆయన దివ్యమైన కార్యాలను స్తుతించి ధన్యురాలయింది. (లూకా 1:46-55).

ఆమె వివాహం కాకుండా గర్భవతి అయినప్పుడు ఆమె గౌరవాన్ని కించపరచే అపనిందలు, దూషణలు ఎన్నయినా భరించి ఉంటుంది. తన కుమారుని బాగా ఎరిగి ఉన్న సొంత ప్రజలే ఆయనను నిరాకరిస్తుంటే నిస్తేజంగా చూస్తూఉంది. ఆమె ఒకప్పుడు గౌరవించిన మతనాయకులు, యాజకులు విద్వేషంతో కుమారుడ్ని నిందుస్తూ దూషిస్తూ సమాజ మందిరంలో లాబీలు చేస్తూ ఉంటే వేదన చెందుతూ నిలబడింది. కుమారుడ్ని యెరుషలేము వీధులగుండా బరువైన సిలువ మ్రానును మోయిస్తూ, కొరడాలతో కొడుతూ త్రిప్పుతూ ఉంటే నిస్సహాయంగా చూస్తూ ఉంది.

కుమారుని చేతులు, పాదాలు సిలువకు గుచ్చి మేకులతో పొడుస్తూ, ఆయన మఖం మీద ఉమ్మి ఊస్తూ హేళన చేస్తున్నపుడు, ప్రాణం కోసం బిడ్డ యాతన పడుతూ చివరి శ్వాస వదిలినప్పుడు, ఆయన చనిపోయాడో లేదోనని పరీక్షిస్తూ సైనికుడొకడు బాణంతో ఆయన ప్రక్కటెముకల్ని పొడిచి నపుడు ఆతల్లి చూస్తూ ఆంగలారుస్తూనే ఉంది. ఏ తల్లికీ కలుగని క్షోభ ఆమెకు కలిగింది.

దేవుని లక్ష్యం కోసం, శుభవర్తమానం కోసం ఆమె పిలువబడినప్పుడు తన బాధ్యత ఏమిటో, తనకు జరుగబోయే గౌరవ మర్యాదలేమిటో, కలిగే ధన్యత ఏమిటో మరియు చక్కగా గుర్తించింది. ఇంతటి మహాకార్యం కోసం దేవుడు తననెందుకు ఎన్నుకున్నాడో ఆమెకు మొదట్లో అవగతం కాలేదు. కాని దీనినంతటిని చూడాలని, భరించాలని నిర్ణయించుకుంది. కుమారుడు మరణించిన తరువాత, పునరుత్థానుడైనపుడు దేవుని ప్రార్థించింది. ఆయనను వెంబడిస్తూ, స్తుతి ప్రార్థనలొనరిస్తూ జీవిత ధ్యేయాన్ని సమున్నతంగా నెరవేర్చింది. (అపొ 1:14).

కాగా పరిశుద్ధ గ్రంథంలో ప్రాధాన్యత గల స్త్రీలు ఎందరో ఉన్నందున ఒక్కొక్కరి జీవితం ఒక్కొక్క గ్రంథంగా మలచవచ్చు. ఈ చిరు వ్యాసం కేవలం వారి ప్రస్తావన మాత్రమే...

- డా. ఇందిరాదేవి కాకర్లమూడి

అండమాన్ - నికోబార్ దీవులలో క్రైస్తవ్యపు తొలి అడుగులు

- డా. ఫ్రాన్సిస్ జేవియర్ నీలం. పోర్ట్ బ్లెయిర్
- అనువాదం: శ్రీ క్షేం కుమార్

కార్ నికోబార్ దీవులలో దశాబ్దాలా పూర్వం నాటబడిన మన ప్రభువైన యేసుక్రీస్తు రక్షణ సువార్త తొలి బీజం మొలకెత్తి వేరుపారి వృక్షంగా ఎదిగి నేటికి దాని మూలాలు ఇతర ఆర్చిపెలాగో దీవులకు విస్తరించిన చారిత్రాత్మిక నేపధ్యాన్ని "Sons of Light - the story of Car Nikobar" అను గ్రంధములో కీ.శే. బిషప్ యం.డి. శ్రీనివాసన్ తెలియజేసిన అనేక అంశాలు మనలో గొప్ప ప్రేరణను, నూతన ఉత్తేజాన్ని నింపడమేకాక పాపపు ఊబిలో చిక్కుకొని గాడాంధకారపు లోయలలో మగ్గుతున్న నేటి యావత్ మానవాళి విమోచానార్దం ఆ సువార్త లోకానికి ప్రకటించవలసిన అవసరాన్ని గుర్తుచేస్తోంది. నిద్రాణమైన నేటి క్రైస్తవ సంఘాన్ని తట్టిలేపుతుంది.

1789 సంవత్సరంలో బ్రిటిష్ వారు దీవులను అక్రమించిన తొలి నాళ్ళలో కొంతమంది బ్రిటిష్ అధికారులతో పాటు బెంగాల్ నుండి తీసుకొని రాబడిన కొంతమంది ఖైదీలు / నేరస్తులు మాత్రమే ఇక్కడ (అండమాన్)లో కాపురముండేవారు. అన్ని కార్యక్రమాలలో పాస్టర్ గారు ప్రధాన పాత్ర పోషించేవారు. నేలపై వున్నపుడు గాని, ఓడ ప్రయాణంలో కాని దైవ కార్యాలు నిర్విఘ్నంగా జరిపించెవారు. 1844 సంవత్సరంలో బ్రిటన్ మరియు రన్నీ మేడే అను రెండు భారీ ఓడలు భయంకరమైన నుడిగుండంలో చిక్కుకొని బ్రద్దలైపోయి అందు ప్రయాణిస్తున్న 600 మంది నావికులు, సైనికులు వారి కుటుంబాలు సుమారు రెండు నెలల కాలం ఒక నిర్జన దీవిలో చిక్కుకొనిపోయారు. అయినప్పటికీ ఆ రెండు నెలల కాలంలో కూడా ప్రతి ఆదివారం తప్పక ఆదాధన జరిపేవారు.

1863 నుండి 1923 వరకు అండమాన్ దీవులు వివిధ ప్రభుత్వ అధిపతుల ఆధీనంలో వుంటూ వుండేవి. తరువాతి కాలంలో 1942 వరకు క్రైస్తవ గురువుల నిర్వహణలో ఉండేవి. పోర్ట్ బ్లేయర్లోని క్రైస్ట్ చర్చిలో సేవలందించిన పీఠాధిపతుల జాబితాను CNI తయారు చేసింది. రెవరెండ్.వి.యం. కెంప్ జాబితాలోని చిట్టచివరి పీఠాధిపతి. జపాన్ వారు దీవులను అక్రమించిన తరువాత కెంప్ గారిని బంధించిరి. దైవ సేవకులే ప్రభుత్వాధిపతులైనప్పటికి స్తానిక ప్రజల, ఖైదీల ఆత్మీయ సంక్షేమాన్ని, అవసరాలను దృష్టిలో వుంచుకొనేడివారు. రెవరెండ్ కోర్బిన్ నేటికీ గుర్తుంచుకోదగిన గొప్ప దైవజనులు. స్థానికులు నివసించే గృహాలు ఈయన ఆధీనంలోనే ఉండేవి. ఈయన గౌవరార్థం పోర్టు బ్లెయర్ లోని ప్రముఖ బీచ్ కి కోర్బిన్స్ కేవ్ అని నామకారణం చేసారు.

20 వ శతాబ్దపు తొలి దశకంలో, దీవులులోని క్రైస్తావ్యాన్ని గూర్చి FAM DASS తను రచించిన ''అండమాన్ ఐలాండ్స్'' లో చక్కగా ప్రస్తావించాడు. ఈయన రికార్డుల ప్రకారం ప్రజలు మరియు అధికారులలో ఎక్కువ మంది క్రైస్తవులు ఉండేవారు. నేరస్తులలో క్రైస్తవులు చాల తక్కువ మంది ఉండేవారు. క్రైస్తవ జనాభాలో రోమన్ కాథలిక్కులు మరియు చర్చ్ అప్ ఇంగ్లాండ్ సభ్యులు అధిక భాగంగా ఉండేడివారు. ఇతర క్రైస్తవ సంఘ శాకలు కూడా ఉనికిలో ఉండేవి. రాస్ ద్వీపములోని క్రైస్ట్ చర్చ్‌ని ఆంగ్లికన్స్ ఆరాధన కొరకు వాడుకొనేవారు. నియామక దిన కూడికలు, ఆదివారపు ఆరాధనలు స్థానిక సేవకునిచే

జరిపింపబడేవి.

దాస్ గారు చెప్పియున్న దాన్ని బట్టి కేథలిక్ సంఘ కాపరి స్థానికంగా నివాసం ఉండేవాడు కాదు. అవసరాన్ని బట్టి రంగూన్ మరియు ఇతర ప్రాంతాలనుండి సేవకుల్ని ఆహ్వానించి స్థానిక ప్రజల ఆత్మీయ అవసరాల్ని తీర్చేడివారు.

1920 దశకం ప్రారంభంలో అడవులలో పని చేయుటకుగాను బ్రిటిష్ వారు అధిక సంఖ్యలో కార్మికుల్ని దీవులకు తీసుకొని వచ్చేవారు. వారిలో అత్యధికులు కారేన్స్ (Karens) తెగకు చెందినవారు. వీరు 1925 సంవత్సరములో బర్మాలోని బేస్సిన్ (Bassien) ప్రాంతం నుండి తీసుకోనిరాబడిరి. వీరిని బ్రిటిష్ బాప్టిస్ మిషనరీలు ఆదరించి సాగు చేయుటకు మద్య అండమాన్ దీవులలోని భూములను మంజురు చేసెడివారు. నేటికిని వీరు స్థానిక జానాభాలో భాగమై యుండి జీవన విధానాన్ని కొనసాగిస్తూనే వున్నారు. దీవులలో వీరు అతి పెద్ద క్రైస్తవ సమూహంగా అవతరించింది.

అదే కాలంలో ఒప్పంద కార్మికులుగా (contract labour) అడవులలో పని చేయుటకు చోటా నాగపూర్ ప్రాంతం నుండి అనేకమందిని దీవులకు తీసుకొని వచ్చారు. ఈ వలసలో రోమన్ కాథలిక్ సంఘం ప్రధాన భూమిక పోషించింది. స్థానిక సమాజంలో నేడు వీరు పెద్ద గుంపుగా అవర్భావించిరి. వీరి ఆధ్యాత్మిక అవసరాలను తీర్చడంలో కాథలిక్ సంఘమే బాధ్యత వహిస్తుంది.

1926 సంవత్సరంలో రక్షణ సైన్య సువార్త సేవకులు భట్టు తెగకు చెందిన వారిని అధిక సంఖ్యలో ఈ దీవులకు తీసుకొని వచ్చారు. వీరు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం యొక్క ఉత్తర ప్రాంతానికి చెందిన నేర ప్రవృత్తి కలిగిన తెగగా పేరుగాంచినవారు. వీరు ఆ రాష్ట్రంలో బందిపోటు దొంగలుగా జీవించెడివారు. రెవరెండ్ షియార్డ్ నాయకత్వంలోని రక్షణ సైన్యం యొక్క సంరక్షణలో ఈ తెగకు చెందిన అనేకులు క్రైస్తవ్యాన్ని హత్తుకొనిరి. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో జపాన్ వారు ఈ దీవులను ఆక్రమించుకొని రక్షణ సైన్యానికి చెందిన బ్రిగేడియర్ ఫ్రాన్సిస్ ను హతమార్చారు.

స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ ప్రాయోజిత నివాస పధకాల కారణంగా అనేకులు ఈ దీవులకు వలసి వచ్చారు. వారిలో ఈ ప్రాంత అభివృద్ధి నిమిత్తం వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేయుటకు అనేకులు ప్రభుత్వోగ్యోగులుగా వచ్చిరి. కేరళ, తమిళనాడు మరియు ఆంధ్ర ప్రాంతాలకు చెందిన అనేక మంది క్రైస్తవులు ఈ ద్వీపాలలో స్థిరనివాసమేర్పరచుకొనిరి. జనాభా పెరిగిన కొలది సంఘాల సంఖ్య కూడా పెరిగింది. అయితే భాషా ప్రాతిపదికను మరియు శాఖా ప్రాతిపదికననుసరించి మాత్రమే అవసరాలు తీర్చుటలో సంఘాలు పరిమితమైనాయి. నేడు 30 కంటే ఎక్కువ క్రైస్తవ సంస్థలు మరియు సంఘాలు కలసి 26 కంటే ఎక్కువ భాషా సమూహాలకు అండమాన్ దీవుల వ్యాప్తంగా సేవ చేయుచున్నారు.

నికోబార్ లో క్రైస్తవ్యం

అండమానీయులకంటే ముందుగానే నికోబారీయులు క్రైస్తవ ప్రభావానికి లోనయ్యారు. 12 వ శతాబ్దంలోనే జేసుయిట్ బోధకులు నికోబార్ లో సువార్తీకరణను కాంక్షించిరి. కాని ప్రతికూల వాతావరణం, సౌకర్యాలు కారణంగా అనేకులు మృతి చెందిరి. మరికొందరు స్థానికుల చేత సంహరింపబడిరి. అనేకులు ప్రతికూల వాతావరణానికి గురియ్యారు. 18 వ శతాబ్దంలోనే మొరేవియన్ మిషనరీలు మరింత కృత నిశ్చయంతో సౌవార్తీకరణకు తెగించిరి. అయితే 24 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో 11 మంది దీవిలోను, 13 మంది ట్రాంక్విబార్ కు తిరుగు ప్రయాణంలోను మృతి చెందిరి. వీరిలో సజీవుడుగా మిగిలిన చిట్టచివరి సహోదరుడు J.G. Hansel. ఇతడు సువార్తను విడిచి దీవిని విడచివెళ్ళు సమయంలో పలికిన చివరి మాటలు ఏమనగా "నాకు అప్పగింపబడిన బాధ్యతను నిర్వర్తించు క్రమంలో నా అంతరంగంలోని బాదను మాటలలో వ్యక్తీకరించాలేను. అచ్చెరువుతో కన్నీరు

విడచుట తప్ప నేను చేయగలిగినదేమీ లేదు".

1807 సంవత్సరంలో రంగూన్ కు చెందిన రోమన్ కాథలిక్ దీవిలో సంఘస్థాపనకు విఫల యత్నం చేసాడు. 1830–34 సంవత్సర కాలంలో ఒక క్రైస్తవ సముదాయాన్ని స్థాపించడానికి యత్నించి విఫలుడయ్యాడు.

ఘోరమైన ప్రతికూల వాతావరణ పరిస్థితులు, దట్టమైన అడవి, దీవులలోని చీకటి వాతావరణం, మూఢనమ్మకాలు, ద్వీపవాసుల దయ్యాల ఆరాధనల ముందు మిషనరీల వీరచిత ప్రయత్నాలన్నీ తాత్కాలికంగా తలవంచక తప్పలేదు. నికోబారీయులు భూతవైద్యులు మరియు మాంత్రికుల ప్రాబల్యంలోనే వుండిపోయారు.

ఏమైనప్పటికీ చిట్టచివరి డానిష్ యాత్రికుని ప్రయత్నం అనంతరం 150 సంవత్సరముల తర్వాత నేటికి స్థానిక ద్వీపవాసులు ఎక్కువ శాతం క్రైస్తవులే. సంఘము యెడల వారికున్న భక్తికి దీవులకు వచ్చే యాత్రికులు సహితం ముగ్దులయ్యేవారు. 1947 లో ఈ దీవిని సందర్శించిన సర్ కాంప్టన్ మకెంజి మాటలు "నా యొక్క కార్ నికోబార్ యాత్ర కాలంలో ఇక్కడ నేను చవిచూసిన మంచితనంలోని దైవశక్తిని నా జీవితములో మునుపెన్నడు ఎరిగి యుండలేదు."

ఇంతటి అద్భుతమైన నేరవేర్పుకు 1895 సంవత్సరంలో నికోబార్ ను సందర్శించిన తమిళ సువార్తికుడు వేదప్పన్ సోలోమోన్ మరియు జాన్ రిచర్డ్సన్ ఇరువురూ కారకులు. వేదప్పన్ గారు SPG మిషన్ ద్వారా నికోబార్ దీవులకు 1895 లో పంపబడ్డారు. అప్పటినుండి ఆయన మరణం 1909 వరకు నికోబారీల మధ్య భక్తితో సేవచేసియున్నాడు. ఆయన మరణానంతరం ఆయన భార్య అయిన సోలమన్ ఇక్కడ సేవను కొనసాగించి 1921 లో ప్రభువు సన్నిధిని చేరినారు.

వేదప్పన్ సోలోమోను గారి ద్వారా ప్రభువునంగీకరించిన మొదటి వ్యక్తి రిచర్డ్సన్. ఆ తరువాతి కాలంలో రిచర్డ్సన్ గారు ఉపాధ్యాయ మరియు సువార్తికుడి శిక్షణ కొరకు బర్మాలోని మాన్డలేకి పంపబడిరి. 1912 లో బర్మా నుండి తిరిగి వచ్చి శ్రీమతి సోలోమన్ గారితో ఆమె ప్రభువు సన్నిధి చేరువరకు ఆమెకు సహచరుడిగా పనిచేసినారు. SPG మిషన్ వారిచే పంపబడిన పండితుడైన సేవకుడు రెవ. జార్జ్ వైట్‌హెడ్ గారు బైబిల్ తర్జుమా చేయుటలో రిచర్డ్సన్ గారకి సహకరించిరి. ఇరువురు కలిసి బైబిల్ లోని నాలుగు సువార్తలు, అపోస్తలుల కార్యములు గ్రంధాన్ని తర్జుమా గావించిరి. జార్జ్ వైట్ హెడ్ మరణానంతరం రిచర్డ్సన్ గారు క్రొత్త నిబంధన మిగిలిన భాగాన్ని నికోబారీల భాషలోనికి అనువదించిరి. ఈ మహత్కార్యము నికోబారీల మొత్తము తెగ క్రైస్తవ క్రైస్తవ్యము లోనికి నడిపింప బడడానికి ప్రధాన కారణమయింది.

1934 సంవత్సరంలో రిచర్డ్ సన్ గారు రంగూన్ లో సేవకుడిగా అభిషేకించ బడ్డారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో జపాన్ దేశము ఈయనకు రెండు పర్యాయములు మరణ శిక్షను విధించింది. అయినాను ఆశ్చర్యకరంగా తప్పింప బడ్డారు. 1950 లో స్పెషల్ బిషప్ ఆ నియమించ బడిరి. తదుపరి పార్లమెంట్ సభ్యునిగా కూడా నియమితులయ్యారు.

అండమాన్స్ లో తెలుగు క్రైస్తవ్యపు కాంతి పుంజాలు

1858 లో అండమాన్స్ లో కర్కశ కారాగార శిక్ష ప్రారంభించిన నాటినుండి తెలుగు వారు కూడా ఈ దీవిపై ఉనికిని కలిగి వున్నట్లు దాఖలాలున్నాయి. అయితే 1961 శ్రీ ఎం.జి. మెషేక్ రాసిన ఒక సంఘ రిజిస్టర్ ని బట్టి తెలుగు క్రైస్తవ సంఘం గూర్చి కొంత సమాచారం తెలుస్తూంది. దీనిని బట్టి మెషేక్ తో బాటు కే.ఎస్. రావ్, డి. సామ్యూల్ అనే మరో ఇద్దరు 1958 లో ఈ దీవికి వచ్చి క్రిస్మస్ దిదాన ఆరాధనా స్థలం గూర్చి వెతకడం జరిగింది. హెడ్డో లో ఒక మందిరాన్ని చూచి అక్కడ ద్వారా పాలకునిగానున్న వ్యక్తిని కలిసి ఆ మందిరంలో ఆరాధించుకోవచ్చానని అడిగాడు. వీరు తెలుగు

మాట్లాడడం గమనించిన జి. సామ్యూల్ అనే సహోదరుడు వీరిని పాస్టర్ తంగరాజ్ వద్దకు తోడుకొని వెళ్ళాడు. పాస్టర్ తంగరాజ్ వారితో ఆప్యాయంగా అచ్చ తెలుగు భాషలో మాట్లాడి ఆరాధనకు ఆహ్వానించాడు. అతి త్వరలోనే ముగ్గురు తోమ్మండుగురుగా పెరిగారు. 1960 లో కొంతమంది క్రైస్తవేతరులు కూడా వీరితో కలిసి ఆరాధనలో పాల్గొనడం మొదలు పెట్టారు. వీరందరూ కలిసి ఆంధ్ర ప్రాంతం నుండి అనేకులు ఈ దీవులకు రావాలనీ, తెలుగు సంఘం ప్రారంభం కావాలనీ కన్నీళ్ళతో ప్రార్థించారు.

అనూహ్యమైన రీతిలో పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ లో పనిచేయడానికి 150 మంది పనివారిని మెయిన్ లాండ్ నుండి తీసుకు రావలసిందిగా అండమాన్ ప్రభుత్వం మెషేక్ ను కోరింది. మెషేక్ తెచ్చిన వారిలో కొందరు క్రైస్తవులు కూడా వున్నారు. వీరిని ప్రభుత్వం దిగ్లిపూర్, పెర్రర్, గుంజ్ హేవ్లాక్ ఐలాండ్ తదితర ప్రాంతాలకు పంపింది. ఈ పనివారిలో నున్న క్రైస్తవుల ద్వారా ఆయా ప్రాంతల్లో తెలుగు సంఘులు స్థాపించ బడ్డాయి.

1961 లో సుమారు వంద మంది తెలుగు క్రైస్తవులతో ‘‘ఆంధ్రా తెలుగు క్రిస్టియన్ మెథడిస్ట్ కాంగ్రిగేషన్ స్థాపించబడింది. ఆది క్రైస్తవ విషనరీల అవిరళ కృషి, త్యాగాల ఫలితంగా దీవులన్నిటిలో క్రైస్తవ్యం స్థిరపరచ బడింది. ఒక శతాబ్దం కంటే తక్కువ కాల వ్యవధిలో అండమాన్ నికోబార్ దీవులలో క్రైస్తవ్యం అనూహ్యమైన విధంగా ఎలా విస్తరించిందో ఈ క్రింది పట్టికలు తెలియ జేయ గలవు.

1906 మార్చ్ 31కి అండమాన్ దీవులలోని మతవారీ జనాభా ఈ విధంగా వుంది.

1906 నాటికి కేవలం 451 మందిగా వున్న క్రైస్తవులు 2001 నాటికి 77178 గా తయారయ్యారు? దీనికి కారణం మిషనరీల నిస్వార్థ సేవేనని చెప్పక తప్పదు.

పరిశీలించిన గ్రంథలు:

ఫాం దాస్: The Andaman Islands - Imperial Gazetter 1901

ఎం.వి.పోర్ట్ మన్: A History of Our Relations with the Andamanese.

ఐ సి ఎం ఎఫ్ దశ వార్శికోత్సవ సావనీర్.

	క్రిస్టియన్స్	హిందువులు	ముస్లింలు	బౌద్ధులు	ఇతరులు	మొత్తం
సివిల్	58	38	10	1	-	107
మిలిటరీ	155	202	157	-	3	517
నావికులు	12	-	2	-	-	14
పోలీస్	2	382	211	-	-	595
స్వతంత్రులు	80	1188	341	5	8	1622
ఖైదీలు	37	8097	3927	2468	167	14696
పిల్లలు	71	906	351	5	8	1341
మొత్తం	415	10823	5000	2479	186	18905

మతము	1961	1971	1981	1991	2001
హైందవులు	32781	70134	121793	189521	246589
ముస్లింలు	7398	11655	16188	21354	29265
క్రైస్తవులు	17973	30342	48274	67211	77178

దానియేలు, మిత్రులు - ఒక సమీక్ష

ఒక భూకంపం, రక్షణ కోసం మనమేర్పరచుకున్న నివాస భవనాన్ని పునాదితో సహా పెకలించవచ్చు. ఒక పెను తుపాను మన జీవితకాలం సంపాదించుకున్న ఆస్తినంతా ఆర్పి వేయవచ్చు. ఒక హంతకుని తూటా దేశ చరిత్రను మార్చవచ్చు. ఒక తాగుబోతు డ్రైవరు అమాయకుడైన బాటసారిని బలితీసుకోవచ్చు. ఓ విడాకుల కేసు కుటుంబాన్ని అతలాకుతలం చేయవచ్చు. దేశం మొత్తన్ని టెర్రరిజం భీతి చెందించ వచ్చు. అంతర్జాతీయ విషాదాలేమి, వ్యక్తిగత దుస్సంఘటన లేమి మన ప్రపంచాన్ని భయానక వాతావరణంలో ముంచి వేయవచ్చు. మనకు జరిగే చెడుకాని, మంచికాని మన చేతిలో ఉండదు. అరిష్టాలైనా, ఆనందాలైనా మన స్వాధీనంలో ఉండవు. వేదనలు, మరణాలు, హత్యలు, ప్రకృతి వైపరీత్యాలు, జరిగినప్పుడు దేవుడెక్కడున్నాడు? ఉంటే ఇలా చూస్తూ మౌనంగా ఉంటాడా! అని ఆలోచిస్తూ నిరాశా నిస్పృహలతో దు:ఖం పాలై ఆరుస్తూ ఉంటాం.

25 శాతాబ్దాలకు పూర్వం దానియేలు కూడా ఇలాగే నిరాశలో కురుకుపోయి ఉండవచ్చు. కాని అలా దు:ఖపడలేదు. కలవరం చెందలేదు. స్వదేశమైన 'యూదా' శత్రువుల చేతిలో ఓడిపోయాక వేలాది మంది ప్రజలు పరదేశానికి చెరలో కొనిపోబడ్డారు. అహంకారి, నిరంకుశు డైన రాజును సేవించాల్సి వచ్చింది. విగ్రహారాధకుల మధ్య నివసించాల్సి వచ్చింది. ఇలాంటి సమయంలో క్రుంగుబాటు తోను, నిరాశతోను ఉండడానికి బదులుగా పదిహేడేళ్ల టీనేజ్ యువకుడు దానియేలు తన దేవుని యందలి విశ్వాసంతో బహుధైర్యంగా గడిపాడు. దేవుడైన యెహోవా సర్వోన్నతుడని, ఆయన తన ప్రణాళిక చొప్పున సర్వదేశాలను, సర్వప్రజలను నడిపించగలడని క్లిష్ట పరిస్థితుల్లో కూడా గాఢంగా నమ్మాడు.

తెలిసీ తెలియని వయసులో, ఇంకా పసితనం వీడని యువకులు సాధారణంగా పొరపాట్లు చేస్తుంటారు. అది సహజం. కాని మాటల ద్వారా కాని, చేతల ద్వారా కాని ఏ పొరాపాట్లూ చేయని యువకుడు దానియేలు. రాజుల హృదయాన్ని ఎంతగానో చూరగొంటాడు. దానియేలు, అతని ముగ్గురు మిత్రులు వాళ్ల దేశం (యూదా) నుండి యౌవ్వన దశలో చెరపట్టపడి పరదేశానికి వలస వెళ్లారు (exile). కాని వాళ్లకున్న ప్రత్యేకత ఉద్యోగుల్ని చేశాయి. తమ వ్యక్తిత్వానికి అంతరాయం కలుగకుండా వృత్తి ధర్మాన్ని నిర్వహించారు. దేవుని యందున్న నమ్మకాన్ని ధృఢ విశ్వాసాన్ని సడలించుకోక పోవడం దానియేలు కున్న గొప్ప గుణం. మొదటగా గుర్తించే నైజం. దేవుని సంకల్పాన్ని తన జీవితానికి అనుగుణంగా మలుచుకున్నాడు. ఆయన విధుల్ని అన్వయించు కున్నాడు.

అతని కున్న మంచి అలవాట్లు మారకుండా నిరోధించుకున్నాడు.అతని భౌతికాహారంగానీ, (Physical diets), ఆత్మీయహారం కానీ (Spiritual diets) దేవుని సాహచర్యానికి ముఖ్య భాగమయింది. తేలికైన ఆహారం సేవించి ప్రార్థనా పరంగా జీవించాడు. యువకులు అధికార సేవల కోసం శిక్షణ (Training) తీసికునేటప్పుడు రాజుగారు భుజించే పదార్థాలన్నీ నేరుగా బల్లమీద నుండి (Dining Table) తీసికొని తినే అవకాశం, అర్హత వారికుండేది. కాని యుక్తియుక్తంగా రాజు భోజనాన్ని నిరాకరించి చాలా తేలికైన శాక ధాన్యాలతో కూడిన పరిమితమైన ఆహారాన్ని సేవించారు. ఈ మెనూ (Menu)తో తానెంత ఆరోగ్యంగా ఉన్నాడో రుజువు

వర్చాడు. ప్రార్థనలో నిరంతరం మమేకమై దేవునితో మాట్లాడుతూ ఉండడం ఆయన దినచర్యగా, ఒక అలవాటుగా మారింది. ఆయన నిర్ణయాలూ ధృఢ నిశ్చయాలూ (Convictions) సింహాల గుహలో పడవేసినా సడలించలేదు.

బలమైన నిర్ణయాలు నిరంతర గౌరవాన్నీ కీర్తినీ కల్పస్తాయి. మారిన పరిస్థితులలో కూడా ఇలాంటి నిర్ణయాలే మనం బలగా నిలుపుకోవాలని, ఎన్ని అటంకాలు ఎదురైనా దేవుని ధ్యేయం చొప్పున మన కార్యాలుండాలని, ఆలక్ష్యాలే శోధనల నుండి తప్పించి నిలకడనూ, గౌరవాన్నీ కల్పిస్తాయనీ దానియేలు జీవితం మనకు తెలియ జేస్తుంది.

దానియేలు గురించి అతి మంచి వాక్యం:- (5:12) “ఈ దానియేలు శ్రేష్ఠమైన బుద్ధిగల వాడై కలలు తెలియ జేయుటకును, మర్మము బయలు పరచుటకును, కఠినమైన ప్రశ్నలకుత్తర మిచ్చుటకును, జ్ఞానమును, తెలివియు గలవాడుగా కనబెను.”

(“This man Daniel, whom the King names Belteshazzar has exceptional ability and is filled with divine knowledge and understanding. He can interpret dreams, explain riddles, and solve difficult problems.”)

పై ఆంగ్ల వాక్యాలు దానియేలు వ్యక్తిత్వాన్ని మరింత ప్రకాశింప జేశాయి. ‘రాజు పేరిడిన బెల్తెషాజరును దానియేలు అసాధారణ సామర్ధ్యం కలవాడనీ, దావ్య జ్ఞానమూ, గ్రహణ శక్తీ కలవాడనీ, కలలయొక్క అర్ధవివరణ చేయగలడనీ, రహస్యాలను (మర్మాలను) విశదపరచగలడనీ, జటిల సమస్యల్ని పరిష్కరించ గలడనీ తెలియ జేయ బగింది. దానియేలు అమీత మేధాసంపత్తికి, వ్యక్తిత్వానికి ఈ వాక్యాలే కొలమానాలు...

అంజూరపు చెట్లు పూయకుండినను ద్రాక్షచెట్లు ఫలింపకపోయినను ఒలీవచెట్లు కాపులేకయుండినను చేనిలోని పైరు పంటకు రాకపోయినను గొఱ్ఱెలు దొడ్డిలో లేకపోయినను సాలలో పశువులు లేకపోయినను నేను యెహోవాయందు ఆనందించెదను. నా రక్షణకర్తయైన నా దేవునియందు నేను సంతోషించెదను.

హబక్కూకు 3: 17-18.

గ్రంథం

సంక్షిప్త వృత్తాంతం

ఇది బబులోను రాజుల పాలనలో జరిగిన చరిత్ర. (క్రీ.పూ. 605-536 మధ్య) క్రీ.పూ. 605 లో దానియేలు నెబుకద్నెజరు చేత చెరపట్టబడి బబులోను దేశానికి తరలించుకొని వెళ్లినవారిలో ఒకడు. ఈ గ్రంథం చరిత్ర గురించి తెలియ జేయడమే కాక దేవుని విశ్వసించిన యూదులు గురిచీ, భూమ్యాకాశాలెలా దేవుని నియంత్రణలో ఉంటాయే దాని గురించీ, ప్రకృతినీ, దానిశక్తినీ, రాజ్యాలనూ వాటి ప్రారబ్ధాన్నీ, (ఉత్థాన పతనాలను); తనను విశ్వసించిన జనుల భద్రతనూ తెలియ జేస్తుంది.

దేవుడు సర్వోన్నతుడు సర్వశక్తిమంతుడు. నిరంతరం బబులోను చరిత్ర కొనిసాగిస్తూ, దాని చుట్టూ పరిభ్రమిస్తూ, ప్రజల గమ్యాలను, విధి విధానాలను నియింత్రిస్తూ ఉండడం గ్రంథంలో కనబుడుతుంది.

రాజైన నెబుకద్నెజరు యేరూషలేమును మట్టడించి జయించిన తర్వాత జరిగిన వృత్తాంతం ఈ గ్రంథంలో పొందుపరచబడింది. యూదా రాజైన యెహో యారీము పాలనలో నెయుకద్నెజను దండెత్తి స్వాధీనం చేసుకున్నపుడు లొంగిపోయిన రాజు దేవుని మందిరంలో శేషించన ఉవకరణాలన్నింటిని నెబుకద్నెజరు కవ్వగిస్తాడు. వాటినన్నింటినీ షీనారు దేశానికి వెళ్లి తనదేవతాలయంలోని బొక్కసంలో ఉంచాడు.

ఈవృత్తాంతం జరుగుతుండ గానే హఠాత్తుగా దృశ్యం మారుతుంది. దానియేలు, అతని ముగ్గురు మిత్రులు, రాజు భవనంలో ఉన్నత పదవులు నిర్వహించడం ఆదిగా గల విషయాల వైపు మరలుతుంది.

దానియేలు, అతని ముగ్గురు మిత్రులైన హనన్యా, మిషాయేలు, అజర్యా బబులోను ప్రభుత్వంలో ఉన్నతమైన పదవులు నిర్వహిస్తారు. ప్రత్యేకించి దేవుని తిరుగులేని ప్రణాళికల గూర్చి నెబుకద్నెజరు కలలు కన్నపుడు ఆ కలల మర్మం విప్పే సామర్థ్యం దానయేలు కుండడం వల్ల, పాలకుడైన ప్రధానిగా ప్రధానాధికారిగా గొప్ప స్థానాన్ని ఆక్రమించాడు. ఆ తర్వాత నెబుకద్నెజరు చేయించి బంగారు ప్రతిమకు మొక్క లేదన్న కారణాన ముగ్గురు మిత్రుల్ని రాజు అగ్నిగుండంలో పడవేయిడం, దేవుడు వారిని రక్షించడం వంటి విషయాలు దేవుని మహిమను తెలుపుతూ ఉంటాయి.

నెబుకద్నెజరు తర్వాత బెల్షస్సరు బబులోను పాలించాడు. నగరు గోడ పూత మీద వ్రాయబడిన దేవుని సందేశం అతనికర్థం కాలేదు. అ వ్రాత యొక్క మర్మాన్ని, భావాన్ని తెలియ జేయడానికి దానియేలును పిలిపించాడు. బబులోను దేశం పారసీక - మాదీంయుల చేతుల్లో బడి పతనమౌతుందని దానియేలు చెబుతాడు. ఆ జోస్యం ఆ రాత్రే నిజమౌతుంది. మాదీయుడైన దర్యావేషు బబులోను సామ్రాజ్యాన్ని జయిస్తాడు.

ఆ తర్వాత దర్యావేషు తన సలహాదారులు అధిపతులపై దానియేలును ప్రధానాధిపతిగా నియమిస్తాడు. ఆయన కిచ్చిన యీ విశేషాధికారం తదితర ప్రధానులకు అధిపతులకు ఆగ్రహం కలిగిస్తుంది. వీరంతా రాజును ఒప్పించి దేవుని ప్రార్థించకుండా, రాజును మాత్రమే ప్రార్థించాలని చట్టం చేసి దానియేలును చంపాలని చూస్తారు.

ఇలాంటి చట్టం చేసినప్పటికీ సర్వోన్నతుడైన దేవునికే నిరంతరం ప్రార్థనలు కొనసాగిస్తాడు దానియేలు. ఫలితంగా ఆకలిగొన్న క్రూర సింహాల బోనులో పడవేసి వాటికాహారంగా

మరణించాలన్న శిక్ష వేయబడుతుంది. ఆ ప్రకారం శిక్షకు గురైనప్పుడు దేవుని ప్రమేయంతో దానియేలు క్షేమంగా బయటకి వస్తాడు. ఆ సింహాల నోళ్లు మూయించి దేవుడతనిని రక్షిస్తాడు.

బెల్షస్సరు పాలనలోనూ దర్యావేఝ పాలన లోనూ, కోరేషు పాలనలోనూ దానియేలుకు వరుసగా కొన్న దర్శనాలు కలుగుతాయి. ఈ కలలన్నీ దేవుని భవిష్యత్ ప్రణాళికల్ని ప్రతీకాత్మకంగా (symbolic) తెలుపుతాయి. అవన్నీ బబులోను రాజ్యపాలనా ప్రారంభం నుండి అంతమయ్యే కాలం దాకా జరిగే ప్రణాళికలుగా ఉంటాయి. దేవుడిచ్చే రక్షణకూ, విమోచనానికీ పూర్వరంగంగా (background) కనబడతాయి. పరిశుద్ధ గ్రంథంలో ప్రవచింపబడిన ప్రవచనాలన్నిటికీ కీలకంగా, ఆయువు పట్టుగా ఉంటాయి.

దానియేలు, అతని ముగ్గురు మిత్రులు రాజుగారి భోజనాన్ని తినడానికి నిరాకరించారు. రాజు చేసిన ప్రతిమను మొక్కడానికి తిరస్కరించారు. అలా నిరాకరిస్తే మరణశిక్ష తప్పదని తెలిసికూడ తిరస్కరించారు. తమ దేవుడైన యెహోవాను ప్రార్థించారు. ఈ పాప ప్రపంచంలో పవిత్రంగా ఎలా జీవించాలో తెలియడానికి యీ నలుగురు మిత్రులే మనకు ఉదాహరణలు. దేవుని యందు నిబద్ధత (loyalty) కలిగి తమను తాము అంకితం చేసుకున్నారు. ఫలితాలెంత దారుణంగా పరిణమించినా నిజదేవుని సేవించడంలో స్థిర నిశ్చయంతో మెలిగారు. తమ జీవితాల పట్ల స్పష్టమైన లక్ష్యం ఉంది కాబట్టి నాస్తిక సమాజం నుంచి, విగ్రహారాధకుల నుంచి ఎదురైన ఒత్తిడులకు లొంగ లేదు.

దానియేలుకు కలిగిన దర్శనాలన్నీ చెరలో వెళ్లిన దేవుని ప్రజల యొక్క నమ్మకాన్నీ, విశ్వాసాన్నీ తెలియ జేస్తాయి. చరిత్ర ఆ సాంతం దేవుని అధీనంలో ఉంటుందని, నిజదేవుని విశ్వసిస్తూ ఆయన కొసం ఓపికగా ఎదురు చూడాలని బోధిస్తాయి.

బబులోను దేవతల్ని పూజించకుండా వారి ఆచార సాంప్రదాయాలను పాటించకుండా, వారి జీవత విధానాలు అనుసరించకుండా పరదేశం పాలనలో దానియేలు నిశ్చలంగా ఉండగలిగాడు.

ప్రస్తుత కాలంలో దేశాలు, రాజ్యాలు అన్నీ ప్రపంచం తమ నియంత్రణలో (control) ఉండాలని పోటి పడుతున్నాయి. దేవునికి సమస్తం తెలుసు. లోకం పోకడల కన్నిటికీ ఆయనే in-charge. ఆయనదే భారం. తిరుగుబాటు చేసే నాయకుల్ని తొలగించేదీ, మరలా నిలిపేదీ ఆయనే. ఓడించి వశపర్చుకొనేదీ ఆయనే. ఈ క్రమంలో ఎవ్వరూ మినహాయింపు కాదు.

ఒకానొకరోజు క్రీస్తు రాజ్యం వస్తుంది. ప్రభువు ప్రపంచ రాజ్యాలనన్నింటినీ తొలగించి వైవసం చేసుకొవడం జరుగుతుంది. క్రీస్తు లోనే మన భద్రత ఉంటుందన్న నమ్మకం నిజమై తీరుతుంది. దేవుని విశ్వసించడామే మన జీవత ధ్యేయం కావాలి. ఈ నమ్మకం, విధేయత మనల్ని సక్రమ మార్గంలో నడుపుతూ శాంతి సమాధానాలను కలిగిస్తుంది. దానియేలు గ్రంథంలో మనం నేర్చే నీతి ఇదే.

షద్రకు, మేషాకు, అబేద్నెగో:-

జీవతంలో ఆనందం కలిగించే అంశం అవ్యక్త మధురమైన స్నేహం. అవసరాల్లో స్నేహం ఆదుకుంటుంది. కష్టాల్లో ఓదార్పునిస్తుంది. శ్రమల్లో సహకారం అందిస్తుంది. శ్రమలనేవి స్నేహాన్ని పరీక్షించడమే కాదు, బలపరుస్తాయి కూడ. దానియేలు, ముగ్గురు యువకులు మంచి స్నేహితులు. ఈ నలుగురు ప్రారంభం నుండి దేవుని విశ్వాసంలో కట్టబడ్డారు. రాజుగారి డైనింగ్ టేబుల్ నుండి తెచ్చిన ఆహారాన్ని తినడానికి వారు నారాకరించారు. రాజు భుజించే భోజనాన్ని, త్రాగే ద్రాక్షారసాన్ని పుచ్చుకొని తాము అపవిత్రులు కాకుండా కేవలం శాక ధాన్యాదులతో కూడిన ఆహారాన్ని (strict vegetarian food) తీసుకున్నారు. ఏవిధమైన పండ్ల రసాలు తీసుకోకుండా కేవలం మంచి నీళ్లు తాగారు. ద్రాక్షారసం మత్తుగొలిపేది. రాజు భోజనం

మంసాహారం. అందులో నిషిద్ధ బలిపశువు మాంసం కూడా ఉండి ఉండవచ్చు. అవి తీసుకుంటే అపవిత్రమైనట్లే. అందుకే నపుంసకుల అధిపతిని వినయంగా వేడుకొని శాకాహారం నీళ్లు తీసుకున్నారు.

వారు తీసుకున్న ఆహారం ప్రకృతి సిద్ధమయింది. చెట్లు నుండి పైరు నుండి (ఎలాంటి కల్తీ లేకుండా) వచ్చిన ఆహారం. అవి నిల్వ చేసినవి కావు. వాసనలు ఉండవు. తీపి, రంగు, కలవనివి. మెరుగు పెట్టినవికావు. రసాయనాలు మిళితం చేయని పరిశుభ్రమైన ఆహారాన్ని భుజించారు.

త్రాగడానికి కేవలం నీళ్లు మాత్రమే తీసుకున్నారు. మంచి నీళ్లల్లో ఎన్నో మంచి గుణాలున్నాయి. ద్రాక్షారసం మత్తు గొలిపేది. అందులో రాజు కోసం తయారు చేసేది మరింత మత్తు గొలుపుతుంది. దీన్ని త్రాగితే వ్యక్తులేరకంగా ఉంటారో పరిశుద్ధ గ్రంథంలో చెప్పబడింది.

నీరు శరీరానికి చాలా ముఖ్యం. 70 శాతం నీరు మనకందరాల్లోనే ఉన్నాయి. మెదడులో 80 శాతం నీరుంది. ఎముకల్లో 20 శాతం ఉంది. ప్రతి కణానికి నీరు అవసరం. మన శరీరం దేవుడు చేసిన అతిగొప్ప కళాఖండం. ఈ శరీరం ఎడతెగకుండా తన విధులు నిర్వహించడానికి నీటి అవసరం ఎంతో ఉంది. ఆహారం లేకపోయినా 3 రోజుల వరకు జీవించగలం కాని నీరు లేకుంటే కృశించిపోక తప్పదు. ఒకగ్లాను నీరు శరీరానికెన్నో మేళ్లను చేకూర్చుతుంది. ఖనిజాలను అందిస్తుంది. బరువును తగ్గిస్తుంది ఆహారానికి ముందు నీళ్లు త్రాగితే ఎక్కువ ఆహారం తినకుండా నిరోధిస్తుంది. జీరోకాలరీలు కలిగి రోగాలను తగ్గిస్తుంది. 79 శాతం నీరు బ్రెస్ట్ కాన్సర్‌ను తగ్గిస్తుందని వైద్యులు పరిశోధనలో తేలింది.

ఇన్నిగుణాల శాకాహారంలో, నీళ్లల్లో ఉన్నందు వల్ల ఈ నలుగురు యూదా యువకులు అవి మాత్రమే తీసుకొని వేలాది మంది యువకుల్లో ఎన్నిక కాబడి నెబుకద్నెజరు కొలువులో ఉన్నత పదవులు పొందారు. "వారి శరీరాలు దేవుని ఆలయంగా చేసికొని ఆయన ఆత్మను తమలో నివసింప జేసుకున్నారు. (1 కొరంథీ 3:16) తమ దేహంతో దేవుని మహిమ పర్చారు. (1కొరంథీ 6:19-20).

"ఎవడైనను దేవుని ఆలంయమును పాడు చేసిన యెడల దేవుడు వానిని పాడు చేయును. దేవుని ఆలయము పరిశుద్ధమైనది. మీరు ఆ ఆలయమై ఉన్నారన్న" పరిశుద్ధ వాక్యం మూలంగా వీరు రాజు ఆహారాన్ని తినకుండా, అపవిత్రమైనది మట్టుకోకుండా శరీరాన్ని కాపాడుకున్నారు. సజీవ యాగంగా వారి శరీరాలను దేవునికి సమర్పించు కున్నారు.

మరొక వ్యక్తిని విజయం వైపు నడిపించడం కంటె ప్రపంచంలో ఉన్నతమైన కార్యం ఏదీ ఉండదు. దానియేలు తన మిత్రుల్ని అలా నడిపించాడు. ప్రోత్సాహం ఆత్మకు ప్రాణ వాయువు లాంటిది. ఒకరినొకరు ఇలగే ప్రోత్సహించుకున్నారు. స్నేహానికి ఒక మంచి నిర్వచనం ఉంది "నీ గతాన్ని అర్థం చేసుకొనేవాడు, నీ భవిష్యత్తులో మంచి జరుగుతుందని ఆశించేవాడు, నిన్ను నిన్నుగా అంగీకరించేవాడు మంచి మిత్రుడు." ఇంత మంచి స్నేహాన్ని పొంది ఒకరినొకరు దేవుని విశ్వాసంలో బంధించుకున్నవారు దానియేలు, షద్రకు, మేషాకు, ఆబేద్నెగో మిత్రులు.

దానియేలు ప్రభుత్వకార్య నిర్వహణలో దూర ప్రాంతాలకు వెళ్లినపుడు ఈ ముగ్గురు యువకులు రాజు కొలువులో ఉన్నారు. చెరలో బబులోనుకు వలస వెళ్లినపుడు దానియేలుతో ఈ ముగ్గురు యువకులు ఉండడం వల్ల వారి స్నేహ బంధం మరింత బలపడింది. స్నేహానికి అసలైన అర్థంగా వీరు ముగ్గురు జీవించారు. కష్ట కాలంలో ఒకరి కొకరు తోడై ఒకే మాట మీద నిలబడ్డారు. వారి జీవితాల్లో దేవుని స్థానాన్ని ఎవరూ మార్చలేక పోయారు. చివరకు మరణానికి చేరువైనప్పుడు కూడా.

తన ప్రతిమకు సాగిలపడి మొక్కాలని నెబుకద్నెజరు ఆజ్ఞ జారీ చేసినప్పుడు వీరు ముగ్గురూ మౌనంగానే వ్యతిరేకించారు. ధైర్యాన్ని పంచుకొని నిశ్చలంగా

నిలబడ్డారు. వీరిని రాజాస్థానం నుండి తొలగించాలని కుట్ర పన్నిన ఇతర ప్రధానులు వారిపై అవిధేయత, రాజద్రోహం వంటి నేరాలను మోపి రాజుకు ఫిర్యాదు చేశారు. అది అబద్ధమని తేలిన తర్వాత నేరం మోపిన వారి శరీరాలు, ఎముకలు మిగులకుండా కాల్చివేయ బడ్డారు.

తన ప్రతిమకు సాగిలపడి మ్రొక్కనందుకు నెబుకద్నెజరు వీరిపై చాలా కోపించాడు. అయినా కొంత సమయం మిచ్చి ఆలోచించు కొమ్మన్నాడు. ఈలోగా వారు మనసు మార్చుకొని రకరకాల సంగీత ధ్వనులతో తన ఆర్కెస్ట్రా ప్రారంభం కాగానే మొక్కాలని ఆదేశించారు. లేకుంటే అగ్నిగుండ మరణం తప్పదని చెప్పాడు. ఈ ఆదేశం వారి స్నేహానికి నిజమైన, గుర్తించ తగిన, గొప్ప సందర్భం, మరణం వారి స్నేహాన్ని శాశ్వతంగా విడదీయబోతున్నపుడు ఒక చిన్న అంగీకారం లేదా రాజీపడడం జరిగి ఉంటే నిరంతరం కలిసి ఉంటూ, స్నేహం కొనసాగిస్తూ ఆనందంగా ఉండేవారు. అన్యదేశాల ప్రజలను సేవించడంతో పాటు తమ దేవుని కూడా సేవిస్తూ ఉండేవారు.

కాని వారెలాంటి రాజీ పడలేదు. మొదటి నుండి దేవుని విశ్వాసంలో ఒకరి కొకరు ఐక్యంగా కట్టుబడి ఉండడం వల్ల తమ విశ్వాసం వషమూరితం కావడానికి సమ్మతించలేదు. దేవుని యందు ధృఢమైన భక్తితో తమ జీవితాలను ప్రభువుకే అప్పగించి మరణానికి వెనుకంజ వేయకుండా నిలబడ్డారు. ఇందుకు దక్కిన ఫలితం ఘన విజయం. వీరి గుణాధిక్యం తెలిపే వచనాలు గ్రంథంలో ఉన్నాయి. (చదవండి 3 అధ్యా 16-18).

రాజు ముగ్గురుని మండే అగ్నిగుండంలో వేస్తే అతనికి అందులో నలుగురు తిరుగాడడం చూచాడు. ఆ ముగ్గురితో పాటు సంచరించిన మరొక వ్యక్తిని చూచి ''దేవుని కుమారుని వలే ఉన్నాడని'' పలికాడు. (Fourth like is a Son of the Gods') (నాల్గవ వాని రూపము దేవతల రూపమును బోలి ఉన్నదని తెలుగు గ్రంథంలో వ్రాయబడింది). అన్య దేవతారాధకుడైన రాజుకు దేవతలందరికీ దేవుడైన మహాదేవుని కుమారుడెలా ఉంటాడో తెలియదు. ఇంతకు మందెప్పుడూ చూడలేదు. ఇప్పుడు చూచాడు. దేవుని కుమారుని (ప్రభువైన క్రీస్తుని) చూచానని పలికాడు.

ప్రభువు తన పరలోకపు సింహాసనం నుండి లేచి ఆకాశపు వాకిళ్లు నక్షత్రాలు నిచ్చెనగా వేసికొని భూమికి దిగి ఉంటాడు. మనుష్య రూపాన్ని ధరించి అగ్నిగుండం వద్దకు వచ్చి దాని తలుపు తెరచి లోపలకు ప్రవేశించి అగ్నిని ''చల్లబడుము'' అని ఆదేశించి ఉంటాడు. ఈ ఆదేశంతో అగ్నిగుండం వేడిని కోల్పోయి చల్ల బడింది. మండే జ్వాలలు మంచు కుప్పలయ్యాయి. ముగ్గురు యువకులు కడిగిన ముత్యాల్లా బయటకు వచ్చారు.

భూమ్యాకాశాలను, ఆకాశ జ్యోతులను (సూర్య చంద్ర నక్షత్రాల్ని) జలరాశుల్ని, వెలుగును (అగ్నిని) దేవుడు సృష్టించినపుడు అవన్నీ ఆయన నియంత్రణలో ఉంటాయి. ఈ యువకులకు హాని కలుగకుండా అగ్నిని శాసించ గలిగాడు. వారు తమ ముఖములను, చేతులను నీళ్లకు బదులుగా నిప్పుల్లో కడుక్కున్నారు. నిప్పుల్లో స్నానం చేసి శరీరాలకు వన్నెలద్ది నవనవలాడుతూ బయటకు వచ్చారు. వచ్చిన పని ముగియడంతో దేవకుమారుడు అంతర్ధానమయ్యాడు.

అగ్నిని సృష్టించిన దేవుడు అగ్నినుండి తప్పించ గల సమర్థుడు. ఉక్కును, ఇనుమును ద్రవంగా కరిగించగల ఒక మహా కొలిమిలో పడిన వాడెవ్వడూ బ్రతకడు. అలా బ్రతికడం జరిగితే అది అగ్నిని సృష్టించిన ఆది దేవుని మహిమ మాత్రమే.

''నీవు జలములలో బడి దాటునప్పుడు నేను నీకు తోడైయుందును నదులలో బడి వెళ్లునప్పుడు అవి నీ మీద పొర్లి పారవు నీవు అగ్ని మధ్యను నడుచు నప్పుడు కాలిపోవు. జ్వాలలు నిన్ను కాల్చవు.'' అని ఇశ్రాయేలుకు చేసిన వాగ్దానం ఇలా యెహోవా దేవుడు

నెరవేర్చుకున్నాడు. (యేషయా 43:2)

"దేవుడు కంసాలి అగ్నివంటి వాడు. వెండిని శోధించి నిర్మలము చేయువాడు." (మలాకీ 3:3). అగ్నివంటి వాడైన ప్రభువు ఈ యువకుల్ని తనలో ముంచి శుద్ధి చేశాడు. మరింత నిర్మలం చేశాడు.

మనమూ కొన్ని సార్లు మండే అగ్నిగుండాల్లో పడిపోతుంటాం. పరీక్షల్లో అర్థంకాని పాఠ్యాంశం (subject) విద్యార్థికొక అగ్నిగుండం, భయం, బెదిరింపు ఒక అగ్నిగుండం. విమర్శలు, అపవాదాలు అగ్నిగుండాలు. ఒంటరి తనం ఒక అగ్నిగుండం. ప్రియమైన వారిని, సంతానాన్ని పోగొట్టు కోవడం అదొక మండే అగ్నిగుండం. పరీక్షల్లో fail అయితే ఆమంట భరించలేక కొందరు, తిట్లు, నిందలూ, భయాలు, బెదిరింపులు, విమర్శలు తట్టుకోలేక మరి కొందరు ఆత్మహత్యలకు పాల్పడడం తెలిసిందే. అవన్నీ వారికి మండే అగ్నిగుండాలే.

విమర్శించడాన్ని గురించి ప్రభువు కూడ శిష్యులతో అన్నాడు. "నన్ను విమర్శించారు. మిమ్ములను కూడ విమర్శిస్తారు" అని. విజయానికీ విమర్శ ఉంటుంది. అపజయానికీ విమర్శ ఉంటుంది. మంచి చేసినా విమర్శే, చెడు జరిగినా విమర్శిస్తూనే ఉంటారు. ఈ విమర్శ ఒక కొలిమిలా మనల్ని మండిస్తుంది. అంతరంగంలో విపరీతంగా బాధించే సమస్య కూడ అగ్నిగుండం కావచ్చు. ఆకస్మాత్తుగా సంభవించి మనసును అల్ల కల్లోలం చేసే దుర్ఘటన మరింత మండించే కొలిమి. ఒక్కొక్కరి విషయంలో ఎవరికీ తెలియని ఏదో ఒక విషయం, ఎవరితో చెప్పుకోలేని, ఎవరూ గుర్తించలేని ఏదో ఒక వేదన అగ్ని గుండంగా కాల్చి వేయవచ్చు.

కాని దేవునియందు అపారమైన విశ్వాసం ఉన్నవారికి ఈ కొలిమిని దాటడం ఏమంత కష్టం కాదని యూదు యువకుల జీవితం నేర్పుతుంది.

ఒంటరి బ్రతుకు ఒక అగ్నిగుండం. ఒంటరి తనాన్ని కొందరు పోగొట్టు కోలేరు. అందులో వడి కాలిపోతుంటారు. అయిన వారిని కూడ సమిధలుగా మండిస్తూ ఉంటారు. అదో రకమైన వేదనలు, శోధనలు, శ్రమలు మనకు దేవుడు కలుగ జేసే పరీక్షలు. "మిమ్ము శోధించుటకు మీకు కలుగుచున్న అగ్నివంటి మహాశ్రమను గూర్చి మీకేదో ఒక వింత సంభవించినట్లు ఆశ్చర్యపడకుడి. క్రీస్తు మహిమ బయలు పరచ బడినప్పుడు మీరు మహానందంలో సంతోషించు నిమిత్తము క్రీస్తు శ్రమలలో మీరు పాలివారై యున్నంతగా సంతోషించుడని" పేతురు మహాశయుడు శ్రమల్ని అగ్నితో పోలుస్తూ బోధించాడు.

దేవుడు మనకు చిన్న చిన్న అగ్నిగుండాల వంటి పరీక్షలు కలిగిస్తాడు. వాటి నుండి బయట పడినప్పుడు మరింత మెరుగ్గా ఉంటాం. చిన్న చిన్న అగ్ని గుండాలు తట్టుకుంటే పెద్ద పెద్ద అగ్ని గుండాలను ఎదుర్కోగలం.

విశ్వాస బలంతో వాటిని అధిగమిస్తే దేవుని అభినందన అందుకోగలం. "నేను నిన్ను పుటమి వేసితిని. వెండిని వేసినట్లు కాదు. ఇబ్బంది కొలిమిలో నిన్ను పరీక్షించితిని" అని దేవుడు యెషయాతో స్వయంగా చెప్పినందువల్ల (యెషయా 48:10) మనకూ శ్రమల కొలిమి ఒక పరీక్షగా ఉంటుంది. చిన్న చిన్న పరీక్షలు పాసైతే పెద్ద పెద్ద పరీక్షలకు సిద్ధపడినట్లే.

షద్రకు, మేషాకు, అబేద్నెగో అనే ఆ ముగ్గురు యువకులు మొట్ట మొదటగా (బబులోను రాజు చెరలో వెళ్లి) రాజుగారి భోజనం బల్ల నుండి తెచ్చిన ఆహారమనే అగ్ని గుండం పరీక్షను తట్టుకున్నారు. ఇది వారికొక చిన్న కొలిమి.

విజ్ఞాన వివేకాల్లో ఎందరో యువకుల అర్హత పరీక్ష అనే చిన్న చిన్న గుండాన్ని దాటి ఈ ముగ్గురు విజేతలై నిలిచారు. చివరకు రాజు ప్రతిమను సాగిలపడి మ్రొక్కడమనే పరీక్షలో అసలైన మండే అగ్ని గుండంలో పడద్రోయ బడి మరణం అంచు వరకు వెళ్లి, మృత్యుంజయులై బయట బడ్డారు.

దేవుని విశ్వాసంలో, ధైర్య సాహసాల్లో, నిజాయితీ, చిత్తశుద్ధిలో షద్రకు, మేషాకు, అబేద్నెగో అనే యీ ముగ్గురు యూదు యువకులు సర్వులకూ ఆదర్శమూర్తులు.

"నెబుకద్నెజరూ! యిందును గురించి నీకు ప్రత్యుత్తర మియ్యవలె నన్న చింత మాకు లేదు. ।వేము సేవించు చున్న దేవుడు మండుచున్న వేడిమిగల యీ అగ్నిగుండములో నుండి తప్పించి రక్షించుటకు సమర్థుడు. మరియు నీవశమున పడకుండ ఆయన మమ్మును రక్షించును; ఒక వేళ రక్షింపక పోయినను। రాజా నీ దేవతలను పూజింపమనియు – "నీవు నిలువ బెట్టించిన బంగారు ప్రతిమకు నమస్కరింప మనియు తెలిసికొనుము" అని పలికిన యీ వాక్యాలు వారి అత్యున్నత గుణశీలాలు మహోన్నతంగా తెలిపాయి. వారెంత దేవుని విశ్వసించి పలికినప్పటికి అగ్నిగుండం నుండి రక్షించబడడం అనేది వారికి తెలియదు. బ్రతుకుతామని కూడ ఊహించలేదు. అక్షరాలా దేవుని కుమారుడు వచ్చి వారితో సంచరిస్తాడన్న ఊహ కూడా వారికి లేదు. దేవుడు రక్షించగలడు, ఒకవేళ రక్షించకపోయినా మేము నీ బొమ్మకు మొక్కేదిలేదని ఖచ్చితంగా చెప్పడం వల్ల వారు క్రైస్తవ లోకంలో అజరామరంగా నిలిచారు.

– డా. ఇందిరాదేవి కాకర్లమూడి

అయితే యేసు వారియొద్దకు వచ్చి – పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు, నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొన వలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను. **మత్తయి 28: 18 – 20.**

సి.బి. మిషనరీ వైతాళికులు - వారి సేవాఫలితములు

కె.ఎ. రత్నయ్య, బి.ఎ., రిటైర్డు తహశీల్‌దారు
'మిస్సమ్మ' నిలయము, చిట్టివలస - విశాఖజిల్లా

ద్రాక్షావల్లి వారి సౌజన్యంతో

(క్రీ॥ శ॥ 1867 సం॥రములో ఒంటారియే మరియు క్విబెక్ రాష్ట్రములలోని బాప్టిష్టు వారు అమెరికా బాప్టిష్టు మిషను వార్కి భరతదేశములో (కోస్తా జిల్లాలో) మిషనరి సేవలో సహాయపడు నిమిత్తము ఒక సహాయ కూటమిగా (సొసైటీ) ఏర్పడిరి. ఈ సహాయ కూటమి, అమెరికా బాప్టిష్టు మిషను వారితో కలిసి పని చేయుట కొరకు రెవ. టింఫని మరియు రెవ. మెక్లారిన్‌లను కోస్తా జిల్లాలకు పంపించి యుండిరి. వీరిరువురు అప్పటికి సి.బి. మిషనుకు చెందిన మిషనరిలు కాకపోవుట ప్రత్యేక గమనార్హము.)

"సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడును గాను..."

భారతదేశమునకు రెవ. ఎ.వి. టింఫని దంపతుల మిషనరి ప్రయాణము (తదుపరి భాగము)

మన మిషనరి టింఫని దంపతులు మద్రాను చేరుకొనిన తరువాత, అక్కడ నుండి 100 మైళ్ళ దూరములో గల 'నెల్లూరు' పట్టణము చేరుకొనుటకు కావలసిన ఏర్పాట్లు చేసుకొనిరి. అది వేసవి కాలమగుటచే భరించలేని అధిక ఉష్ణోగ్రత మూలముగ ఏర్పడిన ప్రతికూల వాతావరణమును బట్టి వారు రాత్రి సమయములలో ప్రయాణము సాగించవలసి వచ్చింది. 'టింఫని' అమ్మగారిని మాత్రము పల్లకిలో మోసుకుని వెళ్ళి యుండిరట. వారి వస్తు సామగ్రి అంతయు ఎడ్లబండ్లలో తీసుకొని వెళ్ళియుండిరి. రెవ. టింఫని మాత్రము పల్లకిలోగాని, ఎడ్లబండిలోగాని ప్రయాణము చేయుట మిక్కిలి అసౌకర్యమని భావించి, కాలినడకన నెల్లూరు పట్టణము చేరియుండిరి. నెల్లూరు పట్టణములో క్రీ॥ శ॥ 1849 సం॥రము నుండి సేవ చేయుచున్న అమెరికన్ బాప్టిష్టు మిషనుకు చెందిన 'జివెట్' దంపతులు, అప్పటి నెల్లూరులోని స్థానిక తెలుగు క్రైస్తవుల సంయుక్తముగ రెవ. టింఫని దంపతులకు మహా సంతోష సమాధానములతో అఖండ స్వాగతము పలికి యుండిరి.

అతిథి సత్కారములు చేయుటలో పేరుగాంచిన 'జివెట్' దంపతుల గృహములో టింఫని దంపతులు తెలుగు భాషను, ఆంధ్ర సంస్కృతిని సాంప్రదాయములను చాలా వరకు నేర్చుకొని యుండిరి. సమయము లభించినపుడు రెవ. టింఫని పరిసర గ్రామములకు సువార్త ప్రచారము కొరకు వెళ్ళెడివారు. అటు తరువాత ఆయన, 'ఒంగోలు' లో అమెరికన్ బాప్టిష్టు మిషను తరపున సేవ చేయుచున్న మరియొక మిషనరి రెవ. 'జె.ఇ. క్లొ' తో కొంత కాలము గడిపి ఆయనతో కలిసి సేవ చేసి యుండిరి. అచటనే ఆయన పొందవలసిన అనుభవము, అనుభూతి, ఆనందము, క్రీస్తు నందు సమాధానము పొంది యుండిరి. కెనాడా దేశము నుండి వచ్చిన రెవ. టింఫని నెల్లూరు ప్రాంతములో యున్న స్థానిక తెలుగు క్రైస్తవుల మధ్యను కొంత కాలము గడిపిన పర్యవసానముగ, 'ఒంగోలు' పట్టణ పరిసర ప్రాంతములలో చాలామంది ఉజ్జీవింపబడి సుమారు 100 మంది బాప్తిస్మము పొందుటకు సిద్ధపడి యున్నారని రెవ. 'జివెట్' తన నివేదికలో వ్రాసి యుండెను. నెల్లూరు ప్రాంతములో రెవ. టింఫని చేయుచున్న ప్రారంభపు సేవ, దాని మంచి ఫలితములను గూర్చి శ్లాఘిస్తూ కేనెడియన్ విదేశీ మిషను బోర్డు వారు, వారి యొక్క సమగ్ర నివేదికలో దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించి యుండిరి.

తెలుగు భాషను క్షుణముగా నేర్చుకొనుటలో 'టింఫని' దంపతులు శరవేగముతో అనతి కాలములోనే గొప్ప పురోభివృద్ధిని సాధించి యుండిరి. క్రీ॥ శ॥ 1869 సం॥రము నాటికి రెవ. టింఫని పల్లె గ్రామములలో ప్రజల మధ్యను తెలుగు భాషలో అనర్గళముగ సంభాషించ గలిగెను. దక్షిణ కోస్తా ప్రాంతములో, ప్రారంభములో నెల్లూరు మొదలుకొని ఒంగోలు పట్టణము వరకు ఈ విధముగ సువార్త జ్వాలలు ప్రజ్వరిల్లినవి. రామా పట్టణములో మరియొక మిషను కేంద్రము ప్రారంభించవలెననియు, యువ 'టింఫని' దంపతులు అక్కడ పరిచర్య చేపట్టవలెనని క్రీ॥ శ॥ 1869 సం॥రములో కెనేడియన్ బాప్టిష్టు మిషను బోర్డు వారిచే తీర్మానించబడెను.

రామాపట్టణములో సి.బి. మిషను కేంద్రము తెరవబడుట:

"ఆహా, దేవుని బుద్ధి, జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము; ఆయన తీర్పులు శోధింపనెంతో అశక్యములు; ఆయన మార్గము లెంతో అగమ్యములు." (రోమా 11:33)

పై నుదహరించిన తీర్మానములో పేర్కొనబడిన సాహస కార్యములో దైవ నడిపింపు, దేవుని అదృశ్య హస్తము తమకు తోడైయున్నదని కెనేడియన్ బాప్టిష్టులు పూర్తిగా విశ్వసించిరి. దీని పర్యవసానముగ రామాపట్టణములోని అప్పటి సబ్‌కలెక్టరు వారి కార్యాలయమును ఒంగోలుకు తరలించవలెనని బ్రిటీష్ ప్రభుత్వమప్పుడే ఒక అత్యవసర నిర్ణయము తీసుకొని యుండెను. ఈ నిర్ణయము అమలు చేయుట వలన నిరుపయోగముగ మారనైయున్న ప్రభుత్వ ఆస్తులను (వంద ఎకరములు భూమి మరియు రెండు బంగళాలు) అమ్మకమునకు పెట్టిరి. దేవుడనుగ్రహించిన ఈ సదవకాశమును విదేశీ కెనడా బాప్టిష్టు మిషను బోర్డు వారు సద్వినియోగము చేసికొని, వెంటనే తడవు చేయకుండ సదరు స్థిరాస్తులను పూర్తిగ కొనియుండిరి. తరువాత రెవ. టింఫని వెను వెంటనే ఈ ఆస్తులను స్వాధీనము చేసుకొని యుండెను.

టింఫని దంపతులు రామా పట్టణములో ఒక బంగళాను తమ నివాస భవనముగ ఏర్పరచుకొని, మరియొక బంగళాను ఆలయము కొరకు కేటాయించి ప్రతిష్టించిరి. ఈ విధముగ ఈ యువ మిషనరి దంపతులు భారతదేశమునకు వచ్చిన అనతి కాలములోనే క్రీ॥ శ॥ 1870 సం॥రము మార్చి 26వ తేదీని ప్రథమ కెనెడియన్ బాప్టిష్టు మిషను కేంద్రమును దక్షిణ కోస్తా జిల్లాలలో స్థాపించి, సంఘమును ఏర్పరచిరి. అప్పటికి ఈ సంఘములోని మొత్తము సభ్యుల సంఖ్య 35 గురు. 18 మాసముల అనంతరము ఈ సంఖ్య ప్రభువు కృపలో 115కు పెరిగినది. తరువాతి కాలములో ఒకటిన్నర సం॥రము అనంతరము ఈ సంఖ్య యింకను 675కు పెరిగినట్లు రెవ. డబ్ల్యు. జి. కార్డరు గారిచే సదరు మిషను శతవార్షిక నివేదికలో గ్రంథస్తము చేయబడెను. రెవ. టింఫని క్రీ॥ శ॥ 1872 సం॥రములో రామా పట్నములోని వేదాంత కళాశాలకు తొలి అధ్యక్షులయిరి. దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!

విశాఖపట్టణము ఆర్.టి.సి. కాంప్లెక్స్ పరిసర ప్రాంతములో రెవ. టింఫని జ్ఞాపకార్థము ఒక బహుళ ప్రయోజనములు గల, గట్టి క్రమశిక్షణతో కూడిన, అత్యంత ప్రతిష్ఠాకరమైన, ఆధునిక విద్యాబోధనలో ప్రసిద్ధిగాంచిన డిగ్రీ స్థాయి ఇంగ్లీషు మీడియం కళాశాల కడు సమర్ధవంతముగ నడువబడుచున్నది. ఈ కళాశాల నెలకొల్పబడిన ప్రదేశమునకు పూర్వము 'సి.బి.యం. కాంపౌండ్' అనెడివారు. ప్రస్తుత కాలములో ఈ మహా సంస్థ మూడు పూవులు, ఆరు కాయలు చందముగ భాసిల్లుచున్నది.

రెవ. జాన్ మెక్లారిన్ కుటుంబ సహితముగ మిషనరి సేవ కొరకు భారతదేశమునకు సమర్పించబడుట:

రెవ. టింఫని రామా పట్టణము దాని పరిసర ప్రాంతములలో అనతి కాలములో సేవలో సాధించిన గణనీయమైన ప్రగతి కెనడా బాప్టిష్టు విదేశి మిషన్ బోర్డు

వారిని ఆశ్చర్య చకితులను చేసినది. వారు దేవుని యందు ఎంతో ఉజ్జీవింపబడి బహుగ ఆనందించి యుండిరి. దీని పర్యవసానముగ సదరు బోర్డు (ఆక్సిలరి సొసైటీ) వారు మరియొక మిషనరి కుటుంబమును ప్రభువు సేవనిమిత్తము భారతదేశమునకు సమర్పించవలెనని నిశ్చయించిరి. ఈ సందర్భములో దైవసేవ కొరకు స్వచ్ఛందముగ సమర్పించుకొనిన వారు రెవ. జాన్ మెక్లారిన్ దంపతులు.

రెవ. టింఫనివలె, రెవ. మెక్లారిన్ కూడ 'ఉడ్‌స్టాకు' లోని 'కెనడియన్ లిటరరీ ఇన్‌స్టిట్యూట్' లో పట్టభద్రులు. ఆయన తన విద్యాభ్యాసము ముగిసిన తరువాత 'ఒంటారియా' రాష్ట్రములోని 'స్ట్రాట్ ఫోర్డు' సంఘములో కాపరిగ రెండు సం॥రములు బాధ్యతలు చేపట్టి యుండిరి. క్రీ॥ శ॥ 1869 సం॥రము అక్టోబరు మాసములో 'ఉడ్‌స్టాక్' ప్రథమ బాప్టిష్టు ఆలయములో 'ఒంటారియో, క్విబెక్' సంఘముల ప్రతినిధుల వార్షిక సమావేశము జరిగినది. రెవ. జాన్ మెక్లారిన్‌ను విదేశీ మిషనరీగ నియమించిన సందర్భములో ఆ రోజున ప్రత్యేక ఆరాధన జరుగవలెనని ఏకగ్రీవముగ నిర్ణయింపబడినది. అప్పటి కెనడా మిషను సొసైటి కార్యవర్గ సభ్యులైన రెవ. జాన్ బెట్స్, పాష్టర్ బడ్ స్టాక్, రెవ. హెయిన్ లాయిడ్ (కెనాడా బాప్టిష్టు మిషను పత్రికా సంపాదకులు) మరియు డా॥ హెచ్.ఇ. బుచన్ ఆధ్వర్యములో జరిగిన పరిచర్య ప్రతిష్టారాధానలో ఒక గంట వ్యవధిలో విదేశములలోని మిషనరి ఉద్యమమునకై 1,750 డాలర్లు విరాళముగ సేకరించబడినవి.

రెవ. మెక్లారిన్ దంపతులు రెవ. టింఫని దంపతుల వలె అతి ప్రమాదకరమైన సుదీర్ఘ సముద్రయానము 'న్యూయార్క్' ఓడ రేవు నుండి అట్లాంటిక్ మహాసముద్రము గుండ ఇంగ్లాండు దేశము చేరి, తదుపరి దక్షిణ ఆఫ్రికా ఖండమును చుట్టి చేయవలెనని తొలత నిశ్చయించిరి.

ఈ విధముగ సముద్ర యానము చేయుట కొరకు వారికి 6 మాసములు పైగా ప్రయాణకాలము అవుసరమైయుండెడిది. దేవునికి స్తోత్రములు. క్రీ॥ శ॥ 1869 సం॥రము నాటికి 'సూయజ్' కాలువ నౌకాయానముల రాకపోకలకై తెరువబడెను. దేవుడు ఈ సౌకర్యము కలుగ జేసినందులకై మెక్లారిన్ దంపతులు దేవుని యందు బహుగ ఆనందించి హృదయపూర్వకమైన కృతజ్ఞతాస్తుతులు చెల్లించి యుండిరి. వారు క్రీ॥ శ॥ 1869 సం॥రము డిశంబరు 22వ తేదీని 'కొలరాడొ' నౌకలో 'సూయార్క్' నగరము నుండి భారతదేశమునకు పయనమయిరి. వారు మార్గ మధ్యలో ఇంగ్లాండు దేశములో కొన్ని దినములు గడిపిన పిదప, తిరిగి క్రీ॥ శ॥ 1870 సం॥రము జనవరి 18వ తేదీన బయలుదేరి మద్రాసు చేరుకొని యుండిరి. ఈ విధముగ వారు చేసిన సముద్రయానము కాల పరిమితి ఒక నెల రోజులు మాత్రమే.

రెవ. మెక్లారిన్ దంపతులు మద్రాసు నుండి రామా పట్టణమునకు ఎడ్ల బండ్లలో గంటకు రెండు మూడు మైళ్ళు వేగముతో దుమ్ము, ధూళితో కూడిన బాటలలో పయనించి, తీవ్ర అసౌకర్యముకు లోనయి చివరకు క్రీ॥ శ॥ 1870 సం॥రము మార్చి 2వ తేదీన రెవ. టింఫని గృహము చేరి యుండిరి. వారికి రెవ. టింఫని దంపతులు మరియు ఇతర మిషను పనివారలచే ఉత్తేజ పూరితమైన ఘనస్వాగతమియ్యబడినది. సువార్త సహచరులుగ, స్వంత తోడల్లుడులుగ ఆ సమయంలో వారు దేవుని యందు అనుభవించిన ఆనందము, ఆత్మీయ సమాధానము వర్ణనాతీతము. రామా పట్టణములో మరి యొక బంగళా లేనందు వలన రెవ. మెక్లారిన్ దంపతులు, రెవ. టింఫని గారి బంగళాలోనే నివాస మేర్పరచుకొని తదుపరి సేవా జీవితమును ప్రారంభించిరి. వారు వెంటనే తెలుగు భాషను నేర్చుకొనుటకు ఉపక్రమించిరి.

క్రీ॥ శ॥ 1870-73 సం॥రముల మధ్య కాలములో తెలుగు ప్రాంతములో సేవలందించిన విదేశీ మిషనరీలలో శ్రీయుతులు మెక్‌లారిన్, టింఫని కెనడా దేశస్తులు కాగా,

ఒంగోలులో సేవ లందించిన రెవ. జె.ఇ. క్లౌ మరియు నెల్లూరులో సేవ చేసిన రెవ. 'జివెట్' మాత్రము అమెరికన్లు.

రెవ. 'మెక్లారిన్' తెలుగు నేర్చుకొను కాలములో ఒంగోలులో మిషనరిగ యున్న రెవ. జె.ఇ. 'క్లౌ' అనారోగ్యము పాలయిరి. ఇందు మూలముగ రెవ. మెక్లారిన్, రెవ. క్లౌ స్థానములో తాత్కాలికముగ సేవలందించవలెనని నిశ్చయించబడినది. రెవ. క్లౌ మాత్రము పరిపూర్ణ విశ్రాంతి కొరకు అత్యవసరముగ మాతృదేశమునకు బోవలెనని నిర్ణయించుకొనిరి. తదనుగుణముగ రెవ. మెక్లారిన్ దంపతులు క్రీ॥ శ॥ 1871 సం॥రము నవంబరు 1వ తేదీని రామాపట్టణము విడిచి ఒంగోలుకు తరలివెళ్ళి పరిచర్య చేపట్టిరి. ఆయన ఒంగోలు ప్రాంతములో విస్తృతముగ పర్యటన సలిపి, డిశెంబరు నెల నాటికి 50 రోజులు పర్యటన పూర్తి చేసి 280 మందికి బాప్తిస్మ మిచ్చియుండిరి.

సి.బి. మిషను శతవార్షికోత్సవ నివేదికలో ఈ క్రింది విషయములు గ్రంథస్తము చేయబడెను.

ఆనాటి ఒంగోలు మిషను ఫీల్డు విస్తీర్ణము 7,000 చదరపు మైళ్ళు, ఫీల్డులోని గ్రామముల సంఖ్య 1,300. జనాభా దాదాపు 10 లక్షలు, ఒంగోలు ఫీల్డుకు చెందిన క్రైస్తవులు యించుమించు రెండు వందల గ్రామములలో చెదిరి యుండెడివారు.

ఒంగోలు ఫీల్డుకు రెవ. మెక్లారిన్ తగిన మిషనిరి పనివాడని ఋజువైనది. క్రీ॥ శ॥ 1872 సం॥రములో 477 మంది, 1873 సం॥రములో 708 మంది రెవ. మెక్లారిన్ చేతులు మీదుగ బాప్తిస్మము పొందినట్లు కూడ సదరు శతవార్షిక నివేదికలో పొందుపరచబడెను.

రెవ. క్లౌ విశ్రాంతి కాలము పూర్తి అయిన పిదప 2 సం॥రముల తరువాత తిరిగి ఒంగోలు చేరుకొనగానే రెవ. మెక్లారిన్ నుండి ఫీల్డు బాధ్యతలు తిరిగి స్వీరకించిరి. రెవ. మెక్లారిన్ మాత్రము కొంత కాలము తరువాత, కెనడా బాప్టిష్టు మిషనరిగ సేవలో పున: ప్రవేశముచేసి యుండిరి.

రెవ. టింఫని మరియు రెవ. జాన్ మెక్లారిన్ మిషనరిలతో తాలేరు మారయ్య పరిచయ మేర్పరచుకొనుట:

తాలేరు మారయ్య క్రీ॥ శ॥ 1873 సం॥రములో జన్మించిరి. తల్లిదండ్రులిరువురు నిమ్న జాతికి చెందినవారు. వీరు పశ్చిమ గోదావరి జిల్లా కొల్లేరు లంక ప్రాంతీయులు. తండ్రి ఒక ఆంగ్లేయ న్యాయాధిపతి బంగళాలో నౌకరుగా పనిచేసెడివాడు. మారయ్య ఎక్కువగ మిషను పాఠశాలలో విద్యనభ్యసించి యుండుట వలన క్రైస్తవ సత్యమును అతను బాగా ఒంట వట్టించుకొనిరి. అతను 'టెలిగ్రాఫ్' డిపార్టుమెంటు నందు ఖాయమయిన ఉద్యోగమును సంపాదించుకొనిరి. అతను రాజమహేంద్రవరములో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించుచున్న కాలములో లూథరన్ క్రైస్తవునిగ ఉండి 'థామస్ గాబ్రియేలుగ' క్రైస్తవ నామము ధరించెను. (ఇక మీదట తాలేరు మారయ్య గారి పేరు 'థామస్ గాబ్రియేలు'గ వుదహరించబడును)

థమస్ గాబ్రియేలు ఉద్యోగరీత్యా కాకినాడకు బదిలీ కాబడెను. ఆయన కాకినాడలో రెండు సం॥రములు పనిచేసిన తరువాత క్రీ॥ శ॥ 1867 సం॥రములో బొంబాయి నగరమునకు బదిలీ కాబడినట్లు ఉత్తరువు వచ్చినది. అప్పటికి ఆయన 'మసూచి' వ్యాధికి గురియై చికిత్స నిమిత్తము మద్రాసు నగరములో ఒక వైద్యశాలలో చేరియుండెను. అచ్చట బ్రిటిష్ సైన్యమునకు చెందిన సంఘ కాపరి ఒకరు (బహుశ దాస్ అంతర్వేది గారు కావచ్చును) ఆయనను తరచు వైద్యశాలలో దర్శించుట చేత, సదరు సంఘ కాపరి ప్రదర్శించిన ప్రేమ, ఆదరాభిమానములకు ప్రభావితుడై, సువార్త అనునది దేవుని మహోన్నత బహుమతి అని గాబ్రియేలు తెలుసుకొనగలిగెను. ఆయన క్రీస్తులో పరివర్తన చెందిన మానవుడిగ తిరిగి జన్మించిన విశ్వాసిగ బాప్తిస్మము పొందెను. తన ఆధ్యాత్మిక గురువైన రెవ. దాస్ అంతర్వేది గారి నడిపింపు ప్రకారము స్థానిక

మద్రాసు బాప్టిష్టు సంఘం సభ్యుడయ్యెను. ఇంతలో ఆయనను బొంబాయికి బదిలీ చేయుచు జారి కాబడిన ఉత్తరవు ఉపసంహరించబడినది. ఆయనను యధావిధిగా తిరిగి విధులలో చేరవలసినదిగ క్రొత్త ఉత్తర్వు జారీ కాబడినది. దీని పర్యవసానముగ ఆయన నూతన వ్యక్తిగ తిరిగి కాకినాడ చేరుకొనెను. తాను అనుభవించిన నిండయిన సంతృప్తి సమాధానములతో దేవుని యందు బహుగ ఆనందించెను. అప్పటికి కాకినాడ పట్టణములో ఏ విషనుకు సంబంధించిన కేంద్రము కూడ తెరువబడి యుండలేదు. ఈ లోటును తీర్చుటకు ఆయన కృతనిశ్చయుడై, ఆ రోజులలో నెలకు రూ. 75 లు వేతనము ఆర్జించి పెట్టుచున్న లాభదాయకమయిన ఉద్యోగమును తృణప్రాయముగ భావించి క్రీ॥ శ॥ 1869 సం॥రములో త్యజించిరి. తరువాత తన స్వంత ప్రాంతమయిన పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలోని 'బ్రదరన్ మిషన్' కు చెందిన 'రెవ. ఇ.ఎస్. బౌడన్' గారితో కలిసి సేవ చేయ ప్రారంభించెను. ఈ ప్రాంతమునకు చెందిన 'కొల్లేరు లంక' పరిసరవాసులగు తన సోదరి బంధువర్గమునకు చెందిన 'కర్రె' కుటుంబీకులకు కొందరికి తొలుత బాప్తిస్మమిచ్చి యుండిరి.

ఈ విధముగ గాబ్రియేలు స్వతంత్రముగ సేవ చేయవలెననెడి స్ఫూర్తితో 'కొల్లేరు మిషను' స్థాపనకు నాంది పలికిరి. తన పరిచర్య మనుగడ కొరకు, కుటుంబ పోషణ కొరకు చిన్నతరహా పరిశ్రమ నొకదానిని ఆయన ప్రారంభించిరి. కాని, ఈ పరిశ్రమ విఫలమై ఆర్థిక నష్టములను తెచ్చిపెట్టినది. ఈ పరిశ్రమను పునర్జీవింప చేయవలెననెడి తలంపుతో మద్రాసులో పరిచయస్తులయిన కొందరు ఆంగ్లేయ బాప్టిష్టులను ఆర్థిక సహాయము నర్థించుట కొరకు క్రీ॥ శ॥ 1867 సం॥రములో ఒక ఎడ్లబండిలో మద్రాసు నగరమునకు పయనమయ్యెను. సుమారు నెల రోజులు ప్రయాణించి మార్గ మధ్యములో క్రీ॥ శ॥ 1871 సం॥రము జూన్ 17వ తేదీ శనివారము రామా పట్టణము చేరుకొనెను. అక్కడ తెలుగు భాషను నేర్చుకొనుచున్న రెవ. జాన్ మెక్లారిన్ మరియు రెవ. టింఫని గార్లను కలుసుకొని, మరునటి దినమున మద్రానుకు తన ప్రయాణము కొనసాగించెను. మద్రాసులోని సనాతన బాప్టిష్టులకు "(స్ట్రిక్టు బాప్టిష్టు)" తన కొల్లేరు మిషను పరచర్యను గూర్చి వివరించెను. అక్కడే ఈ స్వదేశీ మిషనరి వైతాళికుడయిన థామస్ గాబ్రియేలు సువార్త సేవ కొరకు అభిషేకించబడెను. తరువాత ఆకివీడు దగ్గర కొల్లేరు ప్రాంతములో సువార్త సేవ తిరిగి విజయవంతముగ కొనసాగించబడినది. క్రీ॥ శ॥ 1873 సం॥రము జూలై మాసములో కొల్లేరు పరిసర గ్రామములలో 39 మందికి బాప్తిస్మము మిచ్చి యుండిరి. రామా పట్టణములోని రెవ. టింఫని, మరియు జాన్ మెక్లారిన్ మిషనరిలతో క్రమమయిన ఉత్తర ప్రత్యుత్తరములు కొనసాగించెను. ఈ విదేశీ మిషనరి వైతాళికులు, మన గాబ్రియేలు గార్కి ఆయన పరిచర్యలో తగు సూచనలను సలహాలనిచ్చి తగు విధముగ ప్రోత్సహించిరి. ఆయన తన పరిశ్రమను తిరిగి కాకినాడలో పున: ప్రారంభించి కొంత వరకు ఆశాజనకముగ సఫలీకృతులయిరి.

సేవ నిమిత్తము కాకినాడకు తరలిరావలసినదిగ రామా పట్టణములోని కెనడా బాప్టిష్టులకు గాబ్రియేలు గారి ఆహ్వానము:

గాబ్రియేలు గారు చేయుచున్న పరిచర్య నిమిత్తము ఆర్థిక సహాయము కొరకు ప్రయత్నించ వలసినదిగ తన మిత్రులయిన శ్రీయుతులు టింఫని, మెక్లారిన్‌లను కోరెను. కాకినాడలో పరిచర్య కొనసాగించుటకు తగు సహాయము పంపుటకు దేవుడు ఒంటారియో - క్విబెక్ బాప్టిష్టు సంఘములను ప్రేరేపించునని ఈ కెనడా మిషనరిల ద్వయం విశ్వసించిరి. వారు గాబ్రియేలు గారి దరఖాస్తును కెనడా బాప్టిష్టు విదేశీ మిషన్ సొసైటీ కార్యవర్గము వారికి సిఫారసు చేస్తూ, దఖలు పరచిరి.

కెనేడియన్ బాప్టిష్టు మిషన్ సొసైటీ బోర్డు వారు, అమెరికన్ బాప్టిష్టు యూనియన్ విభాగము వారికి అనుబంధముగ వుంటూ కాకినాడలో ప్రత్యేక మిషన్ ప్రారంభించి, సేవ చేయవలెనని తొలత నిర్ణయించిరి. అప్పటికే థామస్ గాబ్రియేలు అతి సామాన్య స్థాయిలో మిషన్ ప్రారంభించెను. కాని కెనడా బాప్టిష్టు బోర్డు వారు భవిష్యత్తులో కాకినాడ మంచి వ్యాపార కేంద్రముగ అభివృద్ధి చెందునని గ్రహించి, అక్కడ స్వతంత్రముగ సేవ చేయవలెనని సంకల్పించిరి. ఈ సందర్భములో రెవ. మెక్లారిన్ అమెరికన్ బాప్టిష్టు మిషను నుండి విడుదల పొందవలెనని సూచించిరి. ఎట్టకేలకు రెవ. మెక్లారిన్ సమర్పించిన రాజీనామా అమెరికన్ బాప్టిష్టు యూనియన్ వారిచే ఆమోదించబడెను.

రెవ. మెక్లారిన్ కుటుంబము ఒంగోలు పట్టణమును విడిచి కాకినాడ పోవుటకు ఉద్యుక్తులయిరి. ఆ సం॥రము ఒంగోలు తదితర ప్రాంతములలో క్షామ పరిస్థితులు విలయతాండవము చేయుచున్నవి. అయినప్పటికి ఒంగోలు ప్రాంతములోని క్రైస్తవులు మెక్లారిన్ దంపతులకు నిండైన సమాధానముతో ప్రేమ పూర్వకమయిన వీడ్కోలు పలికి యుండిరి. ఒంగోలు ప్రాంతములో వారొనరించిన సేవలను ప్రశంసిస్తూ అచ్చొత్తించబడిన వీడ్కోలు పత్రము వారికి సమర్పించిరి. దీనితోపాటు భూరి నగదు విరాళమును కూడ వారి సేవ కొరకు ప్రేమ పూర్వకముగ వారి కందించి యుండిరి.

రెవ. మెక్లారిన్ కుటంబము ఫిబ్రవరి 22వ తేదీన ఒంగోలులో ఎడ్లబండిలో బయలుదేరి రామా పట్నము, అల్లూరు, నెల్లూరు మీదుగ మద్రాసు చేరియుండిరి. మద్రాసు నుండి క్రిక్కిరిసిన కోస్తా ఓడలో కాకినాడకు బయలుదేరి క్రీ॥ శ॥ 1874 సం॥రము మార్చి 12వ తేదీని కాకినాడ ఓడరేవులో కాలూనిరి.

అప్పటికింకను ఈస్టుకోస్టు రైలు మార్గము ఏర్పడి యుండలేదు. ఇది క్రీ॥ శ॥ 1893 సం॥రము మార్చి 21వ తేదీన ప్రారంభించబడెను. ఇది ప్రత్యేక గమనార్హము.

మెక్లారిన్ దంపతులు నౌక నుండి దిగి కాకినాడ రేవులో కాలూనిప్పుడు వారిని స్వాగతించుటకు ఎవరును అక్కడకు వచ్చి యుండలేదట కాని కొంత కాలహరణము జరిగిన తరువాత స్థానిక సువార్త పరిచారికుడు, మన కథానాయకుడు అయిన థామస్ గాబ్రియేలు నౌకాశ్రయమునకు వచ్చి మిషనరి దంపతులను హృదయపూర్వకముగ, నిండయిన సమాధానముతో, ఆనందోత్సాహములతో వారికి స్వాగతము పలికి యుండిరి. గాబ్రియేలు గారు, మిషనరి దంపతులకు తొలుత బజారు వీధిలో ఒక చిన్న యింటిలో తాత్కాలికముగ బస ఏర్పాటు చేసి యుండిరి. తరువాత ఒక ఆంగ్లేయ క్రైస్తవ వ్యాపారస్తుని గృహములోనికి డబ్బు చెల్లించు పద్ధతిపై అతిథులుగ మారి యుండిరి.

కాకినాడ నేలపై మెక్లారిన్ దంపతులు కాలూనిన రోజునే కెనేడియన్ బాప్టిష్టు మిషను స్థాపించబడినట్లుగ భావించవచ్చునని రెవ. డబ్ల్యు.జి. కార్డర్ గ్రంథస్తము చేసి యుండిరి. రెవ. థామస్ గాబ్రియేలు లేనిదే దక్షిణ కోస్తా జిల్లాలలో కెనడియన్ బాప్టిష్టు మిషన్ ఉద్భవించియుండెడిది కాదని నేను వ్యక్తిగతముగ భావించుచు మీకు మరియొకసారి గుర్తు చేయుచున్నాను.

> ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. వానివాని క్రియచొప్పున ప్రతివాని కిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నాయొద్ద ఉన్నది.
>
> ప్రకటన 22:12

తెలుగు వాఙ్మయ సాహిత్య క్రైస్తవ కవి సార్వభౌమ

రెవ. పురుషోత్తమ చౌధరి

కె.ఎ. రత్నయ్య, బి.ఎ., రిటైర్డు తహశీల్‌దారు
'మిస్సమ్మ' నిలయము, చిట్టివలస - విశాఖజిల్లా

ద్రాక్షావల్లి వారి సౌజన్యంతో

క్రీ॥ శ॥ 1872వ సం॥రములో రెవ. పురుషోత్తమ చౌధరి ప్రేరణచే రెవ. దాస్ అంతర్వేదిగారు మరియు రెవ. చౌధరి గారు, పటాలపు సీనియర్ అధికారుల వద్ద నిండయిన సమాధానముతో సెలవు గైకొని, పెక్కు ఎడ్లబండ్లు కట్టించుకొని క్రైస్తవ సిపాయిలు, హావల్దారులతో సుమారు 300 మైళ్ళు దూర భార ప్రయాణము సాగించి, మార్గ మధ్యమున అక్కడక్కడ ప్రభువు మహిమార్థమయి సువార్త ప్రచారోద్యమములో పాల్గొనుచు బరంపురము పట్టణమునందు ప్రవేశించిరి. ప్రజా కరతళాధ్వనుల మధ్యను, దైవస్తుతి స్తోత్రముల మధ్యను మూడు దినములా పట్టణములోను పరిసర ప్రాంతములలోను సువార్త ప్రచురణ గావించిరి. అచ్చట రెవ. బెయిలీ గారు, వారి యొక్క ప్రసంగములు అత్యంతాశక్తితో వినియుండిరి. అక్కడనుండి ఆ సువార్త ప్రచార బృందము పర్లాకిమిడి మీదుగ ఆకుల తంపర చేరియుండిరి. అచ్చట బాప్తిస్మములు స్వీకరించుటకు బండి జోగినాయుడు, చల్లా అప్పలనాయుడు, లాలయ్యా శతపతి అను విశ్వాసులు సంసిద్ధతను వ్యక్తము చేసి ఆసక్తితో ముందుకు వచ్చియుండిరి. కాని దురదృష్టవశాత్తు వారి బంధుమిత్రాదులు గొప్ప అలజడి లేవనెత్తి, తీవ్ర పరిణామములు తలెత్తగలవని బెదరించినందువలన, సదరు సువార్తబృందమువారు ఎంత మాత్రము భీతి, నిరాశ చెందక, యింకను ప్రభువాక్యాము ప్రకటించి సదరు విశ్వాసులను బలపరచిరి. తదుపరి సదరు సువార్త బృందము వారు "గుల్‌షనాబాద్" అను శ్రీకాకుళము (యిది శ్రీకాకుళమునకు, పూర్వము మహామ్మదీయుల పరిపాలనాకాలములో "గుల్‌షనాబాద్" అను నామము కలిగి వుండెడిదని విశ్వసించబడుచున్నది), విజయనగరము, చిట్టివలస గ్రామముల మీదుగ విశాఖపట్టణము వరకు ప్రయాణము సాగించి తిరిగి కటక్‌పురి చేరియుండిరి. ఇట్లు ఈ బృందము వారందరు తిరిగి ప్రయాణమయి వెళ్ళుచుండగ అప్పటి గంజాం జిల్లా (తరువాతి కాలములో అవిభక్త వైజాగ్‌పట్నము జిల్లా) కలెక్టరుగారయిన సి.జి. మాస్టర్ విస్కోయరు గారు సదరు యావత్తు బృందము వారిని సాదర పూర్వకముగ నాహ్వానించి వారి దారి ఖర్చుల నిమిత్తము 100 రూపాయిలను కానుకగా (యిప్పుడీ మొత్తము ఆర్థిక వ్యవస్థలో రూ. 10,000 లకు సమానము) అందించి యుండిరి. వారాపురమున కొంత సమయము వరకు ప్రజలకు సువార్త ప్రకటించిన తరువాత గొబ్బి సూర్యనారాయాణ అను అసామీ ప్రభువును విశ్వసించి బాప్తిస్మము స్వీకరించి యుండెను. రెవ. పురుషోత్తమ చౌధరిగాని ఆయన అనుయాయులుగాని, 300 మైళ్ళు దూర మందున్న యీ నూతన విశ్వాసులు కొరకు ప్రార్థించుట మానక వారిని తమ వ్యక్తిగత లేఖలలో క్రీస్తు యొక్క అనంత కృప వైపు ఆకర్షితులగునట్లు వారి హృదయములను ప్రేరేపించుచు వచ్చియుండిరి. అప్పటికి రెవ. పురుషోత్తమ చౌధరి నిండు వృద్ధాప్యమునకు చేరియుండిరి.

రెవ. పురుషోత్తమ చౌధరి అన్నగారయిన జగన్నాధ చౌధరికి కనిష్ఠ కుమారుడయిన గోపినాధ చౌధరి, తన పిన తండ్రి అయిన రెవ. పురుషోత్తమ చౌధరి మరియు రెవ. దాస్ అంతర్వేది గార్ల సువార్త ప్రభోదము వల్లను యింకను రెవ. చౌధరి గావించిన పలు పద్య, గద్య రచనల వల్లను కొంతవరకు క్రీస్తుని తన రక్షకకునిగ అంగీకరించియుండిరి. కాని ఆయన బహిరంగ బాప్తిస్మ స్వీకారము చేయుటకు తన ఉన్నత కులగోత్రములు ప్రధాన ప్రతిబంధకములుగ నిలిచెను. తన బాబాయి (పిన తండ్రి) అయిన రెవ. చౌధరి మరియు రెవ. దాస్ అంతర్వేదిగార్లు గోపినాధ చౌదరిని బాప్తిస్మము స్వీకరణ సందర్భములో ప్రభువు కృపలో ఎంత హెచ్చరించి అర్థించినప్పటికి "అదిగో, యిదిగో" అనుచు వాయిదాలు వేయుచు వచ్చుచుండెను. ఆయన విషయములో పరిస్థితులు యింత అనుకూలముగ విపత్కర పరిణామములకు దారి తీయనైయుండగ:

అది క్రీ॥ శ॥ 1872 వ సం॥రము జూలై నెల 13వ తారీకు, బుధవారము రోజు అనగ తెలుగు పంచాంగము లెఖ్ఖల ప్రకారము అది అంగీరస సం॥రము జ్యేష్టబహుళ 13వ తేది, బాధాకరము రోజు. ఆ రోజున భారతావనికి తూర్పు కోస్తాతీరమున అనుకొనియున్న ఉత్కళ రాష్ట్ర (ఒరిస్సా) భూభాగముపై ప్రచండమయిన పెను తుఫాను మహా ప్రళయముగ సంభవించినదట. (సహజముగ ఒరిస్సా రాష్ట్రము తరచు తుఫానులు సంభవించుటకు జన్మస్థానము). తత్ఫలితముగ మనుష్యులను గాని, పశుపక్ష్యాదులనుగాని బయటకు వచ్చి తిరుగులాడకుండ ప్రచండ వర్షము రాత్రింపగళ్ళు పట్టు విడవకుండ కుండపోతగ కుంభవృష్టి కురిసినదట దీని ఫలితముగ నదులు, వాగులు, వంకలు, ఏర్లు, పూర్లు, ఏకమయి పోయి వరదకు పొంగి పొర్లి ప్రవహించినదట. అది ఉత్కళ రాష్ట్ర చరిత్రలో ఒక గొప్ప జలప్రళయముగ వర్ణించబడెను. దీనికి తరువాతి కాలములో అనగా క్రీ॥ శ॥ 1878వ సం॥రము నవంబరు 5వ తేదీని డా॥ రెవ. మెక్లారిన్ కాలములో తూర్పు కోస్తా తరములో మరియొక పెను తుఫాను కాకినాడ దాని చుట్టుప్రక్కల ప్రాంతములలో సంభవించి యుండెను. ఈ తుఫాను కారణముగ సి.బి. మిషన్ ఆస్తులకు అపారనష్టము వాటిల్లియుండెను. ఈ విషయమును గతంలో వేరొక సందర్భములో మీకు తెలియజేసి వున్నాను. దయచేసి పాఠకులు గమనించగలరు.

ఉత్కళ రాష్ట్రములో అట్టి భయంకరమయిన తుఫాను వలన సంభవించిన వరదల సమయములో క్రీ॥ శ॥ గోపినాధ చౌధరి గారును, మరికొందరు అనుచరులు కలిసి, ఉత్కళ రాష్ట్రములోని 'వంశధార' నదిలో ఒక నాటు పడవలో సదరు నదిని దాటుచుండిరి. అప్పటికి 'వంశధార' నదిలోని వరదనీరు పూర్తిస్థాయిలో సుడులు తిరుగుచు మహాఉధృతముగ ఘోషించుచు భయంకరమయిన వేగముతో ప్రవహించుచు, నది పరివాహక ప్రదేశములలో అడ్డు తగిలిన ఊర్లను, చెట్లు చేమలను పశుపక్ష్యాదులను, వ్యవసాయోత్పత్తులను పెకిలించుకొని ఊడ్చుకొని పోవుచుండెనట. నదిలోని ఉధృత ప్రవాహవేగమును తట్టుకొనజాలక సదరు నాటుపవడ నదీప్రవాహములోని సుడులలో చిక్కుకొని గిరికీలు కొట్టుచు తల్లక్రిందులవసాగెను. పడవలోని వారందరు మిక్కిలి భయభ్రాంతులయి పొలి కేకలు పెట్టసాగిరి. ఆ క్లిష్ట సమయములో వారిని ఆదుకొని రక్షించుటకు ఒడ్డున నిలువబడిన ప్రేక్షకులు మిక్కిలి నిశ్చేస్టులయి ఎవ్వరును సాహసింపక హాహాకారము లెత్తసాగిరి. గోపినాధ చౌధరి మాత్రము ధైర్యము కోల్పోకుండ ప్రభువునందు గుండె నిబ్బరము చేసుకొని అచెంచలమయిన నిరీక్షణతో చేతులు జోడించి ఈ విధముగ ప్రభువు వారిని వేడుకొనియుండిరట. "యేసుక్రీస్తు ప్రభువాక్క మమ్ములను నీ యొక్క ఎనలేని కృపలో క్షమించి, ఈ ఆపదలో నుండి రక్షించండి. ఈ ఆపద నుండి కాపాడబడిన పిదప నేను నీ ఘనమైన నామములో రక్షింపబడుటకు కటకపురికిబోయి ఈ లోకములో ఎవరెన్ని ఆటంకములు కల్పించినను – నీ

పరిశుద్ధ నామములో పూర్తి విశ్వాసముతో బహిరంగ బాప్తిస్మము స్వీకరించగలను. నా రక్షణ విషయములో ఈ ఆఖరువు అవకాశము నీ ఉచితమయిన కృప చొప్పున నాకు దయ చేయండి" అని గొప్ప విశ్వాసముతోను, ఎనలేని నిరీక్షణతోను ప్రభువును ప్రార్థించిరట. అంతే! ఈ నమర్పణావరమయిన ప్రార్థన దైవసన్నిధిలో ప్రతిధ్వనించినది. దేవుడు మహా అశ్చర్యకరుడు, ఆపద్బాంధవుడు కదా! ఆ మరుక్షణమునే, ఒక మహా పర్వతాకారమును బోలిన ఒక భారీ గడ్డివేటు నది ప్రవాహవేగములో పడి కొట్టుకొని వచ్చి పడవ ప్రక్కను అడ్డుదన్నుగ నిలచి, సదరుపడవను ప్రవాహ వేగములో తల్లక్రిందులు పడకుండ ఆపగలిగి నిరోధించగలిగినదట. దేవునికి స్తోత్రములు! ఈ ఆశ్చర్యకరమయిన దుస్సన్నివేశము అపొస్తలుడయిన, ఆచార్య పౌలు భక్తుడు తన యొక్క రోమా నముద్రయానములో తన ప్రయాణపు నౌక భయంకరమయిన తుఫానులో చిక్కుకొనిన క్లిష్టపరిస్థితిని బోలియున్నది.

ఆచార్య, పరిశుద్ధ పౌలు భక్తుడు తన మూడవ సువార్త (మిషనిరి) నముద్ర యానమును దిగ్విజయముగ ముగించుకొని యెరిషలేము పట్టణము చేరియుండెను. ఆయన ఈ యాత్రలో అంతియొక్కై, గలతి, ఎఫేసు, కొరింథు, మాకెదొనియా, త్రోయ, మిలేతు ప్రదేశములలోని సంఘములను సందర్శించి యుండిరి. ఆయన యెరిషలేము దేవాలయమునందుండగా మత మౌఢ్యులయిన క్రీస్తుమత ద్వేషులయిన కొందరు యూదా జనాంగములవారు, స్థానిక జనాంగములను పౌలు తన మత బోధలతో రెచ్చగొట్టుచున్నాడనియు, మరియు దేవాలయమును అపవిత్రపరచుచున్నాడనే తప్పుడు నెపములతో అతనిని (పౌలును) అతిక్రూరముగ వెలుపలకు ఈడ్చుకొనిపోయి కోటలో బంధించిరి. తరువాత ఆయనను 'సన్‌హెద్రీను' సభలో తొలుత విచారించియుండిరి. పిమ్మట అతనియందు ఏ దోషమూ కనుకొనలేక పోయినందువలన 'ఫేలిక్సు' (గవర్నరు) నివాసస్థలమయిన కైసరయకు మలి విచారణ కొరకు తీసుకొనిపోయిరి. గవర్నరు 'ఫేలిక్సు' ఎదుట ప్రాథమిక విచారణలో నరియైన న్యాయము లభించనందువలన రోమా చక్రవర్తి అయిన 'కైసరు' ఎదుట అఫీలు చేసుకొనుటకభిలషించెను. తుదకు అతని అఫీలు ఎట్టకేలకు అంగీకరించబడి యుండెను. తదనంతరము ఆచార్య పౌలును రోమా పట్టణములోని 'కైసరు' చక్రవర్తి ఎదుట ఆఖరి న్యాయ తీర్పు పొందుటకై రోమా పట్టణమునకు సముద్ర మార్గము ద్వారా పంపిచుటకు అన్ని ఏర్పాట్లు జరిగిపోయెను.

ఆచార్య పౌలు రోమాపురికి పోవుటకు 'మంచిరేవుల' నుండి 'అలెక్సెంద్రియ' పట్టణపు నౌకను ఎక్కి మద్యధరా సముద్రములో ప్రయాణము సాగించుచుండగ, సదరు నౌక తొలుత ఆఫ్రికా ఖండమునకు ఉత్తర తీరమందుగల 'స్ఫూర్తిసను' యిసుక తిన్నెను ప్రమాదవశాత్తు తొలుత ఢీకొనబోయి తృటిలో తప్పించుకొని బయటపడెను. తరువాత భయంకరమయిన పెనుతుఫానులో చిక్కుకొని పోయెను. తుదకు సదరు నౌక భయంకరమయిన తుఫాను పెనుగాలులకు, తీవ్రముగ ఉవ్వెత్తున లేచిపడే సముద్రపు అలలకు అటుయిటు కొట్టుకొనిపోయి చివరకు 'మెలితే' (ప్రస్తు నామము 'మాల్ట') అను ద్వీపమునకు దరికిచేరి మెట్టపట్టి 14వ దినమున అమరము బ్రద్దలయి శిధిలమయి పోయెను. ఈ దుస్సంఘటనలో ఆచార్య పౌలు అతని సహచర ప్రయాణికులు పలు యిడుముల పాలయి దేవునిచే సురక్షితముగ కాపాడబడిరి. (అపొ. కార్య. 27,28 అధ్యాయములు మరియు రోమా పత్రికలోని సంబంధిత భాగములు)

గమనించితిరా, యెహోవాయందు భయభక్తులు గలవారి ఎడల ఆయన కృప ఏ విధముగ అద్భుతమయిన రీతిలో కార్యరూపము దాల్చుతుందో! (కీర్తన 50:15).

గోపినాధ చౌధరి, దేవుడు తనను మహాపదలో నుండి తప్పించి రక్షించినందులకు ప్రతిగ, తాన బాప్తిస్మము

స్వీకరించుటకు సంసిద్ధడనైయున్నానని తన దాదా (బాబాయి) అయిన రెవ. పురుషోత్తమ చౌధరికిని మరియు తన శ్రేయోభిలాషి మరియు ఆత్మీయ గురువు అయిన రెవ. దాస్ అంతర్వేది గారికిని వ్యక్తిగత లేఖలు వ్రాసి పూర్ణ మనస్సుతో సిద్ధపడి యుండిరట. తరువాత క్రీ॥ శ॥ 1873 సం॥రములో గోపినాధ చౌధరి గారును, పండిత భగవాన్ బెహరా గారును బయలుదేరి కటకపురికి బోయి రెవ. పురుషోత్తమ చౌధరి సమక్షములలో ఆ సం॥రము జూలై నెల 1వ తేదీని పాస్టర్ (రెవ.) దాస్ అంతర్వేతి మహాశయుని వలన ఉత్కళ రాష్ట్ర మందుగల 'మహా' నదిలో త్రియేకదేవుని పరిశుద్ధ నామములో బాప్తిస్మములు స్వీకరించి యుండిరి. రెవ. పురుషోత్తమ చౌధరి క్రీ॥ శ॥ 1833 వ సం॥రములో తాను క్రైస్తవడయినది మొదులుకొని ఆయన తన రక్త సంబంధీకుల రక్షణ విషయములో పట్టుదలతో సల్పిన పలు సమర్పణ పరమయిన ప్రార్థనలు ఈ విధముగ ఆ సమయమునకు కొంతవరకు పాక్షికముగ కార్యరూపం దాల్చేను. అదే విధముగా ఆ రోజులలో డాక్టరు తటవర్తి నారాయణస్వామి నాయుడు అను ఉన్నత కులమునకు చెందిన హైందవ మతస్తుడు రెవ. పురుషోత్తమ చౌధరి, పాస్టర్ (రెవ.) దాస్ అంతర్వేది గార్ల ప్రేరణతో కటకపురిలో బాప్తిస్మము స్వీకరించు సమయమున గొప్ప ఆందోళనలు, తొందరలు, వీధి పోరాటములు చెలరేగినవట. ఈ సమయములో రెవ. పురుషోత్తమ చౌధరివయు, పాస్టర్ (రెవ.) దాస్ అంతర్వేది గారును వుభయులు సంయుక్తముగ పటాలపు ఆవరణములోగల ఒక గదిలో కడు వినయముతో దైవ సన్నిధిలో మోకరిల్లి గొప్ప పట్టుదలతో ఏకాత ప్రార్థనలు సల్పి యుండిరట. వారి ప్రార్థనలను దేవుడ అంగీకరించి ఆ దుస్సంఘటన నుండి తప్పించియుండెను. వారు ఈ విధముగ నదురు దుస్సంఘటన నుండి బయటపడి, దేవుని కృపలో ఆదరణ, జయము పొంది యుండిరి. హల్లెలూయ!

... దప్పిగొను వానికి జీవజలముల బుగ్గలోని జలమును నేను ఉచితముగా అనుగ్రహింతును. జయించువాడు వీటిని స్వతంత్రించుకొనును; నేనతనికి దేవుడనై యుందును అతడు నాకు కుమారుడై యుండును.

ప్రకటన 21: 6 – 7.

That which we have seen and heard declare we unto you, that ye also may have fellowship with us: ...... I John 1:3

Blessed greetings in the name of the Lord Jesus Christ

On the occasion of

TCFNJ 36th anniversary

The Rockland County Telugu Christian Fellowship

New York

meets every Sunday for Worship in Telugu and English

from 4 pm to 6 pm

At

Park Evangelical Free Church
4 Roosevelt Pl - New City 10956 - New York

About us:

Originally the Rockland County Telugu Christian Fellowship was a group of Telugu Bible believing families gathering together in various homes once a week starting from the early 1990s, for fellowship and prayer. By the Lord's leading and opening a door for us at the Park Evangelical Free Church, New City NY through some of the Telugu families who are members of this church, we started gathering every Sunday between 4pm and 6pm for these last 7 years for a time of worship in Telugu and English under the guidance of the Holy Spirit given to Dr. David Chigurupati.

Our Mission:

Our mission is to learn more about God revealed in His Son, the Lord Jesus Christ, reach out to lives in need of Him, and send forth His word to areas where there is a real need, by extending support to native missionaries who are laboring in various parts of India, US and other countries around the world.

Our Vision:

Our vision is to be humble at the feet of the Lord Jesus Christ, grow in His grace and be channels in leading others to His saving grace through every opportunity He gives us. People need the Lord, at the end of broken dreams, He is the only hope and He is the only door. Jesus said, ... I am come that they might have life, and that they might have it more abundantly. John 10:10

.... and truly our fellowship is with the Father, and with his Son Jesus Christ. I John 1:3

For more information on the above, please contact anyone in the list below:

Dr.David Chigurupati	201-532-6082
Sis.Kanakavalli Nayudupalli	845-638-3625
Pastor Bhaskar Rao Jajjara	570-903-4783
Dr. Vijay Nayudupalli	845-638-3625

Jersey City Telugu Christian Fellowship

(An affiliate of the Telugu Christian Fellowship of New Jersey)

is a group of people who trust in the grace of God as shown to us through Jesus Christ we are committed to show the same love to our community.

With God's help and by His abundant grace
TCF JC is founded in 2010 by Dr. David Chigurupati
with a vision to reach out to the people with love of God and also to support our missionaries back in homeland India.

We are joyful people who support each other as we sing, pray, gather, and rejoice in praise of our God.

Fellowship meeting every Saturday (except 3rd Saturday) will be held from 6 pm to 8 pm

Services are **conducted** by

Rev. Sudheer Kumar Kondru

917-924-6037

at St. Paul's Lutheran Church
440 Hoboken Ave, Jersey City NJ 07306.

Contact Information:

Dr. David Chigurupati 973-743-8142, 201-532-6082 cell
email:dchigurupati@gmail.com

Bro. Dilip Kolluri 917-671-8292
Bro. Vijaya Pakalapati 201-484-8930 / 201-539-0790
Bro. David Thripuraneni 347-686-4813

International Baptist Church

11965 Kenn Road, Cincinnati, OH 45240

Congratulates

Telugu Christian Fellowship, NJ

On

The Occasion of 36th Anniversary

&

Hosting

Christian Family Conference, 2015

A willing Church serving a needy world

(513) 275-1190

www.ibcweb.org

We Congratulate the Leadership of

Telugu Christian Fellowship, NJ

On the event of celebrating 36th Anniversary and hosting

Christian Family Conference 2015!

Our Ministries

Christian Family Conferences Coordination
Leadership Conferences and Evangelistic Campaigns
Church Planting
Bible Colleges and Bible Training Institutes
Accreditation Team Visits
TransWorld Leadership Development (TWLD) International
Comic Book Bibles
Bible Distribution
Biblical Literature
Great Commission Resource Center
Children's Homes
Child Enrichment
Youth Engagement
Women Empowerment Projects

TransWorld Ministries
7209 Dixie Highway · Fairfield, OH 45014 · Tel: (513) 860-6236 · Fax: (513) 874-0800
www.transworldministries.org

Telugu Christian Fellowship
Houston, Texas.

The ***Telugu Christian Fellowship**** (TCF) has been meeting for the past twenty three years to praise, worship, and serve God as Indian Christian believers in Houston, Texas. Our fellowship is grounded in the testimony of God's Word, and it depends on the unity of believers. TCF gathers on the third Saturday of every month at the Triumph Church located at 10555 W. Airport Blvd, Stafford, Texas 77477. The worship service includes prayer, a time of praise and worship and a message. The message is delivered by a guest evangelist or a local pastor. Children and youth have separate Bible studies. After the service, we share a potluck meal and fellowship.

TCF has members from several states of India, Sri Lanka, Fiji Islands and other countries. In recent years, our fellowship has grown due to Christian families moving to Houston. We have people coming to Christ from different faiths

The TCF body nominates officers each year to plan and run the fellowship. Smaller groups are formed to conduct major events like the Texas Christian Family Conference and evangelistic events.

TCF ministries and activities:

- TCF takes part in a three-day Texas Christian Family Conference sponsored by Trans-World Ministries. Each major city in Texas takes turn hosting this conference. Attendees are believers from all across Texas and also from other states. The speakers are well known and come from the US and from India. During the conference, messages are focused on a theme. There are workshops, special music, and a talent-time especially for the youth. Separate programs are planned for children and youth.

- A prayer team regularly takes requests from families and presents them to our Lord. We have witnessed many healings and restorations.

- Bible studies are conducted on every first and third Friday of the month by small groups that meet in individual homes located in Richmond, Katy, Houston and Cypress. The host usually leads the study, and everyone comes prepared to participate.

- We have an Annual Family Retreat that brings families together to spend time of worship, fellowship, and listening to messages.

- A TCF Newsletter is prepared and distributed every month. It contains short messages, devotions, encouraging short stories, Bible verses, hymns, upcoming events, speaker's bio-sketch, prayer requests and a Bible Quiz.

- We have a summer picnic and a retreat for young adults.

- We take an active part in India Fest, a celebration of India's Independence Day in which Indians from across Houston come together. We share Christian literature, engage in conversation and pray with those requesting prayer.

The worship is conducted in English

Telugu Christian Fellowship is a registered non-profit organization.

గ్లోబల్ తెలుగు క్రిస్టియన్ మినిస్ట్రీస్

జి.టి.సి.ఎం.పరిచయం

సంస్థాపకులు: **రెవ. డా. లివింగ్‌స్టన్ గద్దె, కువైట్**

జి.టి.సి.ఎం. సంస్థాపన: 1999.

పోషకులు : **రెవ.డా. లివింగ్‌స్టన్ గద్దె**, కువైట్; **డా.డేవిడ్ చిగురుపాటి**, యు.ఎస్.ఏ; **డా. జోసఫ్ పాతూరి**, యు.ఎస్.ఏ.

విశిష్టత: ప్రపంచ వ్యాప్తంగా విస్తరించియున్న తెలుగు క్రైస్తవ సంఘాలనూ, సహవాసాలను ఆత్మీయంగా పటిష్ట పరచడానికి ఏర్పాటు చేయబడిన ఏకైక సంస్థ.

దర్శనం: ప్రపంచ వ్యాప్తంగా నున్న తెలుగు క్రైస్తవులను, సంఘాలను, సహవాసాలను ప్రభువు ఏకైక కార్య సిద్ధి – "సర్వ సృష్టికి సువార్త" కు ప్రభావితం చేయడం, తగిన విధంగా సంఘటిత పరచడం. మనము కట్టుటకు పూనుకొందము రండి. నెహేమ్యా 2:18.

ఆయన శిరస్సయి యున్నాడు, ఆయన నుండి సర్వ శరీరము చక్కగా అమర్చబడి, తనలో నున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా ప్రతి కీలువలన గలిగిన బలము చేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసి కొనుచున్నది. ఎఫె 4:16

లక్ష్యాలు: విశ్వాసుల మధ్య, డినామినేషన్ల మధ్య అడ్డుగోడలు తొలగించి, దేవుని ఇంటి నిర్మాణంలో ఒకరికొకరు విలువ నిచ్చుకొంటూ ఐక్యతకు

1. సాదృశ్యమైన సార్వత్రిక సంఘ సంఘీ భావాన్ని ఉద్ధరించాలి. 1 కొరింథీ 3:4-9, ఎఫెసీ 4:1-6.
2. క్రీస్తు శరీరం నిర్మించబడేలా విశ్వాసులకు సేవా కార్యక్రమాల విషయంలో శిక్షణ ఇవ్వాలి. 2 తిమోతీ 2:1.
3. క్రీస్తు మహా ఆజ్ఞను నెరవేర్చే దిశగా తెలుగు వారిని ప్రోత్సహించాలి. మత్తయి 28:19, 20.

సంబంధాలు: స్థానికంగానూ, ప్రపంచ వ్యాప్తంగానూ ఉన్న తెలుగు క్రైస్తవ సంఘాలతో, సహవాసాలతో జి.టి.సి.ఎం. సత్సంబంధాలను కలిగి వుండడానికి ఆశ పడుతుంది.

1. జి.టి.సి.ఎం. అన్ని డినామినేషన్ల సంఘాలతోనూ, సహవాసాలతోనూ సత్సంబంధాలు కోరుకొంటూ, కలిసి పని చేయుడానికి, ఆరోగ్యవంతమైన సంఘ నిర్మాణ దిశగా సహకరించి, ప్రోత్సహించడానికీ భారం కలిగి వుంది.
2. ప్రపంచ వ్యాప్తంగా వున్న తెలుగు సంఘాల్లో, సహవాసాల్లో ఐక్యత ను పెంపొందించే విధంగా కార్యక్రమాలనూ, కాన్ఫరెన్సులనూ, టీచింగ్, ట్రైనింగ్‌ప్రోగ్రామ్సనూ ఏర్పాటు చేస్తుంది.
3. సంఘాలను స్థాపించదు. సంఘాలతో కలిసి పనిచేస్తుంది.

★ ఈ భారాన్నీ, బాధ్యతనూ పంచుకోవడం మీకందరకూ ప్రభువిచ్చిన బాధ్యత అనుకొంటే మీ ద్వారా అనేకానేక కార్యక్రమాలు ప్రభువు తన మహిమ కొరకు మిమ్మల్నుంచిన ప్రాంతంలో జరపవచ్చు.

★ దైవాత్మ ప్రేరేపిస్తే, ఇంకా తెలుసుకోవాలని ఆశ కలిగితే, 'నేనేవిధంగా సహకరించగలను' అనే కాంక్ష జనిస్తే మమ్మల్ని సంప్రదించండి.

★ విస్తృతంగా సదస్సులూ, మినీ కన్ఫరెన్స్‌లూ జరపాలనీ, తెలుగు క్రైస్తవ లోకం పొందిన దైవాశీస్సులకు కృతజ్ఞత కలిగి ప్రభువుకు ఉపయుక్తంగా ఉండాలనీ అశిద్దాం.

★ మీ సంఘాల్నీ, సహవాసాల్నీ, స్నేహితుల్నీ మాకు పరిచయం చేయండి. మీ ప్రాంతంలో మీ ద్వారా మీతో పనిచేయడానికి మేం సిద్ధం.

★ ఈ సువిశాల మహా ప్రపంచంలో మీరెక్కడికి రమ్మన్నా వస్తాం. మీ చుట్టూ వున్న ప్రజల ఆత్మీయ దాహం తీర్చడానికి సహకరిస్తాం.

★ జి.టి.సి.ఎం. మీ భాగస్వామ్యాన్ని కోరుకొంటోంది. పరిచర్యకు ఆర్థికంగా సహకరిచాలనుకొంటే, ఈ బృహత్పరిచర్యలో పాలి భాగస్థులు కావాలనుకొంటే–

★ మీ కానుకలను అందించడానికి అనువుగా మా బ్యాంక్ ఎకౌంట్ నంబర్ ఇది -- ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, ఎం.జి. రోడ్ బ్రాంచి, విజయవాడ. ఎకౌంట్ నెం. 10812010053080.

★ మీ చెక్స్ 'Global Telugu christian Ministries' పేరున రాయండి.

★ ప్రార్థించకుండా ప్రభువు పనికి పూనుకోలేం. -- ప్రార్థిద్దాం!

★ సంకల్పించకుండా సంకల్ప సిద్ధి కలుగదు. – సంకల్పిద్దాం!

మీరు మమ్మల్ని సంప్రదించడానికి మా అడ్రస్ : రెవ. ప్రియనాథ్ రూఫస్, ఎక్సేక్యూటివ్ డిరెక్టర్
11-115, చాపరాల వారి వీధి, అశోక్ నగర్, విజయవాడ-520007 ఆ.ప్ర. ఫోన్స్: ఎక్సేక్యూటివ్ డిరెక్టర్ 09494908413
Email : rufus1410@gmail.com. Website: www.gtcm.org. మానేజర్ 0866- 2555687, 9866083001.

Naya Jeevan

A Ministry of Campus Crusade for Christ
reaching South Asians in America and abroad

Offering strategies, resources, and training to help you share Christ with your South Asian neighbors

Strategies:

- *Breakthrough Prayer Cells*
- *BLESSing Prayer Helpline*
- *South Asia Wired internet ministry*
- *Festival Outreach*

Trainings:

- *"Love Your Neighbor" Hindu personal evangelism seminar*
- *"Strengthening Your Prayer Skills" intercessory prayer workshop*

Volunteer and missionary staff positions available

Cathy Douglass, Director

Email: cathy.douglass@cru.org; Phone: 407-515-4404

For more information on strategies, resources, and trainings visit our website:

Nayajeevan.org/Resources

Donate: Nayajeevan.org/give.html

United Telugu Christ Church New Jersey

యునైటెడ్ తెలుగు క్రైస్ట్ చర్చ్ న్యూజెర్సీ

Sunday Aaradhana
From 3:30pm to 6:00pm

Holy Communion on 4th Sunday

Women's Meeting Every Wednesday

Cottage & All Night Prayer Meetings Every Month

Come, let us worship together the true, living God almighty with joy.

United Telugu Christ Church, New Jersey (UTCCNJ) U.S.A.,
is an interdenominational Indian Christian Telugu Church which offers a relationship with God through Jesus Christ, beginning with salvation and moving to a newness of life, which can only come through the power of God in a surrendered life. We are a Community of Telugu people, striving to live for the glory of God through the Gospel of Jesus Christ. We welcome everyone to come, Worship and be Blessed!

We meet every Sunday evening at 3:30 pm for an inspiring, **Christ-centered Praise and Worship, Intercessory Prayer Time, Testimony Time and Sermon** consistent with standards of biblical teaching. Holy Communion is on 4th Sunday of every month. It is our hope that in listening to the songs & messages preached from this pulpit, you will draw closer to a deeper knowledge of Jesus Christ.

For Details Contact: (732) 815-0205 or (201) 736-2998
177 Elm Ave., Rahway, New Jersey 07065
www.utccnj.org

Special Meetings for Good Friday, Easter, Christmas & New Year
Revival Meetings & Anniversary - Last week of August
Women's Retreat - 1st Saturday in October

..."He has anointed me to proclaim Good News to the poor. He has sent me to proclaim freedom for the prisoners and recovery of sight for the blind, to set the oppressed free."... Luke 4:18-19

BLOOMS INTERNATIONAL MINISTRIES

Blooming the laymen oppressed and orphans ministries in society

Join us the Hands to reach the World with the Word

OUR MINISTRY ACTIVITIES

- Evangelism
- Gospel Crusades
- Pastors Seminars
- Literature Distribution
- Church Planting
- Children and Teens Ministry
- Gospel Music
- Compassion Services
- Slum Ministry
- Flood / Disaster Relief Work
- Cloths Distribution
- Orphans Home
- Medical Camps

Rev. Sudheer Kumar Kondru
Founder, Blooms International Ministries

INDIA CONTACT ADDRESS : **Rev. Sudheer Kumar Kondru**
Plot.No 109, Journalist Colony, Kandrika, VIJAYAWADA
Krishna District, 520015, Andhra Pradesh. INDIA. Cell: 09490505605
Email:- sudheer@bloomsglobal.org Website:- www.bloomsglobal.org

USA CONTACT ADDRESS : **Rev. Sudheer Kumar Kondru**
Cell:- 9179246037, Email:- sudheer@bloomsglobal.org

Tribute to Pastor Samuel Donda

for all his loving service to Indian Christian Community in USA

Pastor Samuel Donda, of East Brunswick, attained glory on Saturday, March 21, 2015.

He was 49. Born in Visakhapatnam India, he lived in Singapore before moving to the United States in 2004.

Pastor Samuel was pastor at the Asian Christian Church in East Brunswick and was a guest preacher at several area churches.

Pastor Samuel is predeceased by his mother Diana S. Moyya. Surviving is his wife Raga M. (Bonda) Donda; his son Mani "Benny" Donda; his daughter and son-in-law Diana and Ryan Bleezarde; his grandchildren Noah Benjamin and Abigale Elizabeth; his father Benjamin Donda and his brother Ben Elisha and his three sisters Helena Ester, Mary, and Kamala Priya in India.

Friends of Pastor Samuel Donda

The Telugu Christian Fellowship of New Jersey

are grateful to

The Christianity Today

&

The Christian History

for granting permission to publish the

biographies of some of the great men and women of God.

May the Lord richly bless their ministry as they spread

the Good News of Gospel

in USA and around the World